సాహితి
గత వారంలోని సాహితీ పరిణామాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ f: fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 334 పేజీలు: 12 వెల: 6.50




మహాకుంభ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
9లో
భారత్‌పై సైబర్ నేరగాళ్ల పంజా



2025
కొత్త సంవత్సరం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్


## పేదల జీవితాల్లో వెలుగులే లక్ష్యం


మంగళవారం ఎల్లమందలో జరిగిన సభలో లబ్దిదారులకు ఇంటి నిర్మాణ పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు

### పల్నాడు జిల్లా ఎల్లమంద గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసిన సిఎం చంద్రబాబు

### 64లక్షల మందికి పెన్షన్లు ఎపిలోనే ఇస్తున్నాం..

### ప్రజలకు మాత్రమే జవాబుదారీని: సిఎం

**నరసరావుపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే నిజమైన సంక్షేమం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం నరసరావుపేట మండలంలోని ఎల్లమంద గ్రామంలో లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా ఆయన పింఛన్లు అందించారు. అనంతరం గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. తనకు హైమాండ్ ప్రజలనేని తెలిపారు. వారికి మాత్రమే జవాబుదారిగా ఉంటానని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా నిలిచిన్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల ముఖాల్లో చిరునవ్వు లేదన్నారు. గత ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని విమర్శించారు. తాను మాత్రం సాదా సీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే బాధ్యతగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేశంలో 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపి అన్నారు. ప్రతి నెల రూ.4వేలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.
పేదిరికం లేని సమాజం స్థాపించాలని కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందు కెళ్తున్నాం అన్నారు. గాడి తప్పిన పాలనను తిరిగి గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు చెత్తపై పన్ను ఎత్తి వేసామన్నారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217జివో రద్దు చేసామన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ >>2



## 2025లో మనమే 'గ్లోబల్ లీడర్'

### కొత్త సంవత్సరంలో 'వికసిత్ భారత్' సాకారం

### గతేడాది ఎన్ని విజయాలు సాధించినా మరింత ఉత్సాహంతో ముందుకు.. : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** సమిష్టిగా కృషిచేసి ఈ ఏడాదిలో అనేక విజయాలు అందుకున్నామని, 2025లో మరింత కష్టపడి వికసిత్‌భారత్ కలలను సాకారంచేసుకుందామని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. ప్రగతి, ఐక్యత, వికసిత్‌భారత్ దిశగా వేసిన అడుగులను ఈ ఏడాది గుర్తుచేస్తుందన్నారు. దేశం ఈ ఏడాదికాలంలో సాధించిన విజయాలను వివరిస్తూ ఒక విడియో షేర్‌చేసారు. దేశం అనేక రంగాల్లో పురోగతి సాధించిన సంవత్సరం 2024 అని ప్రధాని తెలిపారు. గ్రామీణ విద్యుదీకరణ ఆర్థిక చేకూర్పు, డిజిటల్ కనెక్టివిటీ, లింగ సమానత్వం వంటి అంశాల్లో ఈఏడాది అసాధారణ ప్రగతిని సాధించామని అన్నారు. దేశ విధానాలు కార్యక్రమాలతో దేశంలో నిలకడగా మార్పులువచ్చాయని ముఖ్యంగా గ్రామీణ పట్టణ అసమతుల్యత తొలగిపోయిందన్నారు. గ్రామీణ భారత్‌లోని ప్రజల స్థితిగతులను మెరుగుపరచడంపై ఈ ఏడాది ఎక్కువ ఫోకస్ పెట్టామన్నారు. పిఎం జన్‌ధన్ యోజనతో సహా అనేక పథకాలు మంచి ఫలితాలిచ్చాయని, 54 కోట్ల మందికి మొట్టమొదటిసారి బ్యాంక్ ఖాతాదారులయ్యారని పిఎం ఆవాస్‌యోజనతో గ్రామీణ హౌసింగ్ ముఖచిత్రమే మారిపోయిందని, 3.2 కోట్లకుపైగా గృహాలు మంజూరుచేయగా 2.7 కోట్ల గృహాలు పూర్తయ్యాయని వివరించారు. లబ్దిదారల్లో 74శాతం మహిళలే ఉన్నారని చెప్పారు. గ్రామీణ విద్యుదీకరణతో గ్రామాల్లో పదేపదే పవర్‌కట్స్‌కు తెరపడిందన్నారు.
దేశంలోని ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చేవిధంగా నిరంతర కృషిచేసామన్నారు. ఆరులక్షల గ్రామాలకు 4జి కనెక్టివిటీ వచ్చిందన్నారు. ఇండియా గ్రోత్‌స్టోరీలో గ్రామీణభారతం ఇపుడు కీలక భాగస్వామ్యంతో ఉందన్నారు. పాలనలో మహిళల భాగస్వామ్యం పెరిగిందని, శాసనసభలు పంచాయితీల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని, ఓటింగ్‌లో పాల్గొంటున్న మహిళల శాతం కూడా పెరిగిందన్నారు. యుపిఐ ఈ ఏడాది మరింతగాపెరిగిందని, 2017లో 400 మిలియన్ లావాదేవీలు జరగ్గా 2024లో 170 బిలియన్‌ల లావాదేవీలు జరిగాయన్నారు. ఈ ఏడాది ఒక్క అక్టోబరు మాసంలోనే రికార్డు స్థాయిలో 500 మిలియన్ లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. పారిశుధ్యం, ప్రజారోగ్యం పరంగా గ్రామీణ ్రపాంతాల్లో ప్రగతి సాధించామని, 2021లో ఒకేరోజు 25 మిలియన్ కొవిడ్ వ్యాక్సిన్లువేసామన్నారు. వ్యాక్సిన్ పంపిణీలోకూడా గ్లోబల్ లీడర్‌గా భారత్‌నిలిచిందనిమోడీ అన్నారు.
ఆపన్న దేశాలకు 300 మిలియన్ డోసుల >>2

## జీవవైవిధ్య నగరం - అమరావతి

### డ్రోన్లద్వారా పచ్చదనం.. పరిరక్షణ

### సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట చెట్లపై సూక్ష్మ పోషకాల పిచికారీ

### పర్యావరణ, బయోడైవర్సిటీ నిపుణుల సహకారంతో వివిధ కార్యక్రమాలు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని జీవ వైవిధ్య నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఎక్స్‌వేదికలో సిఎం చంద్రబాబు, సిఎంవో తెలిపిన సమాచారాన్ని అనుసరించి డ్రోన్ల ద్వారా పచ్చదనం పరిరక్షణ ప్రయోగం ఫలితాన్ని ఇచ్చింది. సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న చెట్లపై సూక్ష్మ పోషకాలను పిచికారి చేశారు. దీంతో ఇకపై ఇదే విధంగా డ్రోన్ల సాయంతో సమర్థంగా పర్యవేక్షించాలని ఎడిసి (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధను చూపుతోంది. వీటి పర్యవేక్షణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. రాజధానిలో సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న బఫర్ జోన్‌లో గతంలో టిడిపి ప్రభుత్వం 10 కి.మీ మేర పచ్చదనాన్ని అభివృద్ధి చేసింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్సీ సర్కారు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో చెట్లు ఎండిపోయాయి.
అమరావతి పునర్నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు ప్రారంభించింది.? వివిధ రకాల మొక్కలు, పక్షులు, జీవ జాతులతో ఆకర్షణీయంగా మార్చేందుకు, ఉష్ణోగ్రతలు పెరగకుండా చూసేందుకు ప్రముఖ పర్యావరణశాస్త్ర ప్రొఫెసర్, బయోడైవర్సిటీ నిపుణులు, ఢిల్లీ యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ సిఆర్ బాబు సూచనలు తీసుకుంటోంది. ఇప్పటికే ఆయన మిషన్ క్లీన్ గంగా ప్రాజెక్టుకు పని చేస్తున్నారు.
వివిధ రాష్ట్రాలకు పర్యావరణ సలహాదారుడిగా కూడా ఉన్నారు. సిఆర్ బాబు అమరావతిలో పర్యటించి సీడ్ యాక్సెస్ రహదారి, శాఖమూరు పార్కు, నీరుకొండ రిజర్వాయర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వాటి వివరాలు నమోదు చేసుకున్నారు. మల్కాపురంలో ఉన్న రుద్రమదేవి కొలను, పక్కనే ఉన్న శివాలయం, ఏకశిలా శాసనాలను పరిశీలించారు. కొలను చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించడంతో పాటు వివిధ రకాల పూల మొక్కలు నాటాలని సిఆర్‌డిఎ ఆలోచన చేస్తోంది. రాజధానిలో డ్రోన్లతో పచ్చదనం, పరిరక్షణ పెంచే ప్రక్రియను సీఆర్‌డీఏ అధికారులు ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.
గత ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం వీటిని సంరక్షించే చర్యలు చేపట్టకపోవడంతో ఎండిపోయే పరిస్థితి నెలకొంది. దీనిని గమనించిన అధికారులు డ్రోన్ల ద్వారా రక్షణ చర్యలను ఉద్యాన విభాగం చేపట్టింది. దాదాపు 10 కిలోమీటర్ల మేర చెట్లపై డ్రోన్ సహాయంతో పోషకాలను పిచికారి చేయించారు. రాజధానిలో అందమైన పూల మొక్కలు, చెట్లపై సూక్ష్మ పోషకాలతో పిచికారి చేసి వాటిని సంరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో >>2

## రూ. 1016 కోట్లతో అమరావతిలో మౌలిక సదుపాయాలు

**అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 1206.79కోట్ల వ్యయంతో సిఆర్‌డిఎ మంగళవారం టెండర్లు పిలిచింది. ప్రపంచ బ్యాంక్ ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అమరావతి అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన విశయం తెలిసిందే. ఆనిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎపి సిఆర్‌డిఎ టెండర్ నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజి, నీటిసరఫరా, మురికి కాలువలు, విద్యుత్, వాటర్ లైన్, మొక్కల పెంపకం, ఇతర అభివృద్ధి పనులు చేపడతారు. లేఅవుట్ల అభివృద్ధి పథకాలనుకూడ చేపడతారు. భూ సమీకరణ పథకాలను చేపడతారు. జోన్-5బీలో ఈపనులను చేపడతారు. భూ సమీకరణ జరిగిన అబ్బరాజుపాలెం, గొర్రుపాలెం, దొండపాడు, రాయపూడి పంచాయతీల్లో అభివృద్ధి పనులను చేపడతారు. రెండేళ్లలోగా ఈ పనులను పూర్తిచేయాలని ఏపీ సీఆర్‌డీఏ టెండర్ ఉత్తర్వులో పేర్కొంది. అలాగే జోన్ 5-డీ ఏరియాలో కూడ పైన పేర్కొన్న విధంగానే మౌలిక సదుపాయాలను తుళ్లూరు, రాయపూడి, అబ్బరాజుపాలెం పంచాయతీల పరిధిలో మరికొన్ని పనులు చేపడతారు. ఈనెల 21వ తేది టెండర్లు దాఖలు చేసేందుకు చివరి గడువుగా ఎపి సిఆర్‌డిఎ టెండర్ ఉత్తర్వులో పేర్కొంది.

## పేర్ని నానికి హైకోర్టులో స్వల్ప ఊరట

### సోమవారం దాకా చర్యలు వద్దని పోలీసులకు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పేర్నినానికి ఎపి హైకోర్టులోస్వల్ప ఊరట లభించింది. రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. సోమవారం (జనవరి6) వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం సోమవారానికి వాయిదా వేసింది. రేషన్ బియ్యం మాఫీ కేసులో పేర్నినానిని పోలీసులు 6వ నిందితుడిగా చేర్చారు. మచిలీపట్నం రేషన్ బియ్యం మాయం కేసులో పేర్నినానిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పేర్నినానిని ఏ 6గాచేర్చుతూ కృష్ణాజిల్లా బందరుతాలుక పోలీస్ స్టేషన్‌లో కేసు ఫైల్ అయ్యింది. >>2

## కొడాలి నాని అనుచరుడు అసోంలో అరెస్టు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు,మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుల అరెస్టుల పర్వం కొనసాగుతుంది. ఇప్పటికే అరెస్టయిన 13 మంది నిందితులు నెల్లూరు జైలులో ఉంటున్నారు. ఇప్పుడు అసోంలో మరో నిందితుడిని అరెస్ట్ చేశారు గుడివాడపోలీసులు. ఇంతకీ ఏకేసులో అన్న డీటేల్స్‌లోకి ఒక్కసారి వెళ్దాం. రెండేళ్ల కిందట గుడివాడలో 2022 డిసెంబరు 25న టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు బట్టల షాపుపై పెట్రోల్ దాడి చేశారు. మాజీ మంత్రి కొడాలినాని అనుచరులు దాడిచేసారని అభియోగం. అప్పట్లో పోలీసులు ఈ కేసుపై స్పందించలేదనే అభియోగాలున్నాయి. ప్రభుత్వం మారగానే ఆధారాలతో పోలీసులకు టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో 9మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, పెదపారుపూడి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

## కొత్త సిఎస్ విజయానంద్ బాధ్యతల స్వీకరణ


మంగళవారం కొత్త సిఎస్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయానంద్

**విజయవాడ, డిసెంబరు31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సాయంత్రం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకూ సిఎస్‌గా పని చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ రోజు పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో సిఎస్‌గా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. 1992 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్‌ను ఎపి నూతన సిఎస్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ జిఒఆర్టి సంఖ్య 2209 ద్వారా డిసెంబరు 29న ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయన సిఎస్‌గా బాధ్యతలు చేపట్టారు.1992 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్ 1993లో ఉమ్మడి ఎపిలో ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా తన ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించారు.ఆతర్వాత 1996 వరకు రంప చోడవరం సబ్ కలెక్టర్‌గా పనిచేశారు.1996 నుండి గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు.1998 నుండి 2007 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి,శ్రీకాకుళం, నల్గొండ జిల్లాలకు జాయింట్ కలెక్టర్‌గా పనిచేశాడు. 2007 నుండి 2008 వరకు ప్రణాళిక మరియు కార్యక్రమాల అమలు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2008 నుండి 2009 ఎపి ట్రాన్సుకో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.అదే విధంగా 2016 నుండి 2019 వరకు ఎపి జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా,ఎపి ట్రాన్సుకో సిఎండిగా ద్వంద్వ పాత్రలను నిర్వహించారు. 2019 నుండి 2021 వరకు రాష్ట్రంలోని కీలకమైన ఎన్నికల ప్రక్రియలను పర్యవేక్షిస్తూ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎక్స్‌అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేశారు. 2023 నుండి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ పనిచేస్తున్నారు. అంతేగాక ఇదేసమయంలో ఎపిపిసిసి, ఎపిఎస్పిసిఎల్, ఎన్ఆర్ >>2

## కొత్త ఆలోచనలతో నవ్యాంధ్ర ముందుకు..

### పేదరికంలేని సమాజం కోసమే స్వర్ణాంధ్ర విజన్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరంలో నవ్యాలోచనా విధానాలతో ఎపిని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తా మని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పేదరికంలేని సమృద్ధికరమైన అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలకు నైపుణ్యాలకు కేంద్రంగా రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిష్కృతమయ్యేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047ను రూపొందించామని పునర్ఘాటించారు.ఈ డాక్యుమెంటులో పొందు పరిచిన పది సూత్రాలు స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరులు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం ఈ సూత్రం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ మేరకు సిఎంఒ ఓ సమాచార పత్రికను విడుదల చేసింది.అరమరావతి, పోలవరం అంటే షార్ట్ కట్‌లో ఎపిగా వివరించారు. వీటి నిర్మాణపనుల్లో నూతన సంవత్సరంలో మరింత వేగం పెరుగుతుందన్నారు.
అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశం. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్నిరంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర >>2


సభ్యులకు, ఏజెంట్లకు మరియు శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
కపిల్ చిట్స్
KAPIL GROUP
Creating Value • Cultivating Trust
45 years
visit us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
sricharanamedia.in

1-1pg2exHMNWJQE.qxd:1-1pg2exHMNWJQE.qxd 01/01/01 9:52 AM Page 1





సోమవారం ఎల్లమందలో పింఛన్‌దారుల కుటుంబానికి స్వయంగా కాఫీపెట్టి అందిస్తున్న సిఎం చంద్రబాబు





ఆస్ట్రేలియాలో, న్యూజిలాండ్‌లో నూతన సంవత్సర సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# దేశంలో ధనిక సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు దేశంలోనే ధనిక ముఖ్యమంత్రిగా నిలిచారు. ఆయన కుటుంబం ఆస్తులు రూ.931 కోట్లు ఉన్నాయి. అప్పు రూ.10 కోట్లు ఉంది. రూ.15 లక్షల ఆస్తి ఉన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ జాబితాలో అట్టడుగున నిలిచారు. ముఖ్యమంత్రుల ఆస్తుల వివరాలను సోమవారం అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం ఆయన పేరిట రూ.36 కోట్ల ఆస్తులు ఉండగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి పేరిట రూ.895 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇందులో 'హెరిటేజ్ ఫుడ్స్'లో ఉన్న షేర్లనూ కలిపి లెక్కించారు. సంపన్న సీఎంలలో రెండో స్థానంలో ఉన్న అరుణాచల్ సీఎం పెమా ఖండూ ఆస్తి రూ.332 కోట్లు, ఆయనకు అత్యధికంగా రూ.180 కోట్ల అప్పు ఉంది. మూడో స్థానంలో ఉన్న కర్ణాటక సీఎం సిద్దరామయ్య ఆస్తి రూ.51 కోట్లు. ఆయనకు రూ.23 కోట్ల అప్పు ఉంది. రూ.55 లక్షల ఆస్తులతో జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉన్నారు. రూ.1.18 కోట్ల ఆస్తులతో కేరళ సీఎం పినరయి విజయన్ అట్టడుగు నుంచి మూడో స్థానంలో నిలిచారు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక ఏం చెప్పిందంటే.. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సీఎంల సగటు ఆస్తి రూ.52.59 కోట్లుగా ఉంది. సీఎంల సగటు ఆదాయం ఏడాదికి రూ.13,64,310గా ఉంది. 31 మంది సీఎం మొత్తం ఆస్తి రూ.1,630 కోట్లుగా ఉంది.

# విజయానంద్ బాధ్యతల స్వీకరణ

>> ఇడిక్యాప్, ఏపీఎస్ఇసిఎల్ చైర్మన్ గా కూడా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించారు.అంతేకాక 202324 సంవత్సరానికి సదరన్ రీజనల్ పవర్ కమిటీ చైర్మన్గాను కూడా విజయానంద్ పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శిత్వం లో కూడిన మార్గదర్శకత్వం లో విజయానంద్ ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ2024ను రూపొందించి నోటిఫై చేయడంలో విజయానంద్ కీలకపాత్ర పోషించారు.ఈ విధానం ద్వారా రాష్ట్రాన్ని 160 గిగా వాట్లకు పైగా జోడించడం ద్వారా గ్లోబల్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. పునరుత్పాదక శక్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రతిష్టాత్మక విధానం సుమారుగా రూ. 10,00,000 కోట్ల పెట్టుబడులను రాబట్టడం తోపాటు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా దాదాపు 750,000 ఉద్యోగాలను సృష్టిస్తుంది.సౌర, పవన, హైబ్రిడ్ పవనం మరియు గ్రీన్ హైడ్రోజన్‌పై దృష్టి సారించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ స్వీయఆర్థిక స్వావలంబన సాధించడానికి మరియు భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను గణనీయంగా దోహదపడుతుంది.విద్యుత్ రంగంలో విజయానంద్ యొక్క నైపుణ్యం దాదాపు 14 సంవత్సరాల్లో విస్తరించి ఉంది.ఇది వినూత్న నాయకత్వం మరియు వ్యూహాత్మక ప్రణాళికతో ఉంటుంది.ఆయన నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ యొక్క ఇంధన మౌలిక సదుపాయాలు మరియు సామర్థ్యాలను గణనీయంగా పెంచారు. అంతకు ముందు సిఎస్‌గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ సిఎస్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కె.విజయానంద్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా నూతన సిఎస్ విజయానంద్ సిఎస్‌గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.సాయి ప్రసాద్,యం.టి.కృష్ణబాబు, టిటిడి ఇఒ శ్యామల రావు,జిఏడి కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,ముఖ్య కార్యదర్శులు కాంతిలాల్ దండే,జయలక్ష్మి,కుమార్ విశ్వజిత్,పలువురు కార్యదర్శులు, పలువురు శాఖాధిపతులు,సచివాలయ అధికారులు,ఉద్యోగులు,వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిఎస్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వెలుగులే లక్ష్యం

>> ఏర్పాటు చేసామన్నారు. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10శాతం వాటా కల్పించటం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను గుంతలు లేని విధంగా మరమ్మత్తులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకున్నాని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు.

**పల్నాడు జిల్లా పై ముఖ్యమంత్రి వరాల జల్లు :**

పల్నాడు జిల్లాపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరాల జల్లు కురిపించారు. సభలో ఎంపి కృష్ణదేవరాయలు పలు అంశాలను జిల్లాకు సంబంధించి సియం దృష్టికి తీసుకుని వెళ్లారు. వినతులపై స్పందించిన సిఎం చంద్రబాబు తన ప్రసంగంలో ప్రత్యేకంగా ఆయా అంశాలను ప్రస్తావించి వాటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పెన్నా, కృష్ణ, గోదావరి నదుల అనుసంధానం చేసి సాగర్ కుడికాల్వకు తరలించే పథకం ప్రారంభిస్తామని తెలిపారు. పిడుగురాళ్ల వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లెదర్ పార్కును నిర్మించటం జరుగుతుందన్నారు. రైతులకు సంబంధించి ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు సబ్సిడీపై అందిస్తామన్నారు. ఎల్లమంద గ్రామంలో తనను కలిసిన లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం చూస్తుందన్నారు. నిర్మాణంలో ఆగిన కళ్యాణ మండపం పూర్తి చేసేందుకు నిధులు ఇస్తామని సియం చంద్రబాబు నాయుడు జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. సియం చంద్రబాబు వెంట రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర ఛీఫ్ విప్ జివి ఆంజనేయులు, ఎమ్మెల్యేలు డా.చదలవాడ అరవిందబాబు, కన్నా లక్ష్మీనారాయణ, బ్రహ్మారెడ్డి, జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్పీ కె శ్రీనివాసరావు, ఐజి త్రిపాఠి అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 'గ్లోబల్ లీడర్'

>>వ్యాక్సిన్లు ఎగుమతి చేసామన్నారు. మౌలిక వసతుల కల్పన ఊపందుకుందని 66 ఏళ్లలో 91 వేల కిలోమీటర్లమేర హైవేలు నిర్మిస్తే తమ ప్రభుత్వం గత పదేళ్లలో మరో 54 వేల కిలోమీటర్ల నెట్‌వర్కును విస్తరించిందని మోదీ తెలిపారు. ఆర్థికవృద్ధి, కనెక్టివిటీ, వాణిజ్యం, ఉద్యోగ అవకాశాలు దేశవ్యాప్తంగాపెరగడానికి ఈచర్యలు దోహదపడ్డాయని చెప్పారు. గత దశాబ్దకాలంలో 1.5 లక్షలకుపైగా స్టార్టప్‌లు రిజిష్టరు అయ్యాయన్నారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలతో మార్కెట్లనుంచి సానుకూల స్పందన రావడంతోపాటు రిటైల్ ఇన్వెస్టర్ల బేస్ పెరిగిందన్నారు. మ్యూచువల్‌ఫండ్స్‌తో ఆర్థిక మార్కెట్లోప్రజల భాగస్వామ్యం పెరిగిందన్నారు. వికసిత్‌భారత్ దిశగా 2025లోనూ మరింత ముందుకు అడుగులు వేయడం ద్వారా 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశం కలలను సాకారంచేద్దామని ప్రధాని అభిలషించారు.

# తెలుగు ప్రజలకు సిఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విజయవాడ, డిసెంబరు31, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు సిఎం చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో మీకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. 2024లో సంవత్సరంలో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోందని చెప్పారు. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేశామని అన్నారు. పేదవాడి భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచామన్నారు. ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపామన్నారు. మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నామని చెప్పారు. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టు బడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికామని అన్నారు. కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోందని ఉద్ఘాటించారు.

# కేరళ నర్స్ నిమిష ప్రియకు యెమెన్‌లో మరణశిక్ష!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31:** యెమెన్‌లో ఓ హత్యానేరంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ నర్స్ నిమిష ప్రియాకు ఆ దేశాధ్యక్షుడు రషీద్ అల్ అలిమి మరణశిక్ష ఖరారు చేశారు. కేరళకు చెందిన ఈ నర్సును విడిపించేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ వెల్లడించింది. ఓ హత్యానేరంపై దాదాపు 2017 నుంచి ఆమె యెమెన్ జైల్లో మగ్గుతోంది. కొన్ని నెలల్లోనే ఆమెకు శిక్ష అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈఅంశంపై విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పందించారు. ప్రియను కాపాడేందుకు ఆ కుటుంబం అన్ని అవకాశాలను అన్వేషించడాన్ని అర్థం చేసుకోగలం. ఈ విషయంలో భారత ప్రభుత్వం కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది అని పేర్కొన్నారు. నిమిష ప్రియ నర్స్ కోర్సు పూర్తి చేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరింది. 2011లో కేరళకు వచ్చి థామస్ అనే వ్యక్తిని వివాహం చేసుకొంది. ఆ తర్వాత ఆమె యెమెన్‌లో ఓ క్లినిక్ తెరవాలనుకుంది. కానీ ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి వ్యాపార భాగస్వామ్యమంతోనే అది సాధ్యమవుతుంది. దీంతో అక్కడి తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష, థామస్‌జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకుని అల్‌అమల్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత తమ కుమార్తెకు సంప్రదాయ వేడుక కోసం భారత్ వచ్చిన ప్రియా అది ముగియగానే తిరిగి యెమన్ వెళ్లిపోయింది. ఆమెభర్త, కుమార్తెమాత్రం కేరళలో ఉండిపోయారు. మెహది దీనిని అదునుగా భావించి ఆమె నుంచి డబ్బు లాక్కోవడంతోపాటు వేధించినట్లు ప్రియా కుటుంబం ఆరోపిస్తోంది. ఆమెను తన భార్యగా మెహది చెప్పుకోవడం మొదలుపెట్టి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి.2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ ఆడోస్ ఎక్కువవడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లోపారేసింది. అక్కడినుంచి సౌదీకి వెళ్లిపోతుండగా సరిహద్దుల్లో అరెస్టు చేశారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 31/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 654034
2nd Prize Rs.7000/- 91009
3rd Prize Rs.3500/-
00470 21342 23795 23811 42509
57550 69939 71748 76565 92773
4th Prize Rs.200/-
0287 0418 1971 2676 3188
4229 4815 5602 6986 9121
5th Prize Rs.100/-
0546 0814 1297 1667 4099
5575 5813 5885 6400 6541
6th Prize Rs.50/-
0366 2723 4040 5343 7235 8871
0723 2749 4286 5357 7290 8905
0779 2892 4314 5379 7357 9195
0916 2959 4390 5552 7379 9334
1097 3229 4419 5747 7401 9360
1181 3290 4420 5771 7411 9429
1285 3313 4425 5807 7485 9456
1494 3503 4520 6052 7497 9464
1718 3510 4719 6243 7498 9474
1909 3518 4772 6296 7595 9500
2055 3598 4804 6439 7829 9511
2110 3641 4955 6661 7990 9530
2165 3677 5030 6748 8028 9547
2359 3700 5066 6760 8166 9578
2478 3755 5126 6851 8289 9937
2635 3840 5214 6990 8509
2700 3958 5273 7058 8857

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 072119
2nd Prize Rs.7000/- 67903
3rd Prize Rs.3500/-
03170 04018 08221 11425 24924
25565 59908 81554 86625 97425
4th Prize Rs.200/-
1762 3629 4064 4935 4988
6406 6627 8077 8507 9663
5th Prize Rs.100/-
2118 2836 2964 3151 3566
4421 5026 5946 6035 9336
6th Prize Rs.50/-
0099 1617 2975 4586 6376 8831
0182 1669 3112 4594 6519 8986
0226 1714 3128 4657 6590 9130
0291 1758 3303 4792 6747 9187
0303 1911 3392 4825 7114 9216
0408 1922 3881 5126 7728 9247
0577 2083 3894 5408 7769 9302
0619 2159 3905 5489 7866 9343
0705 2201 3948 5820 8097 9481
0708 2245 4035 5911 8391 9548
0791 2387 4045 6118 8407 9658
0828 2443 4163 6133 8446 9733
0922 2533 4191 6173 8474 9735
1056 2637 4281 6181 8622 9782
1359 2658 4298 6182 8681 9943
1451 2662 4338 6223 8752
1457 2690 4430 6279 8809

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 231675
2nd Prize Rs.7000/- 61527
3rd Prize Rs.3500/-
22146 25896 31469 42341 55793
56120 58670 79287 80906 99972
4th Prize Rs.200/-
0089 0134 1363 1839 3057
5716 6866 6889 7201 8141
5th Prize Rs.100/-
0433 0974 2564 3737 4223
4770 7881 8210 8621 8849
6th Prize Rs.50/-
0187 1922 3172 4790 6240 7897
0273 1933 3177 4813 6290 8144
0424 1944 3194 4855 6298 8582
0428 1994 3202 4989 6383 8829
0483 2137 3362 4997 6403 8912
0494 2277 3379 5075 6767 8941
0636 2293 3630 5086 6770 8968
0931 2494 3782 5163 7092 9005
1082 2550 3802 5287 7136 9281
1303 2551 3880 5304 7250 9349
1344 2676 4001 5462 7256 9445
1440 2705 4191 5577 7338 9546
1722 2767 4420 5682 7372 9633
1766 2770 4424 5920 7511 9746
1802 2789 4470 6123 7678 9921
1803 2848 4499 6157 7696
1874 2870 4781 6236 7809

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 369389
2nd Prize Rs.7000/- 29703
3rd Prize Rs.3500/-
07374 10569 14621 19236 19716
27296 71810 76764 76967 92178
4th Prize Rs.200/-
0848 3435 4294 4849 7819
7924 8493 9160 9405 9495
5th Prize Rs.100/-
1213 1468 3449 3461 3572
7590 8653 8949 9280 9717
6th Prize Rs.50/-
0069 2044 3503 4916 6957 8188
0112 2315 3512 4937 7086 8366
0222 2425 3546 4988 7116 8415
0272 2438 3595 5007 7143 8472
0359 2494 3768 5213 7223 8956
0412 2509 3832 5225 7251 9018
0451 2580 3870 5506 7276 9041
0500 2605 4058 5590 7349 9061
0585 2608 4243 5801 7383 9216
0626 2661 4419 5840 7431 9536
0627 2688 4608 5967 7434 9592
0697 3024 4702 5973 7641 9677
0921 3090 4747 6157 7698 9724
0931 3181 4756 6293 7804 9795
1367 3408 4761 6484 7897 9919
1518 3421 4783 6692 8038
1667 3458 4899 6927 8106

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 914376
2nd Prize Rs.7000/- 20830
3rd Prize Rs.3500/-
00552 02525 08114 25213 33890
55739 59245 71386 73009 80307
4th Prize Rs.200/-
0240 1251 3488 3863 4608
4811 4995 6481 6768 7243
5th Prize Rs.100/-
0532 1319 5410 5980 6901
7404 7523 8091 8174 8972
6th Prize Rs.50/-
0035 1836 3557 5758 6947 8851
0052 1891 3597 5796 7116 8868
0110 1892 3609 5896 7146 9145
0223 2095 3642 5928 7159 9150
0271 2236 3725 6024 7290 9171
0278 2390 4102 6176 7556 9258
0320 2487 4323 6186 7633 9507
0417 2687 4375 6286 7657 9580
0873 2756 4455 6409 7934 9649
1041 3119 4580 6438 8151 9670
1189 3176 4660 6445 8182 9728
1435 3327 4690 6459 8215 9895
1468 3330 4968 6625 8284 9941
1505 3394 5170 6668 8512 9965
1579 3409 5330 6697 8525 9972
1614 3434 5653 6712 8573
1749 3478 5672 6942 8581

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 234765
2nd Prize Rs.7000/- 65209
3rd Prize Rs.3500/-
02377 12384 16314 17400 25977
30409 44871 61872 67181 93771
4th Prize Rs.200/-
0646 1946 5012 5234 5350
6864 7144 7606 7996 8060
5th Prize Rs.100/-
1880 1916 2309 3411 4581
5088 5543 7279 8803 9845
6th Prize Rs.50/-
0028 1635 2926 4443 6270 8186
0100 1786 2941 4616 6357 8204
0238 1822 3179 4675 6383 8406
0296 1867 3331 4984 6453 8434
0388 2031 3440 5020 6583 8526
0463 2052 3619 5319 6764 8678
0505 2054 3677 5578 6861 8681
0520 2067 3745 5591 6899 8884
0812 2089 3866 5658 6954 9004
0959 2125 3874 5662 7034 9439
0979 2426 3939 5710 7394 9567
1060 2464 4054 5805 7418 9838
1218 2602 4133 5970 7562 9858
1232 2735 4195 5989 7646 9864
1397 2805 4310 6070 7820 9928
1514 2836 4338 6074 7983
1569 2873 4383 6079 7984

## THE GOVERNMENT OF BODOLAND

Results of 31/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 842358
2nd Prize Rs.7000/- 41214
3rd Prize Rs.3500/-
01740 06468 18363 42171 46112
74218 80757 92917 94723 96877
4th Prize Rs.200/-
0061 0731 0845 4402 4760
4899 5379 5683 6524 8174
5th Prize Rs.100/-
0548 0823 4534 5547 6612
6844 8653 8658 8963 9586
6th Prize Rs.50/-
0075 1723 3635 5109 6518 8956
0119 1866 3785 5200 6702 9008
0139 2015 3812 5335 6853 9097
0162 2076 3902 5653 7242 9155
0228 2169 3906 5664 7556 9211
0245 2392 3925 5665 7608 9227
0264 2506 3958 5672 7684 9422
0328 2524 3960 5680 7721 9429
0440 2525 3990 5698 7923 9453
0560 2610 4161 5741 8165 9618
0629 2687 4271 5848 8207 9803
0668 2823 4366 5906 8277 9805
0762 2825 4481 5908 8468 9862
1176 2983 4549 6184 8573 9937
1185 3148 4591 6214 8638 9946
1192 3293 4766 6301 8920
1245 3383 5102 6502 8943

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 192584
2nd Prize Rs.7000/- 42074
3rd Prize Rs.3500/-
09023 09048 10680 19085 63653
64834 78838 78844 79120 82789
4th Prize Rs.200/-
0124 0530 0777 1559 2697
4263 6844 7943 8474 9650
5th Prize Rs.100/-
1571 2801 3643 3729 4426
4775 6040 6985 9119 9987
6th Prize Rs.50/-
0081 2097 3838 5266 7211 8840
0378 2165 4058 5337 7225 8895
0455 2219 4073 5656 7245 8945
0497 2248 4085 5689 7808 9140
0537 2306 4110 5691 7904 9284
0545 2617 4224 5723 8121 9317
0573 2825 4261 5769 8166 9570
0770 2842 4431 5890 8193 9586
0883 2845 4705 5949 8232 9593
0961 2968 4727 6015 8246 9659
1104 3167 4736 6111 8261 9707
1257 3276 4779 6121 8312 9735
1428 3326 4995 6587 8362 9799
1448 3351 5053 6660 8412 9988
1479 3444 5149 6784 8517 9998
1736 3573 5186 7063 8656
1923 3576 5193 7072 8670

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 833801
2nd Prize Rs.7000/- 32338
3rd Prize Rs.3500/-
06413 14110 29508 51259 74311
74803 75526 75719 83367 94994
4th Prize Rs.200/-
0756 1078 1937 2371 5037
5502 5912 7126 7417 9157
5th Prize Rs.100/-
0316 0524 1378 2904 3735
4757 6515 7979 9056 9967
6th Prize Rs.50/-
0000 1914 3313 4840 5861 7996
0054 2000 3329 4875 5879 8111
0109 2319 3342 5044 5973 8294
0254 2324 3355 5144 6037 8431
0335 2415 3539 5163 6072 8519
0357 2470 3582 5227 6104 8769
0535 2501 3686 5289 6132 8947
0864 2563 3693 5299 6176 9089
0937 2610 3776 5376 6178 9111
1029 2816 4015 5424 6521 9140
1117 2819 4016 5577 6822 9172
1297 2841 4107 5600 6929 9452
1377 2879 4117 5675 7294 9530
1416 2991 4305 5677 7383 9825
1547 3127 4642 5694 7438 9904
1558 3137 4699 5774 7538
1581 3141 4747 5803 7954

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 362336
2nd Prize Rs.7000/- 46458
3rd Prize Rs.3500/-
03650 11403 15470 21165 49986
72279 72466 81195 83360 84317
4th Prize Rs.200/-
1257 1331 2409 3224 3658
7224 8054 8901 9114 9794
5th Prize Rs.100/-
2777 2948 3504 3970 4133
4865 6291 6566 8203 9434
6th Prize Rs.50/-
0012 1850 2711 4628 6343 8423
0059 1941 2914 4661 6483 8578
0070 2017 2951 4862 6485 8733
0190 2047 2997 5049 6521 8852
0419 2107 3027 5197 6914 8922
0518 2125 3344 5268 6953 9010
0551 2140 3366 5278 7050 9014
0767 2240 3387 5297 7092 9160
0768 2339 3532 5327 7297 9279
0859 2370 3604 5535 7326 9333
0891 2383 3617 5786 7718 9464
1069 2410 3647 5886 8138 9687
1084 2490 3659 5980 8140 9823
1120 2518 3854 5997 8154 9869
1371 2632 3990 6176 8167 9974
1688 2687 4372 6181 8241
1760 2697 4573 6225 8289

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 893821
2nd Prize Rs.7000/- 93120
3rd Prize Rs.3500/-
14549 25322 36152 47130 58152
58853 69822 71373 71828 82871
4th Prize Rs.200/-
0052 1568 1753 2289 2555
5335 8084 8677 9189 9341
5th Prize Rs.100/-
0310 0339 1611 2833 3179
3602 5422 6371 6947 9990
6th Prize Rs.50/-
0037 1535 3396 4731 5939 7674
0079 1587 3403 4748 5979 7718
0252 1741 3575 4916 6010 8565
0259 1891 3656 4975 6105 8570
0390 1922 3702 4976 6135 8595
0436 2075 3751 5096 6214 8803
0878 2297 3774 5116 6512 8988
0972 2343 3920 5173 6732 9354
1011 2456 4148 5315 6768 9381
1095 2629 4205 5334 6806 9473
1158 2823 4211 5366 6844 9552
1185 2917 4243 5390 6854 9559
1243 2946 4383 5580 7016 9569
1298 2993 4444 5640 7047 9615
1471 3097 4458 5676 7287 9660
1476 3171 4633 5809 7366
1534 3215 4710 5814 7426

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 513912
2nd Prize Rs.7000/- 57340
3rd Prize Rs.3500/-
13372 24420 24876 35782 46632
57769 68603 79574 81476 92335
4th Prize Rs.200/-
0070 1420 2100 3644 4482
4945 8803 9313 9581 9840
5th Prize Rs.100/-
0119 2451 2507 3194 3646
4815 5207 5619 6740 8577
6th Prize Rs.50/-
0012 1997 3693 5692 7227 9072
0067 2104 3764 5765 7310 9135
0113 2161 3783 5794 7487 9149
0156 2232 3800 5855 7560 9153
0268 2333 4078 6091 7584 9202
0346 2341 4235 6093 7862 9320
0405 2348 4370 6420 8152 9409
0547 2736 4378 6507 8175 9422
0856 2739 4479 6565 8332 9492
0913 2864 4494 6667 8342 9756
1291 2867 4621 6689 8381 9858
1708 2934 4685 6711 8504 9871
1750 2997 4939 6817 8716 9948
1774 3196 5265 6842 8832 9957
1862 3334 5286 6999 8902 9993
1863 3373 5476 7181 8978
1911 3423 5572 7194 9036

# నవ్యాంధ్ర ముందుకు..

>> సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారు. విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు.ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. నైపుణ శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమని తెలిపారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్‌లో చేర్చామని చంద్రబాబు వివరించారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రజల తలరాతల్ని, భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాందిపలికారని అన్నారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ 1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నది లక్ష్యమని తెలిపారు. డిజిటల్ లెర్నింగ్, ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు, దగ్గర్లోనే ప్రైమరీ హెల్త్ సెంటర్స్, టెలిమెడిసిన్ సౌకర్యాలు, అత్యవసర వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. బ్యాంకింగ్ సేవలు, రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్థానిక సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షిస్తారు. ఆర్థిక కార్యకలాపాలు చేపడతారు. విజన్ 2047లో భాగంగా మహిళలకు అధిక అవకాశాలు కల్పిస్తారు. ఇంటి నుంచే పనిచేసుకుని ఆదాయం పొందే విధానం అందుబాటులోకి తెస్తారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక మద్దతివ్వనున్నారు. మహిళా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. సీనియర్ సిటిజన్స్‌కు పొదుపు సంఘాలు ఏర్పాటు చేస్తారు. పర్యాటక ఆదాయాన్ని 4 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఉపాధి, ఉద్యోగాలకు పారిశ్రామిక పార్కులు, టౌన్‌షిప్స్ ఏర్పాటు చేయనున్నారు.

గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ప్రపంచస్థాయి పారిశ్రామిక పార్కులు, అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయ ఖర్చుల తగ్గింపు, భూమి సారం పెంపు, పంటల మార్పిడి, అధిక విలువ కలిగిన పంటల సాగు, ఆక్వా క్లస్టర్ల ఏర్పాటు, వ్యవసాయంలో సౌర విద్యుత్ వినియోగం, ఈ-ట్రాక్టర్ల వాడకం, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, ఐఓటీ, డ్రోన్లు, రోబోటిక్స్, చీడపీడల గుర్తింపు, నియంత్రణకు ఉపగ్రహ సాంకేతికతకు ప్రాధాన్యమిస్తారు. ఆక్వాతో పాటు మామిడి, అరటి, మిరప, కాఫీ, పామోలిన్, సుగంధ ద్రవ్యాల పంటలకు స్పెషల్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ ఈ సభలో ప్రసంగిస్తూ పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ల రెండవ రోజు సదస్సులో ఆయన మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టాలి పోటీ పడుతూ పనిచేయాలి అప్పుడే పెట్టుబడులు పెరుగుతాయి..పెట్టుబడులు ఆకర్షించడానికి దేశంలో అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో మనం ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టి ముందుండాలి. పెద్ద పెద్ద పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి రావాలని ప్రతిపాదనలు వస్తే వాటిని సచివాలయం స్థాయి నుంచి మేం పర్యవేక్షిస్తుంటాం.కానీ జిల్లాల్లో ఎంఎస్ఎంఈ రంగంలో చిన్న చిన్న పెట్టుబడులు పెట్టడానికి ఎంతో మంది ముందుకు వస్తున్న వారికి అనుమతులు ఇవ్వడంలో ఎలాంటి జాప్యం జరగరాదు.20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాం. సీఎం చంద్రబాబు ముందు చూపుతో రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్ రాష్ట్రాన్ని శక్తివంతం చేస్తోంది.పార్టీ సిద్ధాంతాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని, పార్టీ కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పింఛన్లు ఒకరోజు ముందే 31వ తేదీనే ఇస్తున్నామని, ప్రజలు అనుకుంటే ఏదైనా సాధ్యం చేస్తారని పేర్కొన్నారు. తెలుగువారంతా చేసుకునే పండుగ సంక్రాంతి అని, మళ్లీ మీ అందరి జీవితాల్లో శుభం జరగాలని ఆశించారు.

# పేర్ని నానికి హైకోర్టులో స్వల్ప ఊరట

>> దీంతో ఏక్షణమైనా మాజీ మంత్రి అరెస్ట్ ఖాయం అనే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. దీంతో పేర్నినాని పరారీలో ఉన్నట్లు తెలిసింది. అయితే అనూహ్యంగా పేర్నినాని హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఈరోజు ఉదయం హైకోర్టులో పేర్నినాని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పేర్ని నాని తరపున న్యాయవాదలు ఈ పిటిషన్‌ను మూవ్ చేశారు. లంచ్ మోషన్ పిటిషన్‌ను అనుమంతించిన హైకోర్టు.. మధ్యాహ్నం 2:30 గంటలకు విచారణకు అంగీకరించింది. కాసేపటి క్రితమే పేర్నినాని పిటిషన్‌పై న్యాయస్థానంలో విచారణకు రాగా.. సోమవారం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# అమరావతి

>> సీడ్ యాక్సెస్ రహదారి విభాగం పై ఉన్న మొక్కల సంరక్షణకు సైతం డ్రోన్లు వినియోగిస్తామని ఏడీసీ ఉద్యాన విభాగ అధికారి ధర్మజా తెలిపారు. డ్రోన్ల వినియోగం వల్ల సమయం ఆదాతో పాటు వృథాను అరికట్టవచ్చన్నారు. ఒక్కో డ్రోన్ 25 నిమిషాలు నిర్విరామంగా గాలిలో ఎగురుతూ చెట్లకు పోషకాలు అందిస్తోంది. గంటకు సుమారు 36 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి చెట్లపై పిచికారీ చేస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 01-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
విదియ రా.2.24
ఉత్తరాషాఢ రా.11.45
వర్జ్యం తె.3.39-5.13
దు.ఉ.11.56-12.40
శుభసమయం : ఉ.7.00-7.30,
సా.5.30-6.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ప్రయాణాలు.

**వృషభం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**మిథునం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. సోదరుల కలయిక.

**సింహం:** పిల్లల విద్యావిషయంలో ఒక స్థిరమైన నిర్ణయం తీసుకుంటారు. వస్తులాభాలు.

**కన్య :**మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు కొన్ని అవార్డుల రావచ్చు. వాహన సౌఖ్యం.

**తుల :** మీరు ఆశించిన ఉత్తరాల జవాబులు ఫలితాలు ఈ రోజు మీకు అందక పోవచ్చు.

**వృశ్చికం:**పుణ్యక్షేత్రాలకు, తీర్థయాత్రలకు దైవదర్శనానికి మీరు వేసుకున్న కొన్ని ప్రణాళికలు కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** శ్రమకు తగిన ఫలితం చేతికందలేదని విచారించకండి. ఈ రోజు మంచి ఫలితాలు చవి చూస్తారు.

**మకరం:** చిన్ననాటి స్నేహితునితో కలిసి పాతజ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు.

**కుంభం:**మానసిక వత్తిడి నుండి బయటపడటానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారు.

**మీనం :** ఆహార ఆరోగ్య సూత్రాలను పాటిస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

01-01Pg3exHMNWJQECR.qxd:01-01Pg3exHMNWJQECR.qxd  01/01/01  9:45 AM  Page 1



## రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త సంవత్సరంలో నవ్యాంధ్రప్రదేశ్ తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్‌రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరి కలలు సాకారం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజలంతా ఆనందంగా, సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో, కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తినిస్తూనేనవ్యాంధ్రప్రదేశ్ తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సరానికి మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక స్వాగతం పలికారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ప్రధాన ఎజెండాలుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

## రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు పదోన్నతులు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలో పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరం తీపి కబురు చెప్పింది. వారికి సీనియార్టీని అనుసరించి పదోన్నతులు కల్పించింది. ఐదుగురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతులు కల్పించింది. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ సీఎస్‌గా సురేష్ కుమార్‌ను నియమించింది. ప్రస్తుతం కేంద్రంలో సాల్మన్ ఆరోక్య రాజ్ డిప్యుటేషన్‌పై ఉన్నారు. కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, డిబీ శ్రీధర్‌కు.. కార్యదర్శి హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎంఓలో సహాయ కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా ఉన్నారు. కొత్తగా అక్కడే సీఎం కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాకు పదోన్నతి కల్పించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓగా వీరపాండ్యన్‌ను నియమించింది. కడప జిల్లా కలెక్టర్‌గా బీ శ్రీధర్ కొనసాగనున్నారు. ఇద్దరు ఐపీఎస్‌లు విక్రాంత్ పాటిల్, సిద్ధార్థ్ కౌశల్‌కు ఏపీ ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది.

# తిరుమలలో విస్తృత ఏర్పాట్లు!



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే దేవుని ఆలయంతోబాటు పరిసరాల్లోనూ, తిరుమలకొండంతా విద్యుద్దీపాలతో ముస్తాబుచేసే పనులు మొదలయ్యాయి. జనవరి 10నుండి 19వతేదీ వరకు పదిరోజులపాటు వైకుంఠంద్వారం తెరచిఉంచి భక్తులకు మోక్ష మార్గం ప్రవేశం కల్పించేలా ఇప్పటికే ఆన్‌లైన్‌లో 19,500 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు (మహాలఘు దర్శనమే), 1.40లక్షలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు(రూ.300) విడుదల చేయడం, భక్తులు పొందారు. ఇక ఆఫ్‌లైన్‌లో సామాన్యభక్తులకు వీలుగా తిరుపతిలోని 9చోట్ల ఏకంగా 10,11,12తేదీలకు మూడురోజులకు 1.20లక్షలు టోకెన్లు జనవరి 9వతేదీనే జారీ చేయనున్నారు. ఇందుకోసం తిరుపతిలో, తిరుమలలో టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. తిరుమల ఆలయ మాఢవీధుల్లో వేచివుండే భక్తులకోసం గ్యాలరీలను, జర్మన్ షెడ్లను పూర్తిస్థాయిలో సిద్ధంచేస్తున్నారు. జనవరి 10వ తేదీ శుక్రవారం అర్ధరాత్రి 1గంట దాటిన తరువాత ఆనందనిలయంలో బంగారువాకిలికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెరవనున్నారు. అనంతరం వైకుంఠద్వారాన్ని పూర్తిస్థాయిలో విద్యుత్‌దీపాలుతో, పుష్పాలంకరణలు చేసి స్వామివారి మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహిస్తారు. ఆ తరువాత

### సామాన్యభక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు

### ఆ రోజుల్లో తిరుపతిలోనూ భక్తులు గదులు పొందాలి

ఆగమోక్తంగా విశేష ఆభరణాల అలంకృతుడ్ని చేసి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం 10వతేదీ ఉదయం 5గంటలలోపే ప్రోటోకాల్ విఐపిలకు దర్శనం కల్పిస్తారు. తదనంతరం టిక్కెట్, టోకెన్ కలిగిన సామాన్యభక్తులను ఆలయంలోనికి అనుమతించి వైకుంఠద్వార దర్శనం మొదలవుతుంది. పురాణాల ప్రకారం వైకుంఠద్వార దర్శనం విశిష్టత కలిగింది. వైకుంఠంలో శ్రీమహావిష్ణువుకు ఒకరోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని ,అలాగే అక్కడ పగలు 12గంటలు ఇక్కడ 6నెలలు ఉత్తరాయణంగా, రాత్రి 12గంటలు ఇక్కడ 6నెలలు దక్షిణాయణంగా పరిగణిస్తారు. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తారు. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో 40నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజూ జరిగే ప్రక్రియ. భూలోకం కాల మానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియ. ఈ 40నిమిషాలు భూలోకంలో 10రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాలలో ఈ పదిరోజుల వైకుంఠద్వార దర్శనం చేసుకుంటే మహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుందనే పురాణాల కథనం. కాగా జనవరి 10వతేదీ నుండి19వతేదీ వరకు తిరుమలకు వచ్చే భక్తులు తిరుపతిలోనూ గదులు పొంది వసతి సౌకర్యం కల్పించుకోవాలని, పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు పరిమితంగా మాత్రమే బ్రేక్ దర్శనం ఇవ్వబడుతుందని, సిఫార్సులు చెల్లవని టిటిడి పేర్కొంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయ విజయుల వరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.

# తిరుమల సమాచారం

## పాలకమండలి నిర్ణయమే ఫైనల్ !

### - మంచి అంశాలు చర్చించి అమలు చేయండి
### - టిటిడి ఛైర్మన్‌తో సిఎం చంద్రబాబు

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల ఆలయం ప్రాశస్త్యం, శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని ప్రపంచానికి మరింత ఇనుమడింపజేసేలా పాలకమండలిలో తీసుకునే ఏ మంచి నిర్ణయానికి తనపూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసానిచ్చారు. హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తి చేయడానికి, భక్తులకు సౌకర్యాలు కల్పన, మరింత త్వరగా సంతృప్తికరంగా ఏడుకొండలస్వామి దర్శనం చేయించడంలో ఆధునిక సాంకేతిక వ్యవస్థ అమలుకు మీరు తీసుకున్న మంచి ఆలోచనలను అమలుచేయాలని సూచించారు. అమరావతిలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. తిరుమలలో భక్తులు గంటలతరబడి వేచివుండకుండా ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్(ఏఐ)అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఛైర్మన్ వివరించారు. ఇందుకు మంచి అనుభవం ఉన్న నిపుణులు ముగ్గురిని ఎంపికచేసి తగిన నిర్ణయం తీసుకోవాలని సిఎంకు విన్నవించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాంకేతిక నిపుణులతో పరిజ్ఞానం కలిగిన సంస్థలతో సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసు కుంటామని సిఎం హామీ ఇచ్చారు. తిరుమల ఆలయంలో భక్తుల తోపులాట, సిబ్బంది దురుసుప్రవర్త నపై ఫిర్యాదులు రావడంతో టిటిడి ఉద్యోగులు, సిబ్బందికి నేమ్ బ్యాడ్జ్ పెట్టాలని పాలకమండలి నిర్ణయాన్ని టిటిడి అధికారులు తిరస్కరించారని ఈ సందర్భంగా ఛైర్మన్ నాయుడు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ మంచి నిర్ణయం అయినా పాలకమండలిలో నిర్ణయం తీసుకుని ఆదేశించాలని, అమలుచేయాలని స్పష్టం చేశారు. అంతేగాక తిరుపతిలో దేవుని డబ్బులతో స్విమ్స్ ఆస్పత్రిలో భవనాలు నిర్మాణం, చిన్నపిల్లల ఆస్పత్రి భవనాల నిర్మాణాలపై సిఎంకు వివరించారు. భవనాల నిర్మాణాలను ఆపేయడంపై పాలకమండలిలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

స్విమ్స్‌కు రావలసిన 80కోట్లు రూపాయలు ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయాలని సిఎంను కోరారు. సానుకూలంగా స్పందించారని తెలిపారు. టిటిడిలో పాలకమండలి తీసుకునే నిర్ణయాలు అమలుచేసే దిశగా చూడాలని ఛైర్మన్ బిఆర్ నాయుడుకు సిఎం చంద్రబాబు అనుమతి నివ్వడంతో టిటిడి అధికారుల తీరు ఏ పాటిదో చూడాల్సిందే. ఎస్వీబిసిలో జరిగిన పలు అంశాలపై చర్చించి ప్రక్షాళన చేయాలని ఆదేశించారు.

N·S·D·C
RE IMAGINE FUTURE

ఇది ఎవరికి సంబంధించినదైతే వారికి

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి, సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ మరియు దాని అత్యంత విలువ గల శిక్షణా భాగస్వాములకు తెలియజేయునది ఏమనగా అక్టోబర్ 14, 2024 నుండి కార్పొరేషన్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా (ఇంపాక్ట్ ఫైనాన్సింగ్) లోగడ ఉద్యోగస్తుడైన శ్రీ సంజీవ కె సింగ్‌తో అన్ని ఉద్యోగ సంబంధిత సంబంధాలు నిలిపి వేయబడినట్లు ప్రకటిస్తోంది.

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తరపున శ్రీ సంజీవ కె సింగ్ ప్రాతినిధ్యానికి, నియామకానికి లేదా వ్యవహారాల నిర్వహణకు ఇక అధీకృత అర్హత కోల్పోయినట్లు గమనించవలసినదిగా కోరుతోంది. అక్టోబర్ 14, 2024 తర్వాత శ్రీ సంజీవ కె సింగ్‌తో చేసిన ఏదైనా పరస్పర చర్య, లావాదేవీలు, కమ్యూనికేషన్ లేదా ఒప్పందం మీ స్వంత చట్టపరమైన పూచీతో, ఖర్చుతో మరియు పర్యవసానాలతో భరించాలని వాటిని మన్నించడం లేదా గుర్తించడం జరగదని స్వంత న్యాయ సంబంధిత రిస్కులకు వారే బాధ్యత వహించాలని స్పష్టం చేస్తోంది.

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, అక్టోబర్ 14, 2024 తర్వాత శ్రీ సంజీవ కె సింగ్ చేసిన కమిట్‌మెంట్స్‌కు లేదా ఒప్పందాలకు ఎటువంటి బాధ్యత వహించదని వాటిని నిరాకరిస్తున్నట్లు ప్రకటిస్తోంది.

ఏవైనా విచారణలు లేదా సహాయం కోసం, దయచేసి మమ్మల్ని hr@nsdcindia.orgలో సంప్రదించండి

hr@nsdcindia.org

CBC 63113/12/0008/2425

# అనుబంధ ఆలయాలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల శోభ

## విస్తృతంగా పర్యటించి, పరిశీలించిన ఇఒ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా చుట్టు పక్కల గ్రామాల్లోని ఆలయాల్లో రాబోవు మహాశివరాత్రిన ఘనంగా నిర్వహించుటకు శోభాయమానంగా తీర్చి దిద్దాలని ఆదేశించినట్లు ఇఒ టి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలోనూ,పరిసరాల్లో ఆలయాలను పరిశీలించామన్నారు.తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి, ఊరందూరు గ్రామంలోని ఆలయాలను పరిశీలించారు.అలాగే నిర్మాణంలో ఉన్న పనులను కూడా పరిశీలించినట్లు తెలిపారు.పెద్ద కన్నలి గ్రామంలోని ఆగస్తీశ్వరాలయాన్ని పరిశీలించామన్నారు. ఇక్కడ చిన్న వర్షానికే లీకేజ్ ఉందని పరిశీలించామన్నారు.ఇక్కడ ప్రజలు నిరుపేదల కోసం కళ్యాణ మండపాన్ని కోరాం న్నారు. మహాశివరాత్రికి ప్రధాన ఆలయంతో పాటు సేవలు అందించుటకు చర్యలు తీసుకోనున్నట్లు ఇఒ బాపిరెడ్డి వివరించారు.అనుబంధ ఆలయాలకు సంబంధించి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పలు సూచనలు చేసారని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కాగా పట్టణంలోని కుమారస్వామి



ఆలయాలను పరిశీలిస్తున్న ఇఓ బాపిరెడ్డి

తిప్ప కింద నిర్మించిన మండపాన్ని పరి శీలించామని దీనిని జనవరి 20 నప్రారంభించుటకు చర్యలు తీసుకుంటున్నామని ఇఒ వివరించారు. అనుబంధ ఆలయాలకు మహర్ధశ కల్పించుటకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచనలతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కాగా సుమారు రూ.7కోట్లతో చేపట్టిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయ నిర్మాణాన్ని పరిశీలించామన్నారు. పనుల్లో వేగం పెంచుటకు కాంట్రాక్టర్లకు ఆదేశించినట్లు ఇఒ వివరించారు.కాగా ఏడుగంగమ్మల అలయం వద్ద ఇంకా ఏవైనా సదుపాయాలు కావాలేమో? పరిశీలించామన్నారు. ఇప్పటికే దుర్గమ్మ కొండపై సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులను పరిశీలించామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఒరెండు కొత్త రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా సన్నిధివీధిలో ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించుటకు స్వర్ణముఖి కరకట్ట మీదుగా టూరిస్టు బస్టాండు వరకు ప్రత్యేమ్నాయ రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు ఇఒ బాపిరెడ్డి వివరించారు. కాగా పట్టణంలోని బిక్షాల గాలి గోపురం నుంచి శ్రీరామమందిరం వరకు ప్రత్యేకంగా 60అడుగుల రోడ్డును నిర్మిస్తున్నట్లు ఇఒ బాపిరెడ్డి వివరించారు.

## తిరుమలలో నాగుపాము భయం

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై తరచూ నాగుపాములు,ఇతరత్రా విషసర్పాలు ప్రత్యక్షమవ్వడం జరుగుతోంది. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని ఎంబిసి ప్రాంతంలో జలప్రసాదిని వద్ద నాగు పాము పడగ విప్పడంతో అక్కడ భక్తులు భయంతో పరుగులుతీశారు. సమాచారం అందుకున్న స్నేక్‌కేచర్ భాస్కర్‌నాయుడు అక్కడకు చేరుకుని చాకచక్యంగా పామును పట్టుకుని సమీపంలోని అటవీ ప్రాంతంలో వదలిపెట్టాడు.

## రైల్వేలో 2025లో సెలవులు..

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 31,ప్రభాత వార్త** దక్షిణ మద్య రైల్వే జోన్ పరిధిలో 2025సంవత్సరానికి గాను సాధారణ,ఐచ్చిక సెలవులను సంబంధిత ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాదిలో మొత్తం 20సాధారణ,మరో 27ఐచ్చిక సెలవులు కలిపి మొత్తం 47సెలవులు ఉన్నాయి. రైల్వేలో సాధారణ,ఐచ్చిక(ఆర్‌హెచ్) సెలవులు : జనవరి 1 ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం (ఆర్‌హెచ్), 13న భోగి, 14న సంక్రాంతి/ పొంగల్, 15న కనుమ, 26న గణతంత్ర దినోత్సవం, 28న షబ్-ఎ-మెహరాజ్(ఆర్‌హెచ్), ఫిబ్రవరి 3న శ్రీ పంచమి (ఆర్‌హెచ్),14న షబ్-ఎ-బరాత్(ఆర్ హె చ్), 26న మహా శివ రాత్రి, మార్చి 14న హోలీ,21న షహాదత్ హజ్రత్ అలీ(ఆర్‌హెచ్), 28న జమాతుల్ వద/షబ్-ఎ-ఖాదం (ఆర్‌హెచ్),30న ఉగాది /తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం,31న రంజాన్(ఈద్-ఉల్-ఫితర్),ఏప్రిల్ 6న శ్రీరామ నవమి, 10న మహావీర్ జయంతి (ఆర్‌హెచ్),14న అంబేద్కర్ జయంతి, 18న గుడ్‌ఫ్రైడే,మే బుద్ద పూర్ణిమ (ఆర్‌హెచ్),జూన్ 7న బక్రీద్ (ఈద్-ఉల్-అద్హా),15న ఈద్-ఎ-ఘదీర్(ఆర్‌హెచ్),27న రాథ యాత్ర(ఆర్‌హెచ్),జూలై 5న మొహర్రం తొమ్మి దవ రోజు(ఆర్ హెచ్), 6న మొహర్రం,21న బోనాలు ప్రారంభం, ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం,9న శ్రావణ పూర్ణిమ/రాఖీ పూర్ణిమ (ఆర్‌హెచ్), 15న స్వాతంత్ర్య దినోత్సవం, 16న కృష్ణాష్టమి,27న వినా యక చవితి, సెప్టెంబరు 5న మిలాద్- ఉన్-నబీ,21న బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం,30న దుర్గా ష్టమి, అక్టోబర్ 1న మహార్ నవమి, 2న గాంధీ జయంతి, విజయ దశమి, 4న యజ్‌ధామ్ షరీఫ్(ఆర్ హెచ్),10న కార్వా ఛౌత్(ఆర్‌హెచ్), 19న నరక చతుర్థి(ఆర్‌హెచ్),20న దీపావళి, 23న భాయిదూజ్ (ఆర్ హెచ్),28న ఛాట్‌పూజా (ఆర్ హెచ్), నవంబర్ 5న కార్తీక పౌర్ణమి(ఆర్ హెచ్),16న హజ్రత్ సయ్యద్ మొహమ్మద్ జావన్ పూరి మహ్దీమౌద్ జయంతి (ఆర్‌హెచ్), డిసెంబరు 24న క్రిస్మస్ ఈవ్(ఆర్ హెచ్),25న క్రిస్మస్,26న బాక్సింగ్ డే(ఆర్‌హెచ్).

## రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, స్మగ్లింగ్‌పై ఏర్పాటైన సిట్‌లో మార్పులు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా,స్మగ్లింగ్‌పై సమగ్ర విచారణ కోసం ఏర్పాటైన బృందంలో మార్పులు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్(పదవి విరమణ చేయకముందు) ఉత్తర్వులు జారీ చేసారు.రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసుల దర్యాప్తు,విచారణ కోసం గతంలో ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. బృందంలో కొందరు సభ్యుల నియామకంపై వచ్చిన అభ్యంతరాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది.సిట్‌లో మార్పులు చేసింది. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది.సీఐడీ ఎస్పీ బి ఉమామహేశ్వరరావు,బీసీ సంక్షేమ శాఖ కాకినాడ ఈడీ ఎ.శ్రీనివాసరావు.మహిళా శిశు సంక్షేమ శాఖ కర్నూలు ఆర్జెడీ పి,రోహిణి, విజయనగరం జిల్లా పౌరసరఫరాల అధికారి కె.మధు సూదన్ రావు, కోనసీమ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాలసరస్వతి సిట్ సభ్యులుగా ఉన్నారు.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేరి చేసారు.గతంలో సిట్‌లో నలుగురు డీఎస్పీలను నియమించారు.ఈ నేపథ్యంలో వివిధ శాఖలకు చెందిన అధికారులను సిట్‌లో నియ మిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సిట్‌లో ఇద్దరు ఐపిఎస్ డిప్యూటీ కలెక్టర్ పౌర సరఫరాల శాఖకు చెందిన ఉన్నధికారులను ప్రభుత్వం నియమించింది.

## సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ సమర్పించడానికి ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్త** న్యాయవాదులు తాము న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నట్లుగా సమర్పించాల్సిన సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్యుమెంట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు సమర్పించేందుకు గాను గడువును డిసెంబరు 31,2024 నుండి 2005 ఫిబ్రవరి 15 వరకు పొడిగించినట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ నల్లూరి ద్వారకానాథ్‌రెడ్డి మంగళవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. న్యాయవాదులు తాము ప్రాక్టీసు చేస్తున్నట్లుగా వకాలత్‌లు,మెమో ఆఫ్ అపీరియన్స్ తదితరాలను రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు పంపాలని బార్ కౌన్సిల్ గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. సర్టిఫికెట్,ప్లేస్ ఆఫ్ ప్రాక్టీస్(వెరిఫికేషన్) రూల్స్ 2015 ప్రకారం బార్ కౌన్సిల్‌కు 5 సంవత్సరాల నుండి ప్రాక్టీసులో ఉన్నట్లుగా డిసెంబరు 31 లోపు డాక్యుమెంట్లను దాఖలు చేయాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే న్యాయవాదులు,పలు బార్ అసోసియేషన్‌లు సదరు వకాలత్ తదితరాలను కాపీ డిపార్ట్‌మెంటు నుండి,న్యాయస్థానాల నుండి తీసుకోవడానికి కాలాతీతమవుతున్న దృష్ట్యా సదరు కాలాన్ని పొడిగించమని కోరాయి. దాంతో రాష్ట్ర బార్ కౌన్సిల్ 2024 డిసెంబరు 29న సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో 2025 ఫిబ్రవరి 15 వరకు సదరు డాక్యుమెంట్లను బార్ కౌన్సిల్‌కు సమ ర్పించ డానికి కాలాన్ని పొడిగిస్తూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు.

## విద్యుత్‌చార్జీల ప్రతిపాదనలపై జనవరి7నుండి ప్రజాభిప్రాయసేకరణ

**తిరుపతి,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్‌పిడిసిఎల్)2025-26 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన విద్యుత్ ఛార్జీల ప్రతిపా దనలపై జనవరి 7నుండి 10వరకు నాలుగు రోజులు ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలి పారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్‌సి)బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జనవరి 7,8,,10తేదీల్లో పలుచోట్ల నిర్వహి స్తుంద న్నారు. జనవరి 7,8తేదీ ల్లో రెండు రోజులు విజయవాడ లోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో, 10వతేదీ కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కార్యాల యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగు తుంద న్నారు. ఈ మూడు రోజుల్లో ఉదయం 10.30గంటల నుండి మధ్యా హ్నం 1గంట వరకు నేరుగా, మధ్యాహ్నం సాయం త్రం వరకు వీడియో కాన్ఫ రెన్స్‌ద్వారా వినియోగదారు లు, అభ్యంతర దారులు తమ సూచనలు, అభ్యం తరాలను వెల్లడించ వచ్చని తెలిపారు.

एनटीपीसी NTPC
NTPC Limited
(A Govt. of India Enterprise)

ప్రకటన

నమోదిత కార్యాలయ చిరునామా: NTPC భవన్, కోర్-7, SCOPE కాంప్లెక్స్, 7-ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, లోధి రోడ్, న్యూఢిల్లీ-110003
కార్పొరేట్ ఐడెంటిఫికేషన్ నంబర్ - L40101DL1975GOI007966

1. పైన పేర్కొనబడిన పేరు గల పిటిషనర్, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (CERC) న్యూఢిల్లీ ఎదుట 01.04.2024 నుండి 31.03.2029కు సింహాద్రి సూపర్ థర్మల్ పవర్ స్టేషన్, స్టేజ్-II (1000 MW) యొక్క టారిఫ్ యొక్క నిర్ధారణకు పిటిషన్ దాఖలు చేసింది.
2. ఆ జెనరేటింగ్ స్టేషన్ యొక్క లబ్ధిదారులు:
a) A.P. ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, P & T కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013
b) A.P. సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, శ్రీనివాస కళ్యాణ మండపం ప్రక్కన, కేశవాయన గుంట, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517501
c) A.P. సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రక్కన, ITI రోడ్, విజయవాడ-520008
d) తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, మింట్ కాంపౌండ్, కార్పొరేట్ ఆఫీస్, హైదరాబాద్-500063
e) తెలంగాణ నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, ఇ.నం.2-5-31/2, విద్యుత్ భవన్, హన్మకొండ, వరంగల్-506001
f) తమిళనాడు జనరేషన్ & డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్. (TANGEDCO), 144, అన్నా సలై, చెన్నై-600 002.
g) బెంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్. (BESCOM), క్రిష్ణా రాజేంద్ర సర్కిల్, బెంగళూరు-560 009.
h) మంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్. (MESCOM), బెజాయి, కావూర్ క్రాస్ రోడ్, మంగళూరు, 575004.
i) CESC (చాముండేశ్వరి ఎలక్ట్రిసిటీ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్) కార్పొరేట్ ఆఫీస్, నం.29, విజయనగర్, 2వ స్టేజ్, హింకల్, మైసూర్-570 017.
j) గుల్బర్గా ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ (GESCOM) మెయిన్ రోడ్, గుల్బర్గా, కర్నాటక-585 102
k) హుబ్లి ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ (HESCOM), కార్పొరేట్ ఆఫీస్, P.B. రోడ్, నవనగర్, హుబ్లి, కర్నాటక-580 025.
l) కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ లిమిటెడ్ (KSEBL), విద్యుతి భవనం, పట్టోం తిరువనంతపురం, కేరళ-695 004.
m) ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్, పుదుచ్చేరి గవర్నమెంట్, 37, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ సలై, పుదుచ్చేరి-605001
3. జనరేటింగ్ స్టేషన్ యొక్క సామర్థ్యం : 1000 MW
4. ప్రాజెక్ట్ యొక్క ఆమోదిత క్యాపిటల్ ధర (31.3.24 నాటికి) : రూ.5470.47 కోట్లు
క్యాపిటల్ ధరను ఆమోదించిన అథారిటీ : CERC
5. ఆపరేషన్ కమర్షియల్ యొక్క షెడ్యూల్ తేదీ : వర్తించదు
6. స్టేషన్ కమర్షియల్ ఆపరేషన్ యొక్క వాస్తవమైన తేదీ : 30.09.2012
7. స్టేషన్ యొక్క కమర్షియల్ ఆపరేషన్ యొక్క అంచనా క్యాపిటల్ ధర : వర్తించదు
8. టారిఫ్ యొక్క వివరాలు :

| వివరాలు | గత సంవత్సరం 23-24* | నిర్ధారించవలసిన సంవత్సర-వారీ టారిఫ్ | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 2024-25 | 2025-26 | 2026-27 | 2027-28 | 2028-29 |
| 1. కెపాసిటీ ఛార్జీలు (రూ.లక్షల్లో/సంవత్సరానికి) | 118456.71 | 101087.95 | 101954.23 | 102872.89 | 104000.81 | 105078.13 |
| 2. ఎనర్జీ ఛార్జీలు (రూ./kWh) | 4.213 | 4.119 | 4.146 | 4.146 | 4.146 | 4.146 |

*సింహాద్రి సూపర్ థర్మల్ పవర్ స్టేషన్, స్టేజ్-II (1000 MW) కు 2019-24 కాలానికి టారిఫ్ యొక్క ట్రూయింగ్ అప్ (వాస్తవిక ఆదాయ వ్యయాల సమీక్షకు పిటిషన్ గౌరవనీయ CERC వారితో దాఖలు ప్రకారం.
9. టారిఫ్ యొక్క నిర్ధారణకు చేయబడిన పిటిషన్ యొక్క ఒక కాపీ, NTPC, వెబ్‌సైట్ www.ntpc.co.inపై ట్యాబ్ "Notices" క్రింద ఉంచబడినది.
10. పిటిషన్‌లో కలిగి ఉన్న టారిఫ్ నిర్ధారణ కొరకు ప్రతిపాదనలపై ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు ఉంటే ఏ వ్యక్తికి అయినా, లబ్ధిదారులతోసహా కమిషన్ యొక్క ఇ-ఫైలింగ్ పోర్టల్ ద్వారా పిటిషనర్‌కు ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ యొక్క 30 రోజులలోపుగా దాఖలు చేయవచ్చును.

ప్రదేశం : నోయిడా (ఉమాశంకర్ మొహంతీ)
తేది : 03.12.2024 అడిషనల్ జనరల్ మేనేజర్ (కమర్షియల్)

విద్యుత్ రంగానికి నాయకత్వం

# 2025లో దేశవ్యాప్తంగా వంద పైగా వందేభారత్ రైళ్లు



### మరో రెండు అమృత్‌భారత్‌లు కూడా..
### నేటి నుంచి రైల్వే కొత్త టైంటేబుల్
### భారీగా మార్పులు, చేర్పులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నేటి నుంచి ఆరంభం కానున్న 2025 యేడాదిలో దేశ వ్యాప్తంగా మరో వందకుపైగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మరో రెండు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు పట్టాలు ఎక్కనున్నాయి. భారతీయ రైల్వేలో తిరిగే రైళ్ల రాకపోకల వివరాలతో, తాజా సమాచారంతో కూడిన రైల్వే కొత్త టైంటేబుల్ జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు రైల్వేబోర్డు అభిజ్ఞవర్గాలు తెలిపాయి. రానున్న కొత్త సంవత్సరంలో దేశవ్యాప్తంగా తిరిగే రైళ్ల రాకపోకలు, ప్రయాణికులకు, వినియోగదారులకు ఉపయోగపడే ముఖ్య సమాచారం, వివరాలు గల ట్రైన్స్ ఎట్ గ్లాన్స్ నెంబర్ 45కాగా, తెలుగు రాష్ట్రాలకు చెందిన దక్షిణమధ్య రైల్వే జోన్‌కు సంబంధించిన రైల్వే టైంటేబుల్ నెంబర్ 79కూడా నేటి నుంచి అమలులోకి రానుంది.

### రైల్వే కొత్త టైంటేబుల్‌లోని ప్రధానాంశాలు

ఈ యేడాదిలో దేశ వ్యాప్తంగా రైల్వేశాఖ మొత్తం 136 వందేభారత్ ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైలు సర్వీసులతోపాటు మరో రెండు అమృత్ భారత్, ఒక నమో భారత్, ర్యాపిడ్ రైలు (వందే మెట్రో) లను అందు బాటులో తీసుకురానుంది. దక్షిణ మధ్య రైల్వేలో కొత్తగా ఆరు ఎక్స్‌ప్రెస్ మరో ఆరు ప్యాసింజర్, రెండు సబర్బన్ రైలు సర్వీసులతోపాటు తెలుగు రాష్ట్రాల మీదుగా ఇతర రైల్వేజోన్‌లకు చెందిన పది రైలు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. అలాగే 28 ఎక్స్‌ప్రెస్, మరో ఆరు రైలు సర్వీసులను గమ్యస్థానాలకు పొడిగించింది. ప్రయాణికుల సౌకర్యార్థం 66 రైల్వేస్టేషన్లలో హాల్టింగ్‌లను ప్రయోగాత్మకంగా కల్పించింది. 88 ఎంఎంటిఎస్ రైలుసర్వీసుల వేళలను సవరించడంతోపాటు 16 జతల రైలు సర్వీసులకు అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బీ బోగీలను నడుపనుంది. రెండు ఎక్స్‌ప్రెస్ మరో 199 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసుల నెంబర్లను మార్చారు. దక్షిణమధ్య రైల్వే జోన్‌లో 8, ఇతర రైల్వే జోన్‌లకు చెందిన మరో 10 ప్రత్యేక రైలు సర్వీసుల వేళలను టైంటేబుల్‌లో పొందుపరిచారు. 148 రైలు సర్వీసులకు మేజర్ రైల్వేస్టేషన్లలో వేళలను సవరించారు. అలాగే 70 రైలు సర్వీసుల వేగాన్ని సైతం నేటి నుంచి పెంచారు.

pnb Housing Finance Limited
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్ www.pnbhousing.com
బ్రాంచ్ కార్యాలయం : #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జువెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002లోని నిబంధనలు 8(1) అనుసరించి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద్ర సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు ప్రతి ఖాతాకు ఎదురుగా తెలిపిన మొత్తాలను సదరు నోటీసు/లు అందిన తేదీ/నోటీసు(లు) తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా ఆయా రుణగ్రహీత/లను కోరుతూ ప్రతి ఖాతాకెదురుగా తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు/లు జారీ చేశారు. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/లు విఫలమైనందున, సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను ప్రతిఖాతాకెదురుగా పేర్కొన్న తేదీలనాడు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తి/ఆస్తులతో లావాదేవీలు జరపరాదని, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారమైనా రుణ ఒప్పందం ప్రకారం మొత్తానికి, దానిపై వడ్డీకి PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఆస్తులు విడిపించుకోవడానికి, లభించు సమయం విషయంలో చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లో గల అంశాలు రుణగ్రహీత దృష్టికి తీసుకురాబడినది.

| రుణ అకౌంట్ నంబరు(లు) | రుణగ్రహీత/సహరుణగ్రహీత/హామీదారు(లు)/చట్టబద్ధ వారసుల పేరు | డిమాండ్ నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం | స్వాధీనతతేదీ/ స్వాధీనత తరహా | తనఖా ఆస్తి/లు వివరణ |
|---|---|---|---|---|---|
| NHL/VJWD/0516/284656, NHL/VJWD/0317/362473 & NHL/VJWD/0118/483698. B.O.: విజయవాడ | శ్రీ ఊరదరం జగన్నాధరావు S/o. వీరభద్రరావు, ఊరదరం నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ, పోరంకి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 521137. వద్ద కూడా అందుబాటులో : ఇం.నం.26-4, ఆర్.ఆర్.నగర్, కలేజా సెంటర్, విద్యాధరపురం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520012. శ్రీమతి గుమ్మడి సౌజన్యలక్ష్మి W/o. ఊరదరం జగన్నాధరావు,నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ, పోరంకి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 521137. వద్ద కూడా అందుబాటులో : ఇం.నం.26-4, ఆర్.ఆర్.నగర్, కలేజా సెంటర్, విద్యాధరపురం, కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్-520012. ఇద్దరూ కూడా వద్ద : ఇం.నం. 26-3, ఆర్‌ఎస్ నెం. 404/4, రామరాజు నగర్, గొల్లపూడి గ్రామం, గొల్లపూడి గ్రామ పంచాయత్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520012. | 15-అక్టోబర్-2024 | రూ. 70,61,084.72 (రూపాయలు డెబ్బై లక్షల అరవై ఒక్క వేల ఎనభై నాలుగు మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే) 15-10-2024 నాటికి బకాయి | 26.12.2024 (భౌతికంగా) | కృష్ణా జిల్లా, సబ్-రిజిస్ట్రార్ ఇబ్రహీంపట్నం, గొల్లపూడి గ్రామం పంచాయత్ యొక్క Rs.No.404/4 లో వున్న అందులోని RCC బిల్డింగ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులతో సహా స్థలం యొక్క 272-53 చ.గజాలు (227-87చ.మీటర్లు) యొక్క విస్తీర్ణం. సరిహద్దులు: తూర్పు : ఇతరులకు చింతా వెంకటేశ్వరరావు అమ్మిన ఆస్తి, పడమర: మండవ alias కోడే ఇందిరాదేవి యొక్క ఆస్తి, దక్షిణం : మాణేటి వెంకట బుచ్చయ్య యొక్క ఆస్తి, ఉత్తరం : 16'' వెడల్పు రోడ్. |

ప్రదేశము : విజయవాడ, తేది: 31-12-2024 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

వార్త

మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

న-లియో టాల్‌స్టాయ్

# దేవుళ్లకే 'శఠగోపాలు'

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాదికోట్లరూపాయల ఆస్తిపాస్తులు ఉన్నా నిత్యం పూజలకు కూడా నోచుకోలేక కనీసం దీపం దిక్కులేక కళావిహీనంగా ఎన్నో ఆలయాలు జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయ వ్యవస్థ పతనం ప్రారంభమైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నకొద్దీ అటు దేవుళ్లకు ఇటు భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. దేవాలయాలపై వచ్చే ఆదాయం, దైవ ప్రచారానికి ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని కొందరు పీఠాధిపతులు ఏనాటి నుంచో విజ్ఞప్తులు చేస్తున్నారు. దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందనికూడా పెద్దలు ప్రకటించారు. కానీ ఎవరు ఎంత అరచి గీపెట్టినా ఎన్ని హెచ్చరికలు చేసినా, దేవుళ్ల ఆస్తుల ఆక్రమణను నివారించలేకపోతున్నారు. ఒర్లిఒర్లి వారుపోతారు వందుకతిని మనం పోతాం అన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లు తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీ నుండి బయటపడలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పై ఆరువేలకు పైగా దేవాలయాలు ఉంటే అందులో నాలుగోవంతు దేవుళ్ల నిత్యపూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులు స్వాహా చేయడమే కాదు, వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల నుంచి విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్త నిధుల కోసం నిరాటంకంగా తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈముఠాలు అప్పుడప్పుడు పట్టుబడుతున్నా నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకుంటున్నారే తప్ప పునరావృతంకాకుండా కట్టుదిట్టం చేయలేకపోవడం దురదృష్టకరం. రెవెన్యూశాఖలో చట్టాలు, సవరణలు, మార్పులు జరిగే కొద్దీ దేవుళ్ల ఆస్తులు తరిగిపోతున్నాయనే ఆరోపణలు తోసిపుచ్చలేం. ఇప్పటికీ దేవాలయ భూములెన్ని? భవనాలు ఎన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి?వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర వివరాలు దేవాదాయ శాఖ వద్ద స్పష్టంగా లేవని చెప్పొచ్చు. కొన్ని తెలిసినా రకరకాల కారణాలతో నోరువిప్పరు. గతంలో ఈ భూములకు ఎంతో పకడ్బందీగా రికార్డులు నిర్వహించేవారు. ఖర్చులు ఇతర వివరాలన్నీ నమోదు చేయడమేకాక జమాబంధి రూపంలో తనిఖీలు కూడా నిర్వహించేవారు. దేవాలయాల భూములకు సంబంధించి నిజాం కాలంలో ఒక నిర్దిష్టమైన పద్ధతిలో పర్యవేక్షణ, పరిశీలన ఉండేది. దేవుని సొమ్మును ఏమాత్రం భోంచేసినట్లురుజువైతే శిక్షలు తీవ్రంగా ఉండేవి. అప్పటివరకు అమలులో ఉన్నమద్రాసు యాక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం కూడా కొనసాగించారు. 1966లో 17/66 చట్టంద్వారాతెలంగాణ, ఆంధ్ర శాఖలను కలిపివేశారు. అప్పటివరకు అంతోఇంతో రికార్డులు ఉండేవి. రానురాను భూములు అన్యాక్రాంతం కావడం పెరిగిపోవడం దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టాను సారంగా దేవుళ్ల భూములను కేటాయించడంతో పరిస్థితి అదుపు తప్పింది. హైదరాబాద్ నడిబొడ్డులో అత్యంత విలువైన దాదాపు 540 ఎకరాలకుపైగా భూమిని తొంభైతొమ్మిది సంవత్సరాలకు నామమాత్రపులీజుతో ఒక కంపెనీకిఅప్పగించారు. అయితే ఆ లీజు ఒప్పందాలను ఉల్లంఘిస్తూ ఆ కంపెనీ ఏకంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించడంతో స్థానిక ప్రజలు ఎండోమెంట్‌శాఖదృష్టికి తీసుకురావడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుప్రీం కోర్టు వరకు నడిచిన ఈ కేసులో చివరకు ఆభూమి దేవాదాయ శాఖ పరమైంది. ఇప్పుడు ఆ భూమిపై కొందరు పెద్దలు కన్ను వేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడా అక్కడా అని కాదు తెలుగు రాష్ట్రాల్లో దేవాదాయకు చెందిన వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమైనట్లు చెప్తున్నారు. ఇక భక్తులు సమర్పించే నగదు, కానుకలు కొన్నిచోట్లపక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశాలు కూడా ఇచ్చింది. మొన్నమళ్లీ టిటిడి పాలకమండలి సభ్యుడు కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు చేస్తూ లిఖిత పూర్వకంగా ఏకంగా పోలీసుల ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశాడు. పాలకమండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయినప్పటి నుండి ఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని దేవుళ్ల సొమ్మును స్వాహా చేసే పెద్దలు ఎందరోఉన్నారు. మరికొందరు తమ వ్యాపారాలను విస్తరించుకునేందుకు ఈపదవులను ఉపయోగించుకున్నారనే ఆరోపణలను కూడా కొట్టివేయలేం. ఇప్పటికైనా పాలకులు శ్రద్ధ తీసుకొని దేవాలయ ఆస్తులను కాపాడే విషయంలోమాటల్లో కాకుండా చేతల్లో చూపితే దేవుళ్లకు ఎంతో సేవ చేసినవారవుతారు. ఇందులో నిర్లక్ష్యంచేసి ఇదే పరిస్థితి కొన సాగేందుకు అవకాశం ఇస్తే తాముభక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడంలేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితిఎటువైపుదారి తీస్తుందో పాలకులు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

బుద్ధిహీనులూ, మృతులూ మాత్రమే తమ అభిప్రాయాలను మార్చుకోకుండా ఉంటారు.



లోవెల్

# యువ నాయకత్వం దారెటు?

**పేద, మధ్యతరగతి ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందేటట్లు చూడాలి. అదేవిధంగా తాత్కాలిక ఉపశమనం కలిగించే పథకాల స్థానంలో ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే పథకాలు ప్రభుత్వాలు అమలు చేయాలి. పేదరికం, నిరుద్యోగంపై రాజకీయం చేయకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు, నిరుద్యోగులకు అండగా నిలబడవలసిన గురుతర బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై ఉందనేది కూడా నిర్వివాద అంశం. ఈ పరిణామాలన్నీ యువనాయకత్వంతో సులభంగా సాధ్యమోతాయని కచ్చితంగా చెప్పవచ్చు. కనుక ఉభయ రాష్ట్రాలలోని యువనాయకత్వం శాశ్వతమైన ప్రజాఉపయోగకర పనులు చేసి ప్రజలలో, చరిత్రలో శాశ్వతమగా స్థానం సంపాదిస్తారా? లేక అధికారమే పరమావధిగా రాజకీయాలు చేసి సగటు రాజకీయ నాయకునిగా మిగిలిపోతారా? అనేది రాజకీయాలలో వారి నడవడికే తేటతెల్లం చేస్తుంది.**

కైలసాని శివప్రసాద్

దేశానికి యువతే వెన్నుముక. దేశ దశ దిశ నిర్దేశించేది యువతే అనడంలో ఎటువంటి సందేహం లేదు.

అంతటి శక్తివంతమైన యువనాయకత్వం దేశానికైనా, ఏ రాష్ట్రానికైనా లభిస్తే ఆ దేశం లేదా రాష్ట్రం అన్నిరంగాలలో ముందుకు దూసుకెళ్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలో బలీయమైన యువ నాయ కత్వం ఉంది. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, బిజెపి తెలంగాణా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రస్తుత కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావు, మాజీ మంత్రి తన్నీరు హరీష రావు, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్. షర్మిళలు ఉభయ రాష్ట్రాల దశ దిశ నిర్దేశించే యువ నాయకులలోముఖ్యులు. వయస్సురీత్యా యాభైకి అటు,ఇటు ఉన్నా వీరంతా రాజకీయాలలో యువకులే అనడంలో ఎటువంటి మీమాంసలేదు. వీరందరూ ఏ మార్గాలలో రాజకీయాలలోకి ప్రవేశించినా వారంతా ప్రతిభావంతులే అని ఇప్పటికే రుజువు చేసుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచి తమ రాష్ట్రాల ప్రాభవాన్ని దేశానికి, ప్రపంచానికిచాటి చెప్పే శక్తి, బాధ్యత వీరికి ఉంది. కానీ కొందరు నాయకులు తమ బాధ్యతలు విస్మరించి అటు వైపు అడుగులు వేయడం లేదు అనే చెప్పాలి. మలినమైన రాజకీయాలలో వీరుకూడా కూరుకుపోయి కేవలం రాజకీయ ఎత్తుగడలకు, రాజకీయ విమర్శలకు, రాజకీయ ఎదుగుదలకు తమ జీవితాలను అంకితం చేసుకుంటూ తమకు దక్కిన బృహత్తర అవకాశాన్ని దుర్వినియోగ పరచుకుంటూ ఉన్నట్లు పలు సందర్భాలు రుజువు చేస్తున్నాయి. రాజకీయాలలోకి ప్రవేశించి అనేక మంది దశాబ్దాల తరబడి ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తూ ఉంటారు. వారిలో అధిక భాగం విలువైన సమయాన్ని కోల్పోయి ఆర్థికంగా బలహీనులైపోతుంటారు. కానీ ప్రజలకు, ప్రభుత్వాలకు నాయకత్వం వహించే సదావకాశం అందరికీ లభించదు. కొందరికే లభిస్తుంది. ఆ అవకాశం ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ఈ యువ నాయకులకు లభించింది. విలువలు లేని రాజకీయాలు చేస్తూ స్వీయ ప్రయోజనాలకు పాటుపడుతూ అందరి రాజకీయ నాయకుల మాదిరి మిగిలిపోతారా? లేక వాస్తవాలుగ్రహించి దీర్ఘకాలిక, శాశ్వత ప్రజాప్రయోజనమైన పనులు చేస్తూ చరిత్రలో నిలిచిపోతారా? అనేది కచ్చితంగా వీరిచేతిలోనే

అధికారం అనేది ఎవ్వరికీ శాశ్వతంకాదు. ఈరోజు అధికారంలో ఉన్నవారు రేపు ప్రతిపక్షంలోకి రావచ్చు. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నవారు రేపు అధికారంలోకి రావచ్చు. అదేవిధంగా గెలుపు, ఓటములు కూడా రాజకీయాలలో సర్వసాధారణమైన విషయం. ఇటువంటి విషయాలను గ్రహించి అధికారంలో ఉన్నవారు ప్రతి పక్షంలో ఉన్నవారు తాము వేసే ప్రతి అడుగు ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకునే వేయాలి. కానీ గత కొద్దికాలంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అటువంటి పరిస్థితే కానరావడం లేదు. అధికారంలో ఉన్న పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసేందుకు, ప్రజలలో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు



ప్రతిపక్ష పార్టీలు అనేక వక్రమార్గాలు అనుసరిస్తూ సత్య దూరమైన ఆరోపణలు చేస్తున్నాయి. ఈ పద్ధతి ఏమాత్రం ప్రజామోదం కాదు. ప్రభుత్వాలు చేసే తప్పులను ఎత్తి చూపే బాధ్యత కచ్చితంగా ప్రతిపక్ష పార్టీలపై ఉంది. కానీ రాష్ట్ర, ప్రజా అభివృద్ధి పనులను అడ్డుకునే చర్యలకు పాల్పడడం మాత్రం దుర్మార్గం. అధికారం అనుభవిస్తున్న వారు కూడా ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కేందుకు అధికారం ఉపయోగించి వ్యవస్థల ద్వారా ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే వార్తలు ఉభయ రాష్ట్రాలలోని ప్రజలలో బలంగా వ్యాపించి ఉన్నాయి. ఇందులో ఏపార్టీకి మినహాయింపు లేదని కూడా ప్రజలు అనుకుంటూ ఉండడం గమనార్హం. ఈ విధంగా కలుషితమైన రాజకీయాలను ప్రక్షాళన చేస్తారనే ఉద్దేశ్యంతోనే రాజకీయాలలోకి రమ్మని అనేక సంవత్సరాలుగా ప్రజాస్వామ్యవాదులు యువతను కోరుతున్నారు. ప్రస్తుత రాజకీయాలలో కుల,ధన, దౌర్జన్యాల ప్రభావం అధికమైపోయింది. అదేవిధంగా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, నైతిక విలువలు, ప్రజాస్వామ్య విలువలు కాలరాస్తూ అన్నిపార్టీలు ప్రస్తుతం రాజకీయాలు చేస్తున్నాయి. ప్రస్తుత రాజకీయాలతో విడదీయరాని అనుబంధాన్ని ఏర్పరచుకున్న కుల,ధన,దౌర్జన్యాల ప్రభావాన్ని శాశ్వతంగా రూపుమాపి అప్రజాస్వామిక పద్ధతులకు చరమగీతం పాడించే శక్తి ఉభయ రాష్ట్రాలలోని ఈ యువ నాయకత్వానికి ఉందనేది నిర్వివాద అంశం. దశాబ్దాలుగా పేదరికం, నిరుద్యోగ సమస్యలు ఉభయరాష్ట్రాలను ఎక్కువగా పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలు. అవే పేదరికం, నిరుద్యోగం ఉభయ రాష్ట్రాలతోపాటూ యావత్తు దేశంలో గణాంకాల పరంగా మాత్రం గణనీయంగా తగ్గడం ఆశ్చర్యకరం. కానీ క్షేత్ర స్థాయిలోమాత్రం పేదరికం, నిరుద్యోగం ప్రభుత్వాల గణాంకాలకు భిన్నంగా,అత్యధికంగా ఉండడం గమనార్హం. ఉభయ రాష్ట్రాలలో ఉన్న కుటుంబాల సంఖ్య, రేషన్‌కార్డుల సంఖ్యే పేదరికం అత్యధికంగా ఉందనేదానికి ఉదాహరణ. అదే విధంగా ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల కొరకు ప్రజలు ఎదురుచూడడాన్ని కూడా పేదరికం ఎక్కువగా ఉందనడానికి మరొక ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రభుత్వ సంస్థలలోనైనా, ప్రైవేటు సంస్థలలోనైనా ఖాళీగా ఉన్న ఒకొక్క ఉద్యోగానికి వేలాదిగా నిరుద్యోగుల నుండి దరఖాస్తులు వస్తున్నాయి. అటెండర్, పోస్టుమెన్ లాంటి చిన్న స్థాయి ఉద్యోగాలకు కూడా పోస్టుగ్రాడ్యుయేషన్, బి.టెక్‌లాంటి ఉన్నత విద్యాభ్యాసం చేసినవారు వేలాదిగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇటువంటి పరిణామాలు నిరుద్యోగం అధికంగా ఉందనే దానికి ఉదాహరణలు కాదా? నిరుద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యంకాదు. ప్రజలను, నిరుద్యోగులను మభ్యపెట్టకుండా వాస్తవాలువెల్లడించి వారిని చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వ పెద్దలదే. అదేసమయంలో ప్రభుత్వ సంస్థలలో ఉన్న ఖాళీలను నిర్ణీత సమయంలో భర్తీచేయడంతో పాటూ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పేద, మధ్యతరగతి ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందేటట్లు చూడాలి. అదేవిధంగా తాత్కాలిక ఉపశమనం కలిగించే పథకాల స్థానంలో ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే పథకాలు ప్రభుత్వాలు అమలు చేయాలి. పేదరికం, నిరుద్యోగం పై రాజకీయం చేయకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు, నిరుద్యోగులకు అండగా నిలబడవలసిన గురుతర బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై ఉందనేది కూడా నిర్వివాద అంశం. ఈ పరిణామాలన్నీ యువనాయకత్వంతో సులభంగా సాధ్యమోతాయని కచ్చితంగా చెప్పవచ్చు. కనుక ఉభయ రాష్ట్రాలలోని యువనాయకత్వం శాశ్వతమైన ప్రజాఉపయోగకర పనులు చేసి ప్రజలలో, చరిత్రలో శాశ్వతమగా స్థానం సంపాదిస్తారా? లేక అధికారమే పరమావధిగా రాజకీయాలు చేసి సగటు రాజకీయ నాయకునిగా మిగిలిపోతారా? అనేది రాజకీయాలలో వారి నడవడికే తేటతెల్లం చేస్తుంది. ●

# విశ్వశాంతి వృక్షం నీడన మానవాళి సేదతీరాలి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

డిజిటల్ యుగంలో భూమి ఓ కుగ్రామం అయింది. దేశ సరిహద్దులు రేఖలుగానే మిగిలిపోయాయి. దేశ యువత ప్రపంచ దేశాలకు విస్తరిస్తున్నారు. వసుధైక కుటుంబ భావనలు వ్యాప్తి చెందుతున్నాయి. భాష, యాస, కుల, మత, వర్ణ, వర్గ, జాతి లాంటి విభేదాలు మరిచి ప్రపంచమే ఒక కుటుంబం వలె పరిణామం చెందుతున్నది. కుల మతాంతర వివాహాలతో పాటు విదేశీ జంటల వివాహాలు పెరుగుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలు ఐక్యత చాటుతున్నారు. విశ్వశాంతి వృక్షాల నీడన మానవాళి ప్రశాంత జీవనాలు గడుపుతున్నారు. ఈ విషయాలను గుర్తించిన ఐరాస 1994 ఏడాదిని అంతర్జాత కుటుంబాల సంవత్సరం"గా ప్రకటించింది. దీనితో పాటు 1997లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం జనవరి 01 రోజును శాంతి కోసం ఒక రోజు (ఏ డే ఆఫ్ పీస్)" అనే నినాదం తీసుకోవాలని సూచించింది. యుద్ధాలు, మానవ ప్రేరేపిత సంక్షోభాలు, విపత్తులు లేని ప్రపంచ నిర్మాణం కావాలని ఐరాస పేర్కొంటున్నది. 2001 నుండి ప్రతి యేటా జనవరి 1 రోజును ప్రపంచ కుటుంబ దినం లేదా గ్లోబల్ ఫామిలీ డే"గా పాటించాలని ఐరాస సూచించడం జరిగింది. ప్రపంచ కుటుంబ దినం2025 వేదికగా కుటుంబాలు, పౌర సమాజం, శాంతి అంశాల మధ్య సంబంధాలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా కుటుంబాల ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు ప్రపంచ శాంతి విలువను ప్రచారం చేయడం జరుగు




తుంది. 15 మే రోజున అంతర్జాతీయ కుటుంబాల దినం" కూడా పాటించడం జరుగుతున్నది. భవిష్యత్తు తరాల్లో విశ్వ కుటుంబ భావనలు మొలకెత్తే విధంగా 01 జనవరి రోజున ప్రపంచ కుటుంబ దినం వేదికగా సెమినార్లు, వెబినార్లు, కార్యశాలలు, శాంతి స్థాపన చర్చలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, అమానవీయ పోకడలను గుర్తించి అంతర్జాల వేదికగా శాంతియుత వాతావరణాన్ని కల్పించటానికి అవసరమైన చర్యలను నేటి యువత, శాంతి స్థాపన సంస్థలు, పౌర సమాజం సూచించడం జరగాలి. మానవాళి ఐక్యతతో శాంతియుత సహజీవనం గడపడం అత్యవసరమని నమ్మాలి. కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని వెచ్చిస్తూ, శాంతియుత కుటుంబాలకు సంబంధించిన సినిమాలను వీక్షించడం, శాంతి స్థాపనకు కృషి చేయడం, కుటుంబాలు తమ లక్ష్యాలను నిర్ణయించుకోవడం లాంటి అంశాలను విస్తృతంగా వివరించాలి. కుటుంబం మన రక్తం కన్న మిన్న అంటూ నినదించాలి. కుటుంబంతో నాణ్యమైన సమయం గడపని వారు నిజమైన మానవులే కాదు" అని ప్రచారం చేద్దాం. కుటుంబానికి విలువను ఇచ్చే సమాజం వసుధైక కుటుంబ భావనలకు కట్టుబడి ఉంటుంది. ప్రపంచ మానవులందరూ ఒకే కుటుంబ సభ్యులు అని నమ్మాలి. శాంతి, ఐక్యతే మానవాళి నిత్య మంత్రం కావాలి. ●

# ప్రజావాక్కు



## ప్రచార ఆర్భాటాలు తగ్గించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్దపెద్దనగరాల్లో, జన సమూహాలు ఉన్న కూడలిల వద్ద సోషల్ మీడియాలో చెడును ప్రచారం చేయవద్దు అంటూ మహాత్మా గాంధీ మనకు ఇచ్చిన చూడకు, చెడు మాట్లాడకు, చెడు వినకు కాన్సెప్ట్ సోషల్ మీడియాకు కనెక్ట్ చేస్తూ అడ్వర్టైజ్మెంట్‌గా హోర్డింగులు పెట్టడంచాలా సంతోషదాయకం. అదే స్ఫూర్తితో సినిమా మాటల రచయితలు, పాటల రచయితలు సమాజానికి హితంకలిగించే వ్రాతలు వ్రాయాలని వాటిని సినిమాలుగా నిర్మించాలని కోరుకుంటున్నాము. పుష్ప వన్ గురించే అప్పట్లో పద్మశ్రీ గరికపాటి నరసింహారావు గారు తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు సమాజంపై అది ఎటువంటి ప్రభావాన్ని చూపుతుందో చెప్పారు. అతి ప్రచార ఆర్భాటాలు తగ్గించాలని, వాటిపై చర్యలు తీసుకోవాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## తెలుగు భాషకు తగ్గుతున్న ఆదరణ

తెలుగురాష్ట్రాలలో తెలుగు భాషకు ఆదరణ కరువౌతోందన్న పలు అధ్యయనాలు భాషాభిమానులకు తీవ్రమైన మనోవేదన మిగులుస్తున్నాయి. ఆంగ్లమాధ్యమంలో విద్యా బోధనచేయడం, ఇంటర్మీడియట్ నుండిఎక్కువ మార్కుల కోసంజర్మనీ, ఫ్రెంచ్, సంస్కృతంవంటి సబ్జెక్టులను ఎంచుకోవడం వలన విద్యాసంస్థల్లో సైతం తెలుగు అనాదరణకు గురవుతోంది. పిల్లల మనోవికాసానికి తోడ్పడేలా కనీసం ప్రాథమికవిద్యవరకు తెలుగులోనే బోధన ఉండాలని, తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ప్రోత్సాహకంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో 5రిజర్వేషన్ కల్పించాలని ఎన్నేళ్లగానో తెలుగు భాషాభిమానులు చేస్తున్న డిమాండ్లు ఇప్పటికీ నెరవేరకపోవడం నిజంగా బాధాకరం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## కాలం అనుకూలం

కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అలా చేసుకున్న వారికే అది అనుకూలిస్తుంది. కాలాన్ని వృధా చేస్తే చివరికి వ్యధ మిగులుతుంది. కాలంవిలువైనది నిత్య నూతనమైనది. కాలంతోపాటు మనమూ మన జీవన విధానం మారాలి. మార్పు దిశగా అడుగులు వేయాలి. కలిసిరాని కాలాన్ని కనబడని తలరాతను తలకుని కాలం వృధా చేయకుండా. కృషితోకష్టంతో కాలాన్నిశాసించేస్థాయికి ఎదగాలి.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## మారుతున్న తీరుతెన్నులు

ఈ మధ్యకాలంలో వివాహాల తీరుతెన్నులు మరీవింతగా మారుతున్నాయి. తల్లితండ్రులు కూడా కనీస అవగాహన లేకుండా అబ్బాయిల ప్రవర్తన గురించి ప్రస్తావనే లేకుండా సాలరీ మీదే పూర్తి దృష్టిపెడుతూ, వివాహానంతరం భయంకరమైన సంఘటనలు ఎదుర్కొంటున్నారు. అదే పరిస్థితి అబ్బాయిల్లో కూడా ఉంది. ప్రేమపేరుతో ముందుచూపు లేక ఇరువర్గాలు అన్యోన్య దాంపత్యానికి దూరమై న్యాయస్థానాలను ఆశ్రయించి ధనం వృథాగా వెచ్చిస్తున్నారు. ఆస్తి కన్న వ్యక్తిత్వం, బాధ్యత, అందం కన్న అవగాహన, హోదా కన్నమానవత్వం, బతుకును ఓర్పుతో నడపగలవని తెలిసినా, ఎదుటివారిని అనుకరిస్తున్నారు.

-బొల్లోజు మేఘనాథామ్, విశాఖపట్నం

## కేసుల పురోగతి ఎక్కడ?

రాష్ట్రంలో 2021లో తిరుపతి పార్లమెంటు స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో భారీ అవకతవకలు చోటు చేసుకోవడం, ఆపై ఫిర్యాదులు రావడంతో ఎన్నికల సంఘం వారు విచారణ జరిపించి బాధ్యులపై కేసులు నమోదు చేయించారు. అయితే సంవత్సరాలు గడుస్తున్నా ఆ కేసులు విచారణకు నోచుకోవడం లేదు. అలాగే గత మేనెలలో జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా జరిగిన అక్రమాలు, అరాచకాలపై ఎన్నికల సంఘం వారు కేసులు నమోదు చేశారు. అవి కూడా నెలలు గడుస్తున్నా విచారణకు నోచుకోవడం లేదు. ఇక కేసులు నమోదు చేయటం వలన ఒరిగిందేమిటి? ఈ జాప్యానికి బాధ్యులెవరు? ఇలా ప్రతి ఒక్కరూ బాధ్యతారహితంగా విధులు నిర్వహిస్తుంటే మన ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోంది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## అప్రమత్తంగా ఉండాలి

యువత డిసెంబర్ 31రాత్రి సంబరాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 2024లో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 2025 నూతన సంవత్సరంలోకి కొత్త ఆశలతో అడుగు పెట్టాలని యువత ఆశిస్తూ నూతన ఉత్సాహంతో సంబరాలు చేసుకుంటారు. సంబరాల సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలి. అక్కడక్కడ మద్యం మత్తులో ఘర్షణలు పడే అవకాశాలు ఉంటాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని యువత బాధ్యతగా శాంతియుతంగా సంబరాలు చేసుకోవాలి. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తూ ప్రజలు ప్రశాంతంగా వేడుకలు జరుపుకునేలా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భవిష్యత్తు సంప్రదాయేతర శక్తిదే!

డి జె మోహన రావు

మనం నివసించే ఈ నేల మీద శక్తిని కేవలం రెండే రెండు మార్గాల ద్వారా పొందగలం. అందులో ఒకటి పరిమితంగా లభించి వాడిన కొద్దీ తరిగేపోయే శిలాజ ఇంధనాలయిన బొగ్గు, పెట్రోలు లాంటి సంప్రదాయ ఇంధన వనరులు. రెండోది అపరిమితంగా ప్రకృతిలో ఎల్లప్పుడూ లభించే జల శక్తి, ఉష్ణ శక్తి, పవన శక్తి, సముద్రపు అలల నుండి పొందే శక్తిలాంటి సంప్రదాయేతర ఇంధన వనరులు. ఇంధన వినియోగం పెరుగుతున్న కొద్దీ, జనాభా రోజురోజుకూ బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. గ్యాస్, చమురు ధరలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నందున భవిష్యత్తు కోసం ఇంధన సరఫరాను సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఉంది. కాబట్టి మనం సంప్రదాయేతర ఇంధన వనరులను మరింత ఎక్కువగా ఉపయోగించాలి. ప్రస్తుత పరిస్థితులలో ఇలాంటి మార్గాల వైపు మరలడమే మన ముందున్న ఏకైక మార్గం. ఇవి కాలుష్య రహితమైనవి. భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇంధన వినియోగదారని స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ 2024 నివేదిక తెలియజేసింది. దీనికి కారణం పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, రవాణా అవనాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెరుగుతున్న ఆదాయంతో మెరుగైన జీవన ప్రమాణాలు మొదలైనవి. ఆధునిక శక్తికి పెరిగిన ప్రాప్యతతో పాటు ప్రైవేట్ వినియోగం పెరగడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన ఆర్థిక వృద్ధి కారణంగా దేశ ఇంధన వినియోగం నిరంతరం పెరుగుతోంది. 2024లో మొత్తం 120 దేశాలలో మనదేశం 63వ స్థానంలో ఉంది. గత ఏడాది 67వ స్థానంలో ఉండేది. ఇది మునుపటి స్థానం నుండి మెరుగుదలను సూచిస్తుంది. దేశంలో మొత్తం స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంలో పునరుత్పాదక వాటా 43.12గా ఉంది. పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో మనదేశం ప్రపంచవ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకారం మన దేశంలో మొత్తం పునరుత్పాదక శక్తి స్థాపిత సామర్థ్యం కేవలం ఈ ఒక్క ఏడాదిలోనే 24.2 గిగావాట్లు (13.5 ) పెరిగింది. ఇది 2023 అక్టోబర్లో 178.98 గిగావాట్ల నుండి 2024 అక్టోబర్లో203.18 గిగావాట్లకు చేరుకుంది. అదనంగా అణుశక్తిని కలుపుకుంటే మొత్తం శిలాజేతర ఇంధన సామర్థం 2023 లో 186.46 గిగావాట్ల నుండి 2024 లో 211.36 గిగావాట్లకు పెరిగింది. ఇది దేశంమొత్తం స్థాపిత సామర్థ్యంలో 46.3 శాతానికి పైగా ఉంది. పునరుత్పాదక ఇంధన వనరులలో 92.12 గిగావాట్ల సామర్థ్యంతో సౌరశక్తి అగ్రగామిగా ఉంది. 47.72 గిగావాట్ల సామర్థ్యంతో పవనశక్తి మరొక ప్రధాన సహకారి. జలవిద్యుత్ కూడా కీలకమైన మూలం. పెద్ద హైడ్రో ప్రాజెక్టులు 46.93 గిగావాట్లు, చిన్న జలవిద్యుత్ 5.07 గిగావాట్లని ఉత్పత్తి చేశాయి. బయోమాస్, బయోగ్యాస్ ఎనర్జీతో సహ బయోపవర్ పునరుత్పాదక ఇంధన మిశ్రమానికి మరో 11.32 గిగావాట్లను జోడిస్తుంది. ఈ ఏడాది నవంబర్ 13వ తేదీ నాటికి 29.98 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన



సామర్థ్యంతో రాజస్థాన్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానంలో 29.52 గిగావాట్ల సామర్థ్యం కలిగిన గుజరాత్ సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టులపై దృష్టి సారించింది. తమిళనాడు 23.70 గిగావాట్లతో మూడవ స్థానంలోఉంది. 22.37 గిగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన విద్యుత్ మిశ్రమ సహకారంతో కర్ణాటక నాలుగో స్థానంలో నిలిచింది. భారతదేశపు అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ భడ్లా సోలార్ పార్క్ జోధ్‌పూర్ (రాజస్థాన్)లో 56.6 చ.కి.మీ విస్తీర్ణంలో ఉంది. వ్యవసాయ వ్యర్థాలు, ఇతర సేంద్రీయ పదార్థాల నుండి విద్యుదుత్పత్తి చేయడానికి ఈ బయోఎనర్జీ ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి. ఈ పునరుత్పాదక వనరులు సంప్రదాయ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దేశానికి సహాయ పడుతున్నాయి. ఈ అద్భుతమైన వృద్ధి 2030 నాటికి శిలాజేతర వనరుల నుండి 500 గిగావాట్ సాధించాలనే దేశం ప్రతిష్టాత్మకమైన పునరుత్పాదక ఇంధన లక్ష్యానికి అనుగుణంగా ఉంది. తెలంగాణలో 100 మెగావాట్ల సామర్థ్యంతో 500 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, స్థూల పరిశ్రమలు, వ్యవసాయ నివాస భూముల కోసం సోలార్‌ను కూడా ప్రారంభిస్తోంది. రాబోయే ఐదేళ్లలో ప్రస్తుత ఉత్పత్తికి 3 గిగావాట్ క్లీన్ ఎనర్జీని జోడించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్ క్రమంగా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా మారుతోంది. వచ్చే ఐదేళ్లలో కనీసం 5000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తిని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణపరంగా స్థిరమైనపద్ధతిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి యుటిలిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సోలార్ పార్కులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం యోచిస్తోంది. గ్లాస్గోలో జరిగిన కాప్ 26 సదస్సులో పేర్కొన్న ఐదు అంశాలను చేర్చి పారిస్ ఒప్పందం కింద దాని మెరుగైన జాతీయంగా నిర్ణయించిన విరాళాలు (ఎన్డిసి)లో వాతావరణ మార్పులను పరిష్కరించడంలో భారతదేశం యొక్క నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ఆగస్టు 2022 లో యుఎన్‌ఎఫ్సిసిసి (యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్)కు సమర్పించిన నవీకరించబడిన ఎన్డిసిలో భాగంగా భారతదేశం తన ఉద్గారాల తీవ్రతను 2030 నాటికి (2005 స్థాయిలతో పోలిస్తే) 45 తగ్గించడానికి, 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుండి సంచిత విద్యుత్ శక్తి సామర్థ్యాన్ని 50 సాధించడానికి లైఫ్ (పర్యావరణం కోసం జీవనశైలి) ద్వారా స్థిరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. 2022 నవంబరులో యుఎన్‌ఎఫ్సిసికి సమర్పించిన దీర్ఘకాలిక తక్కువ కార్బన్ డెవలప్మెంట్ స్ట్రాటజీ మద్దతుతో 2070 నాటికి నికరసున్నా ఉద్గారాలను చేరుకోవాలనే భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యానికి కూడా ఈ లక్ష్యాలు దోహదం చేస్తాయి. విద్యుత్ వాడకాన్ని తగ్గించుకుంటే మనం పొదుపు చేసినట్లే. దీనికి గాను గృహాలలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలి. ఎల్ఇడి బల్బులను వాడాలి. ఫ్యాన్లను అవసరం లేనప్పుడు ఆపివేయాలి. ఎయిర్ కండిషన్ వాడకాన్ని తగ్గించాలి. వేడి నీరు కోసం సోలార్ హీటర్లను అమర్చుకోవాలి. ఇండ్లు, ఆఫీసులలో ఆధునిక వైరింగ్ చేయించుకోవాలి. వ్యవసాయంలో సోలార్ పంపులను వినియోగించాలి. సమర్థవంతమైన ఇంధన వినియోగం, శక్తి వృధాను తగ్గించడానికి స్థిరమైన పద్ధతులను అవలంబించే ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కలిగించాలి. ప్రతీ ఒక్కరూ విద్యుచ్ఛక్తిని ఆదా చేసినప్పుడు మాత్రమే భవిష్యత్ తరానికి వెలుగునిచ్చే వారవుతాం. ●

# విజయవాడ వార్త



## తెల్లవారుజామునే పింఛన్లు పంపిణీ



**విజయవాడ కార్పొరేషన్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు 12వ డివిజన్‌లో టిపిఓ వసీం బేగ్ సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఉదయం 5.30 నుండే అయ్యప్పనగర్‌లో ఇంటింటికి తిరిగి పెన్షన్లను పంపిణీ చేయగా, పెన్షన్లను అందుకున్న పెన్షనర్లు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వైద్యశాలలో వసతులు పెంచండి : కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కార్పొరేషన్‌కు చెందిన వైద్యశాలల్లో మరిన్ని వసతులను పెంచమని కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం ఆయన ముత్యాలంపాడు, జింఖాన, హనుమాన్‌పేటలలో ఉన్న కార్పొరేషన్‌కు చెందిన వైద్యశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం పర్యటించిన ప్రదేశాలలోనే కాకుండా, నగర పరిధిలో ఉన్న అన్ని వైద్యశాలల్లో ఎటువంటి మరమ్మత్తు ఉన్నా వెంటనే వాటిని బాగు చేయాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలన్నాడు. ఈ పర్యటనలో ఇంఛార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్పౌస్ కేటగిరి పెన్షన్ విధానం వితంతు మహిళల జీవితాల్లో వెలుగు

### - ఏపిస్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ వెల్లడి

**ఎ కొండూరు, డిశంబరు 31, ప్రభాతవార్త :** ఏపిస్టేట్ సిఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పేద లబ్ధిదారులకు అందిస్తున్న సామాజిక భద్రత పింఛన్ల మంజూరులో స్పౌస్ కేటగిరి కింద కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి భర్త చనిపోయిన భార్యకు మరుసటి నెలలోనే పింఛన్ అందించే నూతన వరవడిని ప్రవేశపెట్టి వితంతు మహిళల కళ్లల్లో ఆనందాన్ని నింపారని ఎపి స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ అన్నారు. తిరువూరు నియోజకవర్గంలోని ఎ కొండూరు మండలం వల్లంపట్ల గ్రామంలో ఈ పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులకు అందించే పింఛన్ కొన్ని కారణాలతో అందుకోలేని పక్షంలో దాన్ని అందించకపోవడం



దారుణమని ప్రస్తుత సిఎం చంద్రబాబు రూ.4వేలకు పెంచి అనివార్య కారణాల వల్ల మొదటి నెలల తీసుకోకపోతే 3 నెలలకొకసారి పింఛన్ అందించే విధానాన్ని ప్రవేశపెట్టి ఆర్థిక భరోసా కల్పించిన మానవత్వాన్ని మేల్కొల్పిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. అలాగే స్వయంగా చంద్రబాబు లబ్ధిదారుల వద్దకు నేరుగా వెళ్లి పర్విన్ పంపిణీ చేయడం దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని మానవసేవ సిఎం చంద్రబాబు చేస్తున్నారని, మానవసేవే మాధవసేవకు ప్రతిరూపమని చంద్రన్న అని దేవదత్ అన్నారు. ఈ కార్యక్రమాలు పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో ఉద్యోగుల హైరానా

**ఎ కొండూరు, డిశంబరు 31, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు అందించే సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులకు నగదు పంపిణీ సమయంలో ఉద్యోగుల వద్ద బయోమెట్రిక్ డివైజ్‌లు లేకపోవడం ఐరిష్ ఆధార్ వెరిఫికేషన్ ద్వారా గుర్తించి ఈ పెన్షన్ల పంపిణీ వల్ల అటు ఉద్యోగులు ఇటు లబ్ధిదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎ కొండూరు మండలంలో 14 గ్రామ సచివాలయాలు ఉండగా ఆయా సచివాలయాల్లో బయోమెట్రిక్ డివైజ్‌లు కొన్ని పనిచేస్తుండగా కొన్ని పూర్తిగా రిపేర్లకు వచ్చి మూలన పడేశారు. ఈ మండలంలో సుమారు 7300 మంది లబ్ధిదారులకు సుమారు రూ.3కోట్ల పై చిలుకు నగదు పంపిణీ చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఈ బయోమెట్రిక్ డివైజ్ సిస్టమ్ వల్ల లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం ఇబ్బందులు తలెత్తకుండా వాలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేసేవారు. కాని నేటి ఉద్యోగులు తెల్లవారుజామునే మంచు చలిలో కూడా లబ్ధిదారుల ఇళ్లకు ఎన్నో వ్యయ ప్రయాసలోర్చి పంపిణీ చేయటానికి వచ్చినా కొన్ని సందర్భాల్లో బయోమెట్రిక్ డివైజ్‌లు లేక ఆధార్ వెరిఫికేషన్ ఐరిష్‌ల ద్వారా పంపిణీలో కొంత జాప్యంతో ఉద్యోగులు హైరాన పడుతున్నారు. ఇంకనైనా వెంటనే బయోమెట్రిక్ డివైజ్‌లను వెంటనే అందచేసి ఉద్యోగుల లబ్ధిదారుల వెతలు తీర్చాలని మండల ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జనవరి 4వ తేదీన మండల పరిషత్ సమావేశం

**కంచికచర్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త:** మండల పరిషత్ సమావేశాన్ని జనవరి 4వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి.యం విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపీ షేక్ మాలిక్ బషీర్ అధ్యక్షతన నిర్వహిస్తారని ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు అన్ని గ్రామాల సర్పంచులు హాజరు కావాలన్నారు. అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన నివేదికలతో సమావేశానికి విధిగా హాజరు కావాలని లేని పక్షంలో జిల్లా ఉన్నతాధికరుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

## లారీని ఢీకొన్న స్కూల్ వ్యాను



**వీరులపాడు డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ఎదురు ఎదురుగా వస్తున్న స్కూలు వ్యాను లారీని ఢీకొన్న ఘటన వీరులపాడు మండల పరిధిలోని జుజ్జూరు గ్రామ శివారులో మంగళవారం జరిగినది. సేకరించిన సమాచారం మేరకు నారాయణ స్కూల్ బ్యాగ్ ఎదురుగా వస్తున్న లారీని వేగంగా ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న విద్యార్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదం స్కూలు వ్యాన్ డ్రైవర్ అతివేగమే కారణమని స్థానికులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం వాటిల్ల లేదు. అయితే పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు వాపోతున్నారు. వ్యాను ముందు భాగం బాగా నుజ్జునుజ్జు అయినది. సంఘటన తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బొకేలు తీసుకురావద్దు : ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యేతంగిరాల సౌమ్య



నందిగామ డిసెంబర్ 31 ప్రభాతవార్త: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తనను కలిసేందుకు వచ్చే వారు బొకేలు, గజమాలలు దుశ్శాలువాలు తీసుకురావద్దని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు .వాటికి పెట్టే ఖర్చుతో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్ లు ఎరైజర్ షార్ప్నర్‌లు జామెంట్రీ బాక్సులు అందించాలని సూచించారు. తనకు శుభాకాంక్షలు చాలు అని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కెడిఎస్‌ఏ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా : నహీద్ చౌదరి



**విజయవాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** తనకు ఎంతో ప్రోత్సాహమందించడంతో పాటు తనను క్రికెట్‌లో మెలకువలు నేర్పిన కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని నహీద్ చౌదరి అన్నాడు. గత 7 రోజుల నుండి జరుగుతున్న ఎంఎస్‌కె ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ గుంటూరు టోర్నమెంట్‌లో కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్‌కి చెందిన విపిఎస్ సిద్దార్థలో చదువుతున్న 6వ తరగతి నహీద్ చౌదరి ఏడు మాచ్‌ల్లో రెండు సెంచరీలు 4 హాఫ్ సెంచరీలతో మొత్తం 520 రన్స్ చేసి బెస్ట్ స్కోరుతో నిలిచి, మాన్ ఆఫ్ ద మ్యాచ్‌లు రెండు మరియు మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌లు గెలుచుకున్నాడు. ఆ క్రమంలో నహీద్ చౌదరీ మాట్లాడుతూ కెడిసిఎలో వున్న కోచ్‌లు అందరూ నాకు బ్యాటింగ్ టెక్నిక్స్ నేర్పారు. అంతేకాదు కెడిసిఎ అసోసియేషన్ నన్ను చాలా ప్రోత్సహించింది. అసోసియేషన్‌కి కోచ్‌లు అందరికి నేను ఎల్లప్పుడు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. 2025లో ఇంతకన్నా ఎక్కువ స్కోర్‌లు చేసి కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నేను నిలబెట్టుకుని శభాష్ అనిపించుకుంటాను.

## పేదల కళ్లల్లో ఆనందం చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

**నందిగామ డిసెంబర్ 31 ప్రభాతవార్త :** పేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



తెలియజేశారు. మంగళవారం నందిగామ పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణం ఏడవ వార్డులో కూటమి నేతలు అధికారులతో కలసి పాల్గొన్న లబ్దిదారులకు పింఛన్లు ఆమె స్వయంగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యురాల తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా కింద అందించే సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీలో ఎక్కువ మందికి లబ్ది చేకూర్చు లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సరళీకృతం చేసిందని తెలిపారు . సీఎం చంద్రబాబు నవంబరు 1న శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్నాం అని గుర్తు చేశారు. అందులో భాగంగా 5402 మందికి కొత్తగా పించన్లు ఇస్తున్నాం అని వారికి డిసెంబర్ 31 ఈ రోజుల రూ.4 వేల చొప్పున పింఛను పంపిణీ చేయనున్నామన్నారు. మహిళలకు ఇచ్చిన హామీల్లో ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని ఇప్పటికే అమలు చేశామని, ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేయాలని సంక్రాంతి నుంచి మొదలు పెడతాంఅని సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటం నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**జగ్గయ్యపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ అన్నారు. పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్‌లో మంగళవారం వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైదా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ రాజగోపాల్



పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సిఎం చంద్రబాబు క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తున్నారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా 31వ తేదీనే పింఛన్లు పంపిణీ చేస్తున్నారని, నేడు తీసుకోలేని వారికి జనవరి 2వ తేదీన పింఛన్లు అందిస్తారని తెలిపారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్, టిడిపి పట్టణ కార్యదర్శి మైనేని రాధా కృష్ణ, కౌన్సిలర్లు అలేఖ్య, కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, నకిరికంటి వెంకట్, గొట్టే నాగరాజు, గింజుపల్లి వెంకట్రావు, పేరం సైదేశ్వరరావు, వేదులపురి సైదా, షేక్ జానీ, మన్యం, జాఫర్, రమణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బొకేలు తీసుకురావద్దు:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తనను కలుసుకునేందుకు వచ్చే వారు బొకేలు, గజమాలలు తీసుకురావద్దని కేవలం శుభాకాంక్షలు తెలిపితే చాలునని ఎంఎల్‌ఏ రాజగోపాల్ విజ్ఞప్తిచేశారు. కాగా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట హైస్కూలులో బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీవిరమణ చేసిన పాకాలపాటి కనకరాజు అభినందన, సన్మానసభలో పాల్గొన్న రాజగోపాల్ కనకరాజును సత్కరించి అభినందించారు.

## పట్టణ ప్రధాన సమస్యలపై తక్షణం చర్యలు తీసుకోవాలి

**జగ్గయ్యపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలో నెలకున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కౌన్సిలర్, వైఎస్‌ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్ కోరారు. ఈమేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్‌లకు వైస్‌చైర్మన్ పఠాన్ హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కోఆప్షన్ సభ్యురాలు షేక్ బషీరున్నిసాలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జగనన్న ఎల్పీ టులో మౌళిక సదుపాయాలు, వీధిలైట్లు, మంచినీటి సరఫరా, రేషన్, కరెంటు తదితర సమస్యలు నెలకున్నాయని వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. అలాగే నాలుగు నెలల క్రితం సంభవించిన వరదల వలన ప్రజలకు, పట్టణానికి జరిగిన నష్టాలపై ప్రభుత్వం సాయం అందించాలన్నారు. మంచినీటి సరఫరా పైపుల లీకులు, అక్రమ లేఅవుట్లు, రోడ్డు ఆక్రమణలు, వీధి కుక్కలు తదితర సమస్యలను పరిష్కరించటంలో శ్రద్ధ వహించాలన్నారు.



## ఉన్నతాధికారుల అనుమతి లేకుండా హైస్కూలు పాత సామగ్రి అమ్మకం

**జగ్గయ్యపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జిల్లా పరిషత్ బాలుర హైస్కూలులో గల పాత కుర్చీలు, బీరువాలు, బల్లలు తదితర సామగ్రిని ఉన్నతాధికారుల అనుమతి లేకుండా రాత్రివేళ అమ్మకం చేయటం వివాదాస్పదమైంది. హైస్కూలులోని పాత భవనాన్ని కూల్చివేసేందుకు ప్రభుత్వ అనుమతి ఇవ్వగా అందులో సామగ్రిని సోమవారం రాత్రి ఐదు ఆటోల్లో స్క్రాబ్ దుకాణానికి తరలించారు. అయితే పాత సమాగ్రి అమ్మకానికి తాను అనుమతి ఇవ్వలేదని డివైఇఓ వెంకటప్పయ్య స్పష్టంచేశారు. ఈమేరకు తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. చిత్రమేమిటంటే ఇలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా గతంలో ఇక్కడ పనిచేసిన ఒక ప్రధానోపాధ్యాయురాలు పాత సామగ్రిని స్క్రాబ్ దుకాణానికి తరలించి అమ్మకం చేసిన సంఘటలో ఆమెను విధుల నుండి అధికారులు సస్పెండ్ చేశారు. ఇప్పుడు అదే రీతిలో పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు ఐదు ఆటోలకు పాతసామగ్రి తరలించి అమ్మటం దుస్సాహసంగా విద్యార్థుల తలిదండ్రులు పలువురు ఆరోపిస్తున్నారు. పనికివచ్చే సామగ్రిని ఉంచి పనికిరాని వాటిని తరలించామనే వివరణ ఇస్తున్న సదరు హెచ్‌ఎం ఉన్నతాధికారుల అనుమతి ఎందుకు పొందలేదో తెలుపాల్సి వుంది మరి !

## నేడు జంపని దర్బార్‌లో అతావుల్లా బాబా ఆధ్వర్యంలో బడేపీర్ మహాత్ముల లంగర్ షరీఫ్



**అమరావతి, డిశంబరు 31, ప్రభాతవార్త :** హుజూర్ హజరత్ ఖాదర్షా ఖాదర్ ఔలియా వారి ఆధ్యాత్మిక వారసులు ప్రియ శిష్యులు అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా పీర్ ఓ ముర్షిద్ హుజూర్ హజరత్ సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా వారి దివ్య ఆశీస్సులతో గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గంలోని ఎఎబిఎస్‌టిఎ దర్బార్‌లో జనవరి-1న (బుధవారం) బాగ్దాద్ షరీఫ్ బడేపీర్ మహాత్ముల పేర గ్యార్వీ షరీఫ్ లంగర్ షరీఫ్‌ను అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్బార్ ఫౌండర్ అతా ముహమ్మద్ ఖ్వాజా నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ (అతా నిజాబాబా) మంగళవారం మీడియాకు తెలిపారు. ఆలెనబి ఔలాదె అలీ, జిగర్ గోష్, బతూల్, మహబూబె సుభాని, ఖందిలే నూరాని, హైదరే సందాని, ఖుతుబె రబ్బానీ, సుల్తానుల్ ఔలియా, మాషుఖే యజ్దాని, గౌసె ఆజం పీరారే పీర్ షేక్ సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జీలాని, షయన్‌లిల్లా మదద్‌కున్ ఫస్బిరిల్లా మజాహర జమాలే ముస్తఫా బొగ్దాద్ షరీఫ్ బడేపీర్ మహాత్ముల పేర కులమతాల కతీతంగా ఈ లంగర్ షరీఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ బడేపీర్ మహిమానిత్వాన్ని అతా నిజాంబాబా బోధించారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**నందిగామ డిసెంబర్ 31ప్రభాతవార్త:** నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది శేషాద్రి మరణానికి కారణమైన పోలీసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నందిగామ కోర్టులు విధులను న్యాయవాదులు మంగళవారం బహిష్కరించడం జరిగింది. రాష్ట్రంలో



న్యాయవాదులపై జరుగుతున్నదాడులపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాలు న్యాయవాదులపై దాడులు జరగకుండా ప్రత్యేకమైనటువంటి చట్టాన్ని తేవాలని, పోలీసు వ్యవస్థ ఎప్పుడు కూడా ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరించాలని, ఉన్నవారికి ఒక చట్టం లేనివారికి ఒక చట్టంగా ఉండకూడదని రాజ్యాంగం ప్రకారం అందరిని సమానంగా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ పై ఉన్నదని సందర్భంగా న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికినందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయిన నంద్రు, బాబు విద్యాసాగర్, అద్దంకి మణిబాబు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగంటి జీవరత్నం, యర్రం రెడ్డి బాబురావు బండి మల్లికార్జునరావు, మన్నెం నారాయణరావు, సీనియర్ జూనియర్ న్యాయవాదులైన కొనకంచి శ్రీనివాసరావు, ఆజాద్ దున్న కోటేశ్వరరావు వరదబోయిన విజయ్ కుమార్, చిరుమామిళ్ల కిరణ్, మంగయ్య, ఎల్లయ్య, తారా సింగ్ పాల్గొన్నారు.

## తొండపు రాధాకృష్ణమూర్తి సేవలు ఎనలేనివి : టీడీ జనార్దన్

వత్సవాయి డిసెంబర్ 31 ప్రభాతవార్త: దివంగత తొండపురాధాకృష్ణ సేవలు ఎనలేని అని, చిల్లకల్లు సమితి అధ్యక్షులుగా సేవలు చేశారని ఆయన కుమారులు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో



సభ్యులు టిడీ జనార్దన్ తెలిపారు. దివంగత తొండపు రాధాకృష్ణమూర్తి వర్ధంతి కార్యక్రమం సందర్భంగా లింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి ఇదో దికంగా కృషి చేస్తున్నారని పేదల సంక్షేమానికి విస్తృతంగా కృషి చేస్తున్నారని అన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు విశేష కృషి చేస్తున్నారన్నారు .ఈ సందర్భంగా లింగాల గ్రామంలో ఉచిత జనరల్ చెవి, కంటి ముక్కు ఎముకలు వైద్య సేవలు అందించి తగు మందులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం, నెట్టెం శివరాం తొండవ జగన్మోహన్రావు , మల్లెల గాంధీ జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి లింగాల, గంగవల్లి పోచవరం తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## వేగవంతంగా పింఛన్లు పంపిణీ చేయాలి

**నందిగామ డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పింఛన్లు పంపిణీ కార్యాక్రమంలో సచివాలయ సిబ్బంది ముందు ఉండాలని రెవెన్యూ డివిజన్ అధికారి బాలకృష్ణ పిలుపునిచ్చారు. పింఛన్లు పంపిణీ



కార్యక్రమం భాగంగా మండల పరిధిలోని అంబారుపేట గ్రామంలో అంగవైకల్యం గల మహిళలకు ప్రభుత్వ పెన్షన్ పంపిణీ ఆర్డీవో మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పింఛన్లు నూటికి నూరు శాతం అందరికీ పింఛన్లు అందేలా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి నూతక్కి సురేష్ బాబు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు మునిసిపల్ కౌన్సిల్ ఘన నివాళి

**జగ్గయ్యపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, కమిషనర్ రామ్మోహన్, కార్యాలయ సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ ప్రధానిగా పదేండ్లు పరిపాలించటం, అంతకు ముందు దివంగత ప్రధాని పివి నరసింహారావు క్యాబినెట్‌లో ఆర్థిక మంత్రిగా అద్భుతంగా పనిచేసి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను ఇనుమడింపజేశారని శ్లాఘించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకాన్ని అమలుపర్చి కరువు నివారణకు ఎంతగానో పాటుబడ్డారని ప్రశంసించారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలియపర్చేందుకు ఏర్పాటుచేసిన ఈసమావేశంలో పలువురు కౌన్సిలర్లు ప్రసంగించి ఆయన లేని లోటు ఎవ్వరూ భర్తీ చేయలేనిదన్నారు.



## పేదవాడి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### -ఏపిఎంఎస్‌డిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

**మంగళగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపి మెడికల సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఉదయం 19,20 వార్డుల్లోనివలు ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమంలో కమిషనర్ ఆలీమ్‌భాషా తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోనికి వచ్చిన వెంటనే పెన్షన్ నగదును పెంపుదల చేశారని పేర్కొన్నారు. ప్రతినెల 1వ తేదిన నూరుశాతం పెన్షన్ నగదు పంపిణీ పూర్తిచేస్తున్నారని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఓ ప్రక్క ఉద్యోగులు మరో పక్క ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పెన్షన్ నగదు పంపిణీచేయాలని నిర్ణయం తీసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ శకుంతల, జనసేన పార్టీ మంగళగిరి యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యువ ఆలోచనలతో వికసిత్ భారత్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ చూపాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. ఆన్‌లైన్ ద్వారా దేశవ్యాప్తంగా 10అంశాల్లో రాత పరీక్ష నిర్వహించగా వారిలో 4087మంది ఎంపికయ్యారు. ఒక్కో అంశానికి 25మంది చొప్పున 250మందిని ఎంపికచేశారు. కాగా ఏపి ఉన్నత విద్యామండలి చైరన్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి అదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉన్నత విద్యామండలి అకడమిక్ ఆఫీసర్ శ్రీరంగం మాధూర్య తెలిపారు. పది అంశాల్లో మొదటి ముగ్గుర్ని జనవరి 11,12తేదీల్లో న్యూఢిల్లీలోజరిగే కార్యక్రమానికి ఎంపిక చేసింది. ఇన్‌చార్జీ విసి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమని మీలో దాగిఉన్న నిగూఢమైన ఆలోచనలకు చక్కటి వేదికను కేంద్ర యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ కల్పించిదన్నారు.

## సంతోషాలతో ప్రజల కలలు నెరవేరాలి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



**కారంపూడి, డిసెంబరు 31 (ప్రభాతవార్త):** నూతన సంవత్సరంలో రాష్ట్రం, నియోజకవర్గ ప్రజలందరి కలలు నెరవేరి, ప్రతి ఇంటా సంతోషాలు నిండాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. 2025 అందరికీ ఆనందం, మంచి ఆరోగ్యం, సుఖశాంతులు, సమృద్ధి అందించాలన్నదే తన నూతన సంవత్సర శుభాకాంక్షలుగా పేర్కొన్నారరు. నవ్యాంధ్ర నిర్మాణ శ్రామికుడు సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుది, తనది ఒకటే లక్ష్యమన్నారు. ప్రతి ఒక్క లోగిలి ఆనందం, ఆరోగ్యాలతో ఉండాలన్నారు. అమరావతి, పోలవరం, నదుల అనుసంధానం పూర్తయి రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది దేశంలోనే అగ్రగామిగా నిలవాలన్నారు. ప్రపంచంలోనే ఆంధ్రుల ఖ్యాతి రెపరెపలాడాలని కోరుకుంటున్నాన్నారు. అలాగే వినుకొండ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది ఎన్నో కొత్త అవకాశాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రం నలువైపులా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఈ కొత్త ఏడాదిని ఉత్సాహంగా స్వాగతిద్దామని పేర్కొన్నారు.

## సవాళ్ళను ఎదుర్కొంటేనే లక్ష్య సాధ్యం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 31,ప్రభాతవార్త :** విద్యార్థి దశలోఅనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఎన్ని సవాళ్ళు ఎదుర్కొన్న లక్ష్యసాధన మరవకూడదని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ లింగ్విస్టిక్ ప్రొఫెసర్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.ఉమామహేశ్వరరావు అన్నారు.వర్సిటీలో సోమవారం ఆర్ట్స్ కామర్స్ అండ్ లా,సైన్స్,ఫార్మసీ,వ్యాయామ విద్య,ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాలలు సంయుక్తంగా ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించాయి.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆంగ్లమాధ్యమంలో ఉన్న పుస్తకాలను మాతృభాషలో అనువాదం చేయించి విద్యార్థులకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు.మరో అతిథి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను గుర్తు ఎరగాలని తద్వారా వాటి సాధనకు కృషిచేయాల న్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామ మణి ,ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య వీరయ్య,ఆచార్య పి.జాన్సన్,ఆచార్య ఏ.ప్రమీలారాణి,ఇన్చార్జ్ ఓఎస్డీ ఆచార్య ఆర్విఎస్ఎస్ఎన్ రవికుమార్ తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూజెండ్ల జెట్పీ స్కూల్ నందు సైన్స్ ఎగ్జిబిషన్

**వినుకొండ,డిసెంబర్31,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్, క్విజ్ కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. మండల



ఎంఈవో ఎన్. రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు సైన్స్ దృక్పథాన్ని అలవర్చుకుని నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలన్నారు. విజేతలైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం వి.వి శ్రీనివాస్, సైన్స్ మండల కో ఆర్డినేటర్ ఎల్. అంజిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,డిసెంబర్31,ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,2024వ సంవత్సరంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలతో, సరికొత్త ఆలోచనలతో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందన్నారు. అమరావతి, పోలవరం రెండు కళ్లుగా అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. 2025వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, ప్రధాని నరేంద్రమోదీ సహాయ సహకారాలతో రాష్టం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా పయనించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### -శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు

**పిడుగురాళ్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** ఈ యేడాది ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని శాసనసభ్యుడు



యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసి విలేకరులతో మాట్లాడారు. ప్రతి నెలా 1వ తేదీన అందించాల్సిన పెన్షన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 31వ తేదీనే అమలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2025 నూతన సంవత్సరాన్ని ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని 31వ తేదీనే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. ఎన్నికల సమయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా పెన్షన్ పెంపుదల, ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మూడోదిగా మహిళలకు ఉచిత బస్సు అమలు చేయబోతున్నా రన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా విచ్ఛిన్నం చేసిందన్నారు. వైసీపీ నేతలు వారి సొంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు సిగ్గు తెచ్చుకొని నడుచుకోవాలని హితవు చెప్పారు. రాష్ట్రాన్ని ఎన్డీఏ ప్రభుత్వం గాడిలో పెట్టి అభివృద్ధి పథంలో తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తురకా వీరాస్వామి, నియోజకవర్గ అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, మాజీ పీఎసీఎస్ అధ్యక్షుడు వడ్డవల్లి సర్వేశ్వరరావు, జనసేన నేత ఖాసీం సైదా, మందా డేవిడ్, కొక్కెర కొండలు, కిరణ్కుమార్, మున్సిపల్ ఏఈ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి స్కూల్ నూతన సంవత్సర వేడుకలు



**వినుకొండ,డిసెంబర్31,ప్రభాతవార్త:** స్థానిక గీతాంజలి స్కూల్ నందు 2025 నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ టి. కృష్ణవేణి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాది మంచి లక్ష్యాలు నిర్దేంచుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బదిరుల పాఠశాల నందు నూతన సంవత్సర వేడుకలు



**వినుకొండ,డిసెంబర్31,ప్రభాతవార్త:** విఠంరాజుపల్లి గ్రామ సమీపంలోని బదిరుల పాఠశాల నందు 2025 నూతన సంవత్సర వేడుకలు ఎంఎల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుద్దేటి చందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జనసేన ఇంచార్జి కొంజేటి నాగశ్రీను, శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ జీ.వీ రమణ, ఫాదర్ రవిసెబాస్తియన్, పట్టా షరీఫ్ నాగూర్లు పాల్గొని కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక విందు భోజనం ఏర్పాటు చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు పంపిణీ



**మంగళగిరి,డిసెంబర్ 31,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పేరిట పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మంగళగిరి, ఇందిరానగర్,వీవర్స్ కాలనీలో ఆంజనేయకాలనీలో తెల్లవారుజాము నుండే నిర్వహించారు.కమిషనర్ ఆలీం భాష,పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య,టిటిడి బోర్డు చైర మన్ తమ్మిశెట్టి జానకితో కలసి పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఫించనుదారుల ఇళ్ళకు వెళ్ళి నగదును స్వయంగా అందజేశారు.వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఒంటరి మహిళలు పెన్షన్ నగదును అందుకున్నారు.కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ కె.శకుంతల,టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఒయాసిస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**చిలకలూరిపేట,డిసెంబర్31,ప్రభాతవార్త:** పట్టణంలోని పురుషోత్తమపట్నం మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఒయాసిస్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు



నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటేందుకు శ్రద్ధ వహించాలని, మొక్కలను పెంచడం వల్ల కలిగే ఉపయోగాలను తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, కరణం విజయలక్ష్మి, డాక్టర్ ప్రత్తిపాటి ప్రపుల్లాదేవి, షేక్ సుభాని, కూరపాటి శివశంకర్, కోట సాంబ, ఆసా రక్షక, నాగరాజు, తులసీ నారాయణ, వెంకటప్పయ్య, రాజేష్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడి రెవిన్యూ సదస్సుకు 17 ధరఖాస్తులు



**అమృతలూరు, డిసెంబర్ 31, ప్రభాత వార్త:** మండలంలోని పెదపూడి గ్రామంలో మంగళవారం జరిగిన రెవిన్యూ సదస్సుకు 17 ధరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ కె.నెహ్రూబాబు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ నెహ్రూబాబు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి ఇప్పటికే కొన్ని ధరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పెదపూడి ఆనంద్బాబు, డిటి ఎం.శివయ్య, ఆర్ఐ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి రవిబాబు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో శ్రీషిర్డిసాయిబాబాకు ప్రత్యేక పూజలు



**కొల్లిపర,డిసెంబరు 31 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర షిరిడ్ నగర్లోని శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో మంగళవారం అందులో ఈ ఏడాది ఆఖరిరోజు కావటంతో సాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.తొలుత స్వామివారికి అర్చకులు కొల్లిపర కుమారస్వామి పుష్పాలతో శ్రద్ధగా పూజలు చేసి భక్తుల పేరున అర్చనలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అందించారు.2025 నూతన సంవత్సరంలో పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామం చల్లగా ఉండాలని,ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని భగవంతుడిని ప్రార్ధించారు.గడిచిన సంవత్సరానికి గుడ్బై చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.కార్యక్రమంలో భక్తులు ,గ్రామపెద్దలు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిప్స్ ఫార్మసీ కళాశాల్లో ముగిసిన అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు



**గుంటూరు విద్య,డిసెంబర్ 31,ప్రభాతవార్త :** చిప్స్ ఫార్మసీ కళాశాల్లో నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఉమెన్ వాలీబాల్ టోర్నమెంట్ ముగిసినట్లు డాక్టర్ ఎస్.విద్యాధర ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈ అంతర్ కళాశాలల పోటీలకు నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని మొత్తం 10జట్లు వచ్చాయని వారికి రెండు రౌండ్లుగా ఈ పోటీలు జరిపించడం జరిగిందన్నారు. ముగింపు వేడులకు కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్రాయపాటి శ్రీనివాసరావు,సెక్రటరీ సిఎస్ శ్రీనివాస్,కోశాధికారి డాక్టర్ రాయపాటి గోపాలకృష్ణ,సంయుక్త కార్యదర్శి చుక్కపల్లి రమేష్,గోపిచంద్,కుప్పిస్వామి పాల్గొన్నారు.ఈ పోటీల్లో మొదటి స్థానంలో జెఎంజి తెనాలి,రెండోస్థానంలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ మరియు మూడవ స్థానంలో యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలల టీమ్స్ నిలిచాయి.ఈ అంతర్ కళాశాలల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి దృవీకరణ పత్రాలతో పాటు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.

## వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



**సత్తెనపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూరిగాయి. ధనుర్మాస పూజలలో భాగంగా శ్రీవారికి 16వ రోజు దివ్య మంగళ స్వరూపస్వామిగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే వడ్డవల్లిలో వేంచేసియున్న కళ్యాణ వెంకటేశ్వరస్వామి నేడు స్వర్ణకవచ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అంతేకాకుండా ప్రత్యేకంగా యాలుకలు, పలు ద్రవ్యాలతో చేసిన దండలతో అలంకరించిన ఆలయ రుత్వికులు తేజోపమయంగా మెరిసిపోతున్న స్వామిని దర్శించుకున్నారు.

## మహిళల చదువుతో కుటుంబం ఆర్ధికాభివృద్ధి : ఎంపీడీఓ విజయలక్ష్మీ



**కొల్లిపర,డిసెంబరు 31 ప్రభాతవార్త:** మహిళలు చదువుకోవటం వలన ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు,.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఉల్లాస్ కరపత్రాలను విడుదల చేసారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దటమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యం అన్నారు.కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాప్రెడ్డి,ఈవోపిఆర్డి భార్గవ్,పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి,మండల కో-ఆర్డినేటర్ మర్రెడ్డి వెంటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కవి బుర్రి కుమార్రాజుకు ఘన సత్కారం

**గుంటూరు కల చ్చరల్,డిసెంబర్ 30,ప్రభాతవార్త :** 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు,విజయవాడ కెబిఎన్కళాశాల ఆవరణలో,కొత్తపేట వివేకానంద సభా వేదిక వద్ద జరిగిన కవిసమ్మేళనంలో కవి బుర్రి కుమార్రాజు రచించి కవితాగానం చేసిన అమరావతి కవిత సభికుల ప్రశంసలందుకుంది.ఈ సందర్భంగా సభా నిర్వాహకులు సినీగేయ రచయిత రసరాజు లెనిన్ శ్రీనివాస్,కొంపల్లి రామయ్య,వికాసవేదిక సాహిత్య సంస్థ మహబూబాబాద్ అధ్యక్షుడు ప్రముఖకవి,రచయిత కిలపర్తి దాలి నాయుడు,డిప్యూటీ కలెక్టర్ కల్లూరు హరనాధ్,డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్,ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్,డాక్టర్ జి.వి.పూర్ణచందు,గుత్తికొండ సుబ్బారావు,కవి బుర్రి కుమార్రాజు ను దుశ్శాలువా,జ్ఞాపిక,ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గుంటూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షురాలు చిల్లర భవానీదేవి, బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి,బండికల్లు జమదగ్ని,ఎస్.ఎస్.సుభాని,తదితర సాహితీమిత్రులు ప్రశంసించి,శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగిపై దాడికి ఖండన



**సత్తెనపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగిపై దాడిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మహిళా వింగ్ డివిజనల్ వైస్ ఛైర్మన్ జ్యోతి ఖండించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపిడిఓ జవహర్బాబుపై దాడి చేయడం అమానుషమన్నారు. వైకాపా చేసే దాడులను ఆపి వేయాలన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వహించేలా రక్షణ కల్పించాలన్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగించుకోండి : తహశీల్దార్ సిద్ధార్థ



**కొల్లిపర,డిసెంబరు 31 ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగించుకోవాలని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్థ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని దావులూరులో రెవిన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో వివిధ సమస్యలపై వచ్చిన ధరఖాస్తులను విచారణ చేసి త్వరలో పరిష్కరిస్తామన్నారు.రైతులు తమ సమస్యలను ధరఖాస్తుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు.రైతుల నుండి దావులూరు రైతు సదస్సులో 12 ధరఖాస్తులు వచ్చాయన్నారు.కార్యక్రమంలో ఈవో పద్మావతి,ఆర్ఐ కిషోర్,వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,డిసెంబర్31,ప్రభాతవార్త:** రాబోయే నూతన సంవత్సరంలో కొంగొత్త ఆశలు,లక్ష్యాలతో అడుగు పెడుతున్న వేళ మరో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడదామని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. మంగళవారం ఆయన నియోజకవర్గ ప్రజలకు, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ల దానికి సిద్దంగా ఉండాలన్నారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.

## రెవెన్యూ సదస్సుకు 26అర్జీలు

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** అపరిష్కృత భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులు సత్ఫలితాలను ఇస్తున్నాయని తహశీల్దార్



మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో మంగళ వారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఈ సదస్సులు నిర్వహించడం ద్వారా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా సమస్యలను పరిష్కార మవుతాయన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్నీ హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. వైకాపా హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరీ దైయనీయస్థితిలోకి వెళ్ళిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థికపరిస్థితిని గాడిలో పెట్టేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికే పెన్షన్ రూ.4వేలకు పెంచి ఇవ్వడం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వంటి సూపర్ సిక్స్ పథకాల్లోనివేనన్నారు. ప్రతిపక్షాలు మాత్రం అధికారాన్ని కోల్పోవడంతో అభద్రతాభావంలో ఉండి అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అయితే ప్రజలు వైకాపా నాయకులు చెప్పే మాటలను నమ్మే స్థితిలో లేరన్నారు. విభజనకు గురైన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఇప్పటికే మళ్ళీ అమరావతిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకుందన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ మ్యుటేషన్ల కోసం-8, పట్టాదారుపాసుపుస్తకాలు మార్పిడికి-3, ఎఫ్లైన్ కోసం-11, డిజిటల్ సిగ్నేచర్ కోసం-4అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, దేవాదాయశాఖ ప్రతినిధి మల్లెల రమేష్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ప్రతినిధి శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్లు రామారావు, హసన్ అహమ్మద్, విఆర్వో మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు



**కారంపూడి, డిసెంబరు 31 ప్రభాతవార్త:** రైతు సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. మంగళవారం కారంపూడిలోని గ్రామ సచివాలయం ఆవరణలో రెవెన్యూ సదస్సు జరిగింది. రైతులు దీర్ఘకాలికంగా ఇబ్బంది పడుతున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. రైతుల నుంచి 21 అర్జీలను రెవెన్యూ సదస్సులో స్వీకరించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సులోమాన్ఖాన్, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో దేవదాసు, ఇన్ఛార్జి సర్పంచ్ సరస్వతిబాయి బాలునాయక్, కర్ణ సైదారావు తదితరులు పాల్గొన్నారు.

## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం

**గురజాల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మంగళవారం పట్టణంలోని పాతపాటేశ్వరమ్మ అమ్మవారి ఆలయంలో



అన్నదానం నిర్వహించారు. అమెరికాలో స్థిరపడిన చుండు సుబ్బు, శ్రావణి దంపతుల కుమారుడు అయాన్ మొదటి పుటినన రోజు సందర్భంగా మేనమామ యేచూరి సతీష్ సహకారంతో అన్నదానం జరిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీవిశ్వనాథం మాట్లాడుతూ దాతలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదలకు అన్నదానం రెండేళ్లు పూర్తయిందన్నారు. అన్నదానంకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యేచూరి మణిదీప్, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు బండి రవి, కనకం హనుమంతురావు, జక్కా నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## బోధి పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు




**పిడుగురాళ్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో గల బోధి సీబీఎస్ఈ పాఠశాలలో మంగళవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిపారు. పాఠశాల ఆవరణ నూతన సంవత్సర శోభతో కళకళలాడింది. విద్యార్థులు సాంస్కృతిక, నూతన సంవత్సర ప్రేరణా కార్యక్రమాల్లో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. 8, 9వ తరగతి బాలురు మొబైల్ యూజేస్, జెనరేషన్ వ్యత్యాసంపై చేసిన మైమ్ ప్రదర్శన స్ఫూర్తినిచ్చింది. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ చిన్నారుల ప్రదర్శన ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సునీతారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు అవగాహన...లో మాట-పాట,నవ్వు నవ్వించు సాంస్కృతిక కార్యక్రమాలు

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 31,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగానే ఈ ఏడాది కూడా సంస్థ సభ్యులు మాట-పాట,నవ్వు నవ్వించు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుంది.జనవరి 1సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగే నూతన సంవత్సర వేడుకల్లో నిర్వహించే మాట-పాట కార్యక్రమాన్ని ప్రజాగాయకుడు గని,నవ్వు-నవ్వించు కార్యక్రమాన్ని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కె.సురేష్కుమార్లు ప్రారంభిస్తారన్నారు.

## చెస్ రారాణి "కొనేరు హంపికి అవగాహన అభినందన

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 31,ప్రభాతవార్త :** భారత చెస్గ్రాండ్ మాస్టర్,ఆంధ్రప్రదేశ్ ఆణిముత్యం కోనేరు హంపి రెండోసారి ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్షిప్లో విజేతగా నిలవటం పట్ల అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.చెస్ దిగ్గజం విశ్వనాథ్ ఆనంద్ తర్వాత ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్షిప్ టైటిల్ ను రెండుసార్లు గెలిచిన తొలి భారతీయ ప్లేయర్గా హంపి పేరు చరిత్రలో లిఖించబడుతుందని అవగాహన సంస్థ జేజేలు పలుకుతుంది.గెలవాలన్న సంకల్పం,సరైన సన్నద్ధత ఉంటే వయస్సు అనేది ఒక అంకెమాత్రమేనని గొప్ప విజయాలు వాటంతట అవే వస్తాయని రెండున్నర దశాబ్దాలుగా అంతర్జాతీయ మహిళ చెస్లో భారత ముఖచిత్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆణిముత్యం కోనేరు హంపి మరోసారి నిరూపించిందని అవగాహన సంస్థ ఆమెను అభినందిస్తుంది.ఈ గెలుపుతో విశ్వచదరంగవేదికై మరోసారి భారత పతాకం రెపరెపలాడిందని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.

## 2024లో రాష్ట్రం చరిత్ర సృష్టించింది : యాగంటి మల్లికార్జునరావు

**మాచర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** 2024 ఎన్నికల్లో రాష్ట్రం చరిత్ర సృష్టించిందని మాచర్ల మార్కెట్‌యార్డు మాజీఛైర్మన్, తెదేపా సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం మాచర్ల పట్టణంలోని 17వ వార్డులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ 2024 మే నెలలో జరిగిన ఎన్నికల్లో విధ్వంసక పాలనకు, అరాచక పాలనకు స్వస్తి పలుకుతూ దోపిడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి చంద్రబాబునాయుడు నాయకత్వానికి పట్టం కట్టారన్నారు. మరలా నారా చంద్రబాబు నాయకత్వంలో 2025లో అమరావతి పునర్నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులను పునర్నిర్మించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి మరో చరిత్ర సృష్టించబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థికంగా దివాలా తీసిన రాష్ట్ర పరిస్థితిని చక్కదిద్ది సంపద సృష్టించడానికి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రజాక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రులు హంగు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ ప్రజలతో మమేకం అవుతున్నారన్నారు. గత ప్రభుత్వ విధానాలకు స్వస్తి పలికి, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుతో ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు. కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలను హరించారన్నారు. ఆరోగ్యాన్ని కాపాడటానికి అతి తక్కువ ధరకే మంచి మద్యాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కల్తీసారా, గంజాయి లేకుండా శాశ్వతంగా నిర్మూలించడానికి టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ప్రమాదాలకు కారణమైన గుంతల రోడ్లను పూర్తిగా కొత్తరోడ్లుగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం 850 కోట్లు కేటాయించిందన్నారు. ఉగాది నుంచి రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమవుతుందన్నారు. గత పాలనతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి భయపడి ఎన్నో కంపెనీలు వెళ్లిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారన్నారు. టీసీఎస్, గూగుల్ వంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలే కాకుండా ఆర్సెల్ లాంటి అంతర్జాతీయ ఉక్కు కర్మాగారాలు పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ప్రజారంజకంగా పరిపాలన సాగుతుందన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గడచిన ఆరు నెలల్లో మాచర్ల నియోజకవర్గంలో రూ.300 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. జూలకంటి ఆధ్వర్యంలోనే వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి చేస్తారని, నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎలాంటి దౌర్జన్యాలు లేని మంచి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల నైపుణ్యాలకు క్విజ్ దోహదం

**రెంటచింతల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయతపై పట్టు సాధించేందుకు పాఠశాల, మండల, జిల్లా స్థాయిల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించాలని సమగ్ర శిక్షా అభియాన్ డైరెక్టర్ అమరావతి ఆదేశాల మేరకు మండల స్థాయిలో మంగళవారం స్థానిక వైఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్, బుక్ ఫెయిర్, క్విజ్ పోటీలను మండల విద్యాశాఖ నిర్వహించింది. మండల పరిధిలోని తొమ్మిది ప్రభుత్వ బడుల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్‌లో సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థిని టి.జ్యోతి, బుక్ ఫెయిర్‌లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి జి.అనిల్‌రెడ్డి, క్విజ్ పోటీల్లో రెంటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.సుప్రియ, ఎన్.మాధవి, జి.చైతన్య పోటీల్లో రాణించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను, ఉపాధ్యాయులు ఎం.రాంబాబు, షేక్ జబీనా, జి.లింగారెడ్డిలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.



కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ యేచూరి వెంకట సైదయ్య మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించేందుకు, విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు, ప్రతిభా పాటవాలను వెలికి త ఈసేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయన్నారు. అంతేగాక విద్యార్థి దశ నుంచి పోటీతత్వాన్ని అలవర్చేందుకు, సృజనాత్మకత విజ్ఞానాన్ని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శివ నాగేశ్వరరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయు పాల్గొన్నారు.

## పట్టణంలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టిన మునిసిపల్ ఛైర్మన్

**మాచర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వేణుబాబుతో కలిసి పట్టణంలోని మెయిన్ రోడడ్డు, బస్టాండ్, చక్రధర్ కాలేజీ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను నిర్వహించాలని ఆదేశించారు.



## పట్టణ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా ఇంటూరి అనిల్‌కుమార్



**మాచర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** పట్టణ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా ఇంటూరి అనిల్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ గుంటూరు డీఎస్ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై మాచర్లకు వచ్చారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తానన్నారు. ఆయనను వీఆర్వోలు, సిబ్బంది ఘనంగా అభినందించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**మాచర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి అల్లి సురేష్, ఏపీడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ వి.మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ శుభఫలితాలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్కూల్ ప్రిన్సిపల్ హనుమంతరావు, యాజమాన్యం, రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, డాక్టర్ శివ, హరిష్‌చంద్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చిన్నారి విద్యార్థుల యాక్టివిటీస్, విషయ పరిజ్ఞానానికి సంబంధించిన సమాచారంతో కూడిన క్యాలెండర్లను రూపొందించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కొత్త ఏడాదిలో 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కేకు కట్ చేసి, నూతన సంవత్సర క్యాలెండర్లను విద్యార్థులకు, తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, యాజమాన్యం, స్కూల్ ఇన్‌ఛార్జిలు గౌరి, నాగజ్యోతి, శ్రీలక్ష్మిరెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అంజయ్యనాయక్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోర్టు విధులను భహిష్కరించిన న్యాయవాదులు

**గురజాల, డిసెంబరు 31 ప్రభాతవార్తః** పొన్నూరు కోర్టు న్యాయవాది బేతాళ ప్రకాశరావు పట్ల పొన్నూరు పట్టణ సీఐ అనుచితంగా ప్రవర్తించారంటూ గురజాల న్యాయ వాదులు మంగళవారం కోర్టు విధులను భహిష్కరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్ణారెడ్డి, నాగార్జున, హనుమంతురావు, రాధాకృష్ణ మూర్తి, ప్రభుదాసు, జానీబాషా, ఆదినారాయణ, హుస్సేన్ ఖాన్, చెన్నకేశవరావు, సుందరజ్ఞానమ్మ, శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.



## అందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి

### -డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు



**గురజాల, డిసెంబరు 31 ప్రభాతవార్తః** నూతన సంవత్సరంలో అందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు, టీడీపీ సీనియర్ నేత చల్లగుండ్ల శ్రీనివాసరావు ఆకాంక్షించారు. మంగళవారం చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ తరుపున ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో కూడా ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు ఆకాంక్షించారు.

## 4న విజ్ఞాన్స్‌లో అభ్యుదయ రైతుల పురస్కారాలు-2025

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జనవరి 4వ తేదీన విజ్ఞాన్స్ యూనివర్సిటీ, రైతు నేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అభ్యుదయ రైతుల పురస్కారాలు-2025పేరుతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో అభ్యుదయ రైతుల పురస్కా రాలు-2025 గోడపత్రికలను విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపి రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, గౌరవ అతిథిగా ఏపి వ్యవసాయశాఖ సంచాలకులు ఎస్.ఢిల్లీరావు హాజరవుతారన్నారు. ఏపిలోని వివిధ జిల్లాల్లో వ్యవసాయ రంగంలో విశేషంగా దిగుబడిని సాధిస్తున్న ప్రతిభావంతులైన 250మంది అభ్యుదయ రైతు దంపతులను ఎంపిక చేసి సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ పురస్కారాలను అందజేస్తున్నామన్నారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బది పాల్గొన్నారు.



## రైల్వే గేట్ల స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి రైల్వేశాఖ కసరత్తు

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** రైల్వే లైన్ల విస్తరణ, రైల్వేలో ఖర్చుల తగ్గింపు, వేగవంతమైన రైల్వే ప్రయాణం కోసం రైల్వే శాఖ రైల్వే గేట్ల స్థానంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండ్ బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. అందులో భాగంగా పొన్నూరు మండలంలో ఆరుచోట్ల వీటి నిర్మాణానికి స్థానిక అధికారులు, రైతులు, గ్రామస్తుల అంగీకారాన్ని కోరినట్లు చెప్పారు. పొన్నూరు మండలంలో చింతలపూడి, నిడుబ్రోలు, ఆలూరు, తాళ్ళపాలెం, ఆరెమండ గ్రామాల్లోని రైల్వే గేట్ల స్థానంలో రైల్వే అండ్ బ్రిడ్జిల నిర్మాణానికి, మాచవరం రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. వీటి నిర్మాణంతో రైల్వే శాఖకు ఖర్చులు తగ్గడంతోపాటు రైతులకు, ప్రయాణీకులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇప్పటికే రైతులు, గ్రామస్తుల అంగీకారాన్ని తీసుకున్నట్లు చెప్పారు. ఆరు మీటర్ల పొడవు వెడల్పులతో వీటి నిర్మాణం చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. చింతలపూడి వద్ద రైల్వే అండ్ బ్రిడ్జి నిర్మాణం వల్ల వడ్డిముక్కల వెళ్ళేవారికి కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. తహశీల్దార్ వెంట మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, దేవాదాయశాఖ ప్రతినిధి మల్లెల రమేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు, గ్రామస్తులున్నారు.



## సాతులూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ

**నాదెండ్ల,డిసెంబర్31,ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. లబ్దిదారుల నివాసాలకు వెళ్లి ఫించన్ల సొమ్మును స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలమేరకు ఇంటింటికి తిరిగి ఫించన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందిగం శివయ్య, మండవ హనుమంతురావు, కమ్మా చినశ్రీనివాసరావు, బోలా సాయి, గ్రామ సర్పంచ్ ముసుగు శోభారాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తెల్లారకముందే పింఛన్ అందిస్తున్న ఘనత కూటమి సర్కార్‌దే

### -బిజెపి జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** తెల్లారకముందే ప్రతి ఇంటికి వచ్చి ఫించన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని బిజెపి జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు అన్నారు. జనవరి ఒకటో తేదీ ఆప్షనల్ హోలీడే కారణంగా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో సామాజిక పెన్షన్లను ఒక రోజు ముందు అంటే డిసెంబర్ 31వ తేదీన అందించామన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడి కూడా రాష్ట్రాభివృద్ధికి హితోధికంగా నిధులను అందిస్తున్నారన్నారు. మంచి చేసే ప్రభుత్వాలను ప్రజలను ఆదరించాలని కలపాల కోరారు. ఈ కార ్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యరసాని శ్రీరామమూర్తి, జనసేన పార్టీ నాయకుడు, రాధా రంగా మిత్రమండలి కన్వీనర్ యన్నం నాయుడు తదితరులున్నారు.



## అర్హత,నిబంధనలను బట్టి నివేశన స్థలం మంజూరు చేస్తాం

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** ప్రతి పేదవాడి యొక్క అర్హత-నిబంధనలను బట్టి ఇంటి నివేశన స్థలాన్ని ఇవ్వడం జరుగుతుందని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ చెప్పారు. మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలోని లే అవుట్‌ను మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబుతో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటి నివేశన స్థలాలు ఇచ్చేందుకు 75సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. అప్పట్లో లబ్దిదారులకు రెండు సెంట్లు చొప్పున పట్టాలను ఇచ్చేందుకు సిద్ధం చేశారు. అయితే ఈలోపు ఎన్నికల కోడ్ రావడం, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అనర్హులను కొంతమందిని తొలగించి పావుతక్కువ రెండు సెంట్లు చొప్పున ప్లాట్లుగా విడగొట్టి మరికొంత మందికి అవకాశం కల్పించింది. మొదటి జాబితాలో కొంత మందిని తొలగించడంతో వారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు పూర్వా పరాలను పరిశీలించి అర్హులున్నట్లయితే వారికి కూడా ఇంటి నివేశన స్థలం ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. ఏది ఏమైనా ఆ తర్వాత సదరు స్థలంలో ఎలాంటి పనులు ప్రారంభించకుండా ఖాళీగా ఉండిపోయింది. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు అధికారులను సంబంధిత స్థలానికి తీసుకెళ్ళి చూయించడంతోపాటు అక్కడ ఉన్న పలువురు తమకు త్వరలో ఇంటి నివేశన స్థలం కేటాయిస్తే ఇంటి నిర్మాణాలు చేసుకొంటామని అధికారులతో చెప్పారు. అధికారులు ఇక మీదట ఈ విషయంలో ఏమిచేస్తారో వేచి చూడాలి. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూఇన్స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, దేవాదాయశాఖ ప్రతినిధి మల్లెల రమేష్, విఆర్వో మహేష్ తదితరులున్నారు.

## గ్రామాల్లో పర్యటించిన ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభరావుపాలెం, ఉప్పరపాలెం గ్రామాల్లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.శంకర్ పర్యటించి పలు సీసీ రోడ్లను, క్యాటిల్ షెడ్లను పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధిహామీ పతకం ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, ఎపిఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



## వాటర్‌ప్లాంట్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే వేగేశన

**పిట్టలవానిపాలెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండల ఖాజీపాలెం గ్రామంలో మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మంగళవారం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,పిట్టలవానిపాలెం బిజేపి నాయకులు రామకృ ష్ణ,శ్రీనివాసరాజు,ఖాజీపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రసిడెంట్ దండు శ్రీనివాసరావు,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## జగన్ అరాచకాలకు-దోపిడికీ వ్యతిరేకంగా కూటమి పోరాటం

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అరాచకాలకు, దోపిడికీ వ్యతిరేకంగా కూటమి పోరాటం చేసిందనే, జగన్ ప్రభుత్వంతో విసిగి వేశారిన ప్రజానీకం జగన్‌ను తుక్కుతుక్కుగా ఓడించారని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సహకారం, టిడిపి కార్యకర్తల పోరాటం, ప్రజా తిరుగుబాటుతో కూమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. జగన్ నాటకాలను ప్రజలు నమ్మలేదన్నారు. ప్రజలు జగన్‌ను తిరస్కరించారన్నారు. అందుకే ప్రజలు కూటమికి 164సీట్లు ఇచ్చి జగన్‌ను కేవలం 11సీట్లకే పరిమితం చేసి ప్రతిపక్షంలో కూడా లేకుండా చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక్కరోజులోనే పించన్లను ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్నా మన్నారు. రైతులకు నష్టపరిహారం వెంటనే ఇస్తున్నామన ఆనరు. ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. పారదర్శకతకు, విశ్వసనీయతకు కూటమి ప్రభుత్వం నిదర్శనవ న్నారు. రూ.5కోట్లతో నియోజకవర్గంలో రోడ్ల పనులు చేపట్టామన్నారు. రోడ్ల నిర్మాణంలో కూడా నూతన సాంతికేక విధానాన్ని అవలంభిస్తున్నామన్నారు. చేబ్రోలు కొమ్మమూరు కాలువపై నూతన బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. మండలంలో కోటి రూపాయలతో పనులు చేపడతామన్నారు. పొన్నూరు పట్టణంలో 5.96కోట్ల మెప్మా విభాగంలో అధికారులు, సిబ్బంది, గత వైకాపా పార్టీ నాయకులు దోచుకున్నారన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దోచుకున్న నాయకులను ఎవరినీ వదిలిపెట్టబోమన్నారు. ఆరు వేల మందికి లబ్ది చేకూరేలా ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. ఉపాధి కల్పనలో అందరి సహకారం తీసుకొని అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వం జడ్పీ గెస్ట్ హౌస్‌ని ప్రజా అవసరాలకు వినియోగిస్తామన్నారు. 22ఎ కింద ఉన్న భూములను అందులో నుండి తొలగించే విధంగా కృషి చేస్తామన్నారు. పట్టణం అభివృద్ధి కోసం అమృత్ పథకం కింద మంచినీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. రోడ్డు విస్తరణకు సంబంధించి అందరికీ శాశ్వతంగా ఉపయోగపడే విధంగా బాండ్స్‌ను ఇస్తామన్నారు. రేషన్ మాఫియాను పూర్తిగా అరికట్టడతామని, ఎవరినీ ఉపేక్షించబో మన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రశ్నేలేదన్నారు. భావనారాయణస్వామి దేవాలయం కుంభాభిషేకానికి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహించారని, దీనిపై అవకతవకలపై విచారణ చేపడతామన్నారు. ఆంజనేయస్వామి దేవాలయం లో ధ్వజస్థంభం ఏర్పాటులో అవకతవకలపై విచారణ చేస్తామన్నారు. రేషన్ మాఫియాపై సిఐడి విచారణ జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారం చేస్తూ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి కారకులపై చర్యలు ఉంటాయన్నారు. ఎవరికి కష్టం వచ్చినా వారిని ఆదుకోవడంలో ముందుంటామన్నారు. మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సమావేశంలో మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, తోట ప్రసాద్ తదితరులున్నారు.



## ముగిసిన జాతీయస్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలు

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** స్థానిక కెరిడ్జ్ అంతర్జాతీయ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న 18వ నేషనల్ ఫ్లోర్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం ముగిసాయి. విజేతలుగా బీహార్, తమిళనాడు జట్లు నిలిచాయి. వివరాలను ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. అండర్-17 బాయ్స్ విభాగంలో బీహార్, ఛత్తీస్‌ఘడ్, తమిళనాడు జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచాయన్నారు. అండర్-17 గరల్స్ విభాగంలో తమిళనాడు, కర్ణాటక, హర్యాన రాష్ట్రాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచాయన్నారు. అండర్-12 బాయ్ ్స విభాగంలో తమిళనాడు, జమ్ముకాశ్మీర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచాయి. విజేతలకు ఛైర్మన్ వెంకటేశ్వర్లుతో పాటు డైరెక్టర్ నాసరయ్య, ఈశ్వర్ కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, ఫ్లోర్‌బాల్ ఫెడరేషన్ వైస్ ఛైర్మన్ దీపేంద్ర, అబ్జర్వర్ పంకజ్, ప్రిన్సిపాల్ బర్నబాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానికి నివాళి

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు పార్టీ నాయకులు మంగళవారం నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు జి.అలెగ్జాండర్ సుధాకర్ అధ్యక్షత వహించారు. నాయకులు రాధాకృష్ణ, రామాంజనేయులు, వేదాద్రి, కరీమూన్, పాషా, కృష్ణ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనను భౌతికంగా కోల్పోవడం కాంగ్రెస్‌పార్టీతో పాటు దేశానికి తీరని లోటన్నారు. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా వివిధ దేశాల ప్రధానులు, నాయకులు, మేధావులు ఆయన అంత్యక్రియలకు హాజరు కావడం జరిగిందన్నారు. దేశంలో రూ.70 వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్‌సింగ్‌కే దక్కుతుందన్నారు. వారి చేసిన అభివృద్ధి, నూతన సంస్కరణలు దేశాన్ని ఎంతో ముందుకు తీస్తుందని నాయకులు తెలియజేశారు.



## మహాభారతం నుండి జీవిత పాఠాలు నేర్చుకోవాలి

### - ప్రవచనకర్త మంచికంటి వేంకటేశ్వరరావు

**తాడేపల్లి,డిసెంబర్ 31,ప్రభాతవార్త :** లిపి డాట్ గేమ్ యాప్‌ను యూనివర్సిటీలో ఘనంగా ఆవిష్కరించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ప్రముఖ ప్రవచన కర్త మంచికంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటితరం యువతీ యువకుల మహాభారతం అనే నినాదంతో 2025లో తెలుగు వారందరికీ ఆడియోల రూపంలో మహాభారతాన్ని అందుబాబులోనికి తీసుకొచి ్చందన్నారు.ఈ యాప్‌లో పిల్లలు,యువత,పెద్దలు అందరూ మహాభారతం తెలుసుకునే విధంగా చిన్నచిన్నకథలు,వివరాణాత్మక కథలుగా వినసొంపుగా తీర్చిదిద్దిందని వివరించారు. ్ర ఎల్‌యు వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు టెక్నాలజీని జోడించి సమాజానికి అందించడం అభినందనీయ మన్నారు.యాప్ డైరెక్టర్ చాగంటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లిపి డాట్ గేమ్ యాప్‌ద్వారా మాతృభాష పట్ల పట్టు సాధించవచ్చని ఆశాభావం వ్యక్తంచేశారు.లిపి డాట్ గేమ్ యాప్ సంస్థ సిఈఓ సింగరాజు వీడియో సందేశాన్ని విద్యార్థులకు పంపారు.యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ప్రవచనకర్త మంచికంటి వెంకటేశ్వరరావు తో పాటు లిపి గేమ్ యాప్ డైరెక్టర్ చాగంటి ప్రసాదు,వరి ్సటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార ్ధసారధి వర్మ,ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జీ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,డైరెక్టర్ పి.సాయి విజయ్,ఎన్ లక్ష్మీ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



## నెహ్రూ నగర్‌లో పింఛన్లు పంపిణీ చేసిన మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేటటౌన్,డిసెంబర్31, ప్రభాతవార్త:** ఫించన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి నెలా ఒక పండుగలా నిర్వహిస్తున్న సంక్షేమ ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అన్నారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూ నగర్‌లో ఫించన్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ ఎస్ఎస్ సుభాని, పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు, తోట బ్రహ్మస్వాములు, అబ్దుల్ మజీద్, పిల్లి కోటి, జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, షేక్ బడేమియా, దాసు తదితరులు పాల్గొన్నారు.



## మురికిపూడి గ్రామంలో పింఛన్లు పంపిణీ

**చిలకలూరిపేటరూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడుజవ్వాజి మదన్‌మోహన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంనకు ఒక రోజు ముందే లబ్దిదారులకు ఫించన్ల పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంజి శ్రీనివాస్, చెన్నుపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# 'బ్రహ్మాండ' రిలీజ్‌కు సిద్ధం!

మమత ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్లో ఆమని ప్రధాన పాత్రలో మమత సమర్పించు చిత్రం 'బ్రహ్మాండ' చిత్ర సహనిర్మాత దాసరి మమత మాట్లాడుతూ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫైనల్ మిక్సింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ఆడియోను రిలీజ్ చేస్తామని చెప్పారు, నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా .. అంతకుమించి చిత్రీకరించాడు. మా దర్శకుడు రాంబాబు ఇప్పటివరకు ఎవరు చూడని చత్తీస్గడ్, కర్ణాటక లొకేషన్‌లలో సినిమాను చిత్రీకరించాం ముఖ్యంగా ఆమని, బలగం జయరాం కొమురక్క గార్ల సహకారం మేము మరవలేము



అని చెప్పారు. ఆడియో రిలీజ్ అవ్వగానే సినిమా విడుదల చేస్తామని అన్నారు. చిత్ర దర్శకుడు రాంబాబు మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఒగ్గు కళాకారుల నేపథ్యంలో వారి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న చిత్రం ఇది. ఒగ్గు కథ తెలంగాణ జానపద కళారూపం. ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం. ఈ చిత్రకథ, స్క్రీన్ ప్లే ప్రేక్షకులను తప్పకుండా రంజింప చేస్తుంది. యాక్షన్స్ అన్ని డివోషనల్ థ్రిల్లింగ్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ వచ్చే విధంగా ఉంటాయి. నటీనటులు : ఆమని, బలగం జయరాం, కొమరక్క బన్నీ రాజు, కనీకావాధ్వ, చత్రపతి శేఖర్ అమిత్, దిల్ రమేష్, ప్రసన్నకుమార్, దేవిశ్రీ కర్తానందం తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' పొంగల్ సాంగ్ రిలీజ్

**విక్టరీ వెంకటేష్,** బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కొలాబరేషన్‌లో హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' మొదటి రెండు పాటలు చార్ట్ బస్టర్ కావడంతో థర్డ్ సింగిల్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. కాన్సెప్ట్ వీడియో, ప్రోమో థర్డ్ సింగిల్ కోసం చాలా క్యురియాసిటీని క్రియేట్ చేసింది. ఫైనల్ గా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫెస్టివ్ బ్యాంగర్ థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ ట్రాక్ పొంగల్ స్ఫూర్తిని క్యాప్చర్ చేసింది. వెంకటేష్, మైపిలో రోహిణి సోరట్, భీమ్స్ సిసిరోలియో ఎనర్జిటిక్ వోకల్స్‌తో అదరగొట్టారు. భీమ్స్ దీరి అవతార్ ఆలాపనతో పాట ప్రారంభమైయింది, జనవరి చలి వాతావరణం, రంగోలీ వంటి సంక్రాంతికి ముందు జరిగే ఉత్సవాలతో సీన్‌ని అద్భుతంగా సెట్ చేసింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి పండుగను ఘనంగా జరుపుకుంటూ ఫ్రేమ్‌లోకి అడుగుపెట్టినప్పుడు ఎనర్జీ అదిరిపోయింది. ఈ పాట రూరల్ పొంగల్ వేడుకలను అందంగా ప్రజెంట్ చేసింది. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యం పండగ ప్రాముఖ్యతను, ఐక్యత, వేడుకలను అద్భుతంగా వర్ణించింది.

వెంకటేష్ ఎలక్ట్రిఫైయింగ్ పెర్ఫార్మెన్స్ ట్రాక్‌కి ఎనర్జిటిక్ టచ్‌ని యాడ్ చేసింది, వెంకటేష్, భీమ్స్ సిసిరోలియో, మయిపిలో రోహిణి సోరట్‌లు తమ డైనమిక్ వోకల్స్ ఆకట్టుకున్నారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ అద్భుతమైన పండుగ మూడ్‌కు పెర్ఫెక్ట్‌గా వుంది, వెంకటేష్, ఇద్దరు హీరోయిన్స్ సాంప్రదాయ వస్త్రధారణలో ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అదరగొట్టారు. గ్రామీణ సంస్కృతిని వర్ణించే గ్రాండ్ సెట్, సాంగ్‌కి కలర్ ఫుల్ వైబ్‌ని యాడ్ చేసింది, పొంగల్



ఉత్సవాల్లో ఆడియన్స్‌ని ముంచెత్తుతుంది. గ్రాండ్ ప్రొడక్షన్ డిజైన్‌తో కూడిన ఈ ట్రాక్ పర్ఫెక్ట్ పొగల్ సాంగ్‌గా సీజన్‌కు సరైన టోన్‌ను సెట్ చేస్తుంది. ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎ.ఎస్.ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. తమ్మిరాజు ఎడిటర్, స్క్రీన్ ప్లే: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ. యాక్షన్ సన్నివేశాలకు రియల్ సతీష్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా గ్రాండ్ గా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్ మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి.

# పోకిరి నుంచి 'నా గుండె జారిపోయిందే' సాంగ్ లాంచ్



**వరుణ్ రాజ్** స్వీయ నిర్మాణంలో, ఆయన హీరోగా నటిస్తున్న సినిమా పోకిరి. ఈ సినిమాలో మమతా హీరోయిన్ కాగా, వికాస్ దర్శకులు. వరుణ్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా, ఈ సినిమాలో నుంచి మొదటి పాటని విడుదల చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్ర యూనిట్ సినిమా గురించి విశేషాలు పంచుకున్నారు. హీరోయిన్ మమత మాట్లాడుతూ, "ఇది నా ఫస్ట్ ఎక్స్పీరియన్స్. డైరెక్టర్ వికాస్ గారికి, వరుణ్ గారికి థాంక్స్. ఈ సినిమా గురించి చెప్పాలంటే యూనిటీ గుర్తొస్తుంది. ఇదొక మంచి సినిమా. అందరూ ఈ సినిమా ని ఆదరించాలని కోరుకుంటున్నాను." అన్నారు.

డైరెక్టర్ వికాస్ మాట్లాడుతూ, మేము స్టోరీ లైన్ రాసుకున్నప్పటి నుంచి పోకిరి అనే టైటిల్ అనుకున్నాం. వేరే టైటిల్స్ పెడదాం అనుకున్నా పోకిరినే సెట్ అవుతుందని ఈ టైటిల్ సెట్ చేసుకున్నాం. కథ రాసుకున్నప్పటి నుంచి ఈ సినిమా మీద చాలా కేర్ తీసుకున్నాం. ఈ సినిమా బాగా హిట్ అవుతుందని నమ్ముతున్నాం" అన్నారు. హీరో, నిర్మాత వరుణ్ రాజ్ మాట్లాడుతూ, ఈ సినిమా తో గట్టిగా హిట్ కొడతాం. ఈ సినిమా హిట్ అవుతుందని మాకు కాన్ఫిడెన్స్ ఉంది. నేను పవన్ కళ్యాణ్ అభిమానిని. నేను చిరంజీవికి మహేష్ బాబుకి కూడా అంతే అభిమానిని. ఈ సినిమా టైటిల్‌లోనే దమ్ముంది. పోకిరికి ఓనర్ మహేష్ బాబు. మేమంతా అభిమానులం అంతే!

మ్యూజిక్ డైరెక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి పని చేయడం చాలా సంతోషంగా ఉంది. నేను మాట్లాడటం కన్నా నా మ్యూజిక్ మాట్లాడితే బాగుంటుంది అని ఆశిస్తున్నాను. మా సినిమా హిట్ అవుతుందని ఆశిస్తున్నాను" అన్నారు. బ్యానర్: రాజా మూవీస్, టైటిల్: పోకిరి, దర్శకుడు: వికాస్, నిర్మాత: వరుణ్ రాజు, సమర్పకులు: ప్రమోద్ రాజు, బ్యానర్ : రాజుల మూవీస్, హీరో: వరుణ్ రాజు, హీరోయిన్: మమతా రెడ్డి, సంగీతం: ఉదయ్ కిరణ్, గిరీ, కెమెరా: వెంకీ, వంశీ నటీనటులు: చిత్రమ్ శ్రీను, సూర్య, గంగవ్వ, బెనర్జీ, సత్య ప్రకాష్ తదితరులు. పి ఆర్ ఓ : మధు విఆర్.




# 'బాపు' ఫస్ట్ లుక్ లాంచ్



**కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ** తన మూడవ ప్రొడక్షన్‌ని అనౌన్స్ చేసింది, ఇది డార్క్ కామెడీడ్రామా, హ్యూమర్, ఎమోషన్స్ యూనిక్ బ్లెండ్‌తో ప్రేక్షకులను అలరించనుంది. బ్రహ్మాజీ లీడ్ రోల్స్‌లో ఒకరుగా నటిస్తున్న ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కథలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈరోజు హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి 'బాపు' ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. పోస్టర్‌లో హాయిగా డైనింగ్ చైర్‌లో కూర్చున్న ఓ తండ్రి చుట్టూ ఒక కుటుంబం గుమిగూడి, అతనికి ఇష్టమైన వంటకాలను వడ్డించడం కనిపిస్తోంది, ఫ్యామిలీ మెంబర్స్ డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపించడం ఆసక్తికరంగా వుంది. బాపు నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఓ వ్యవసాయ కుటుంబం యొక్క ఎమోషనల్ జర్నీగా వుంటుంది. ఓ కుటుంబ సభ్యుడు ఇతరుల మనుగడ కోసం తమ జీవితాన్ని త్యాగం చేయవలసి వచ్చినప్పుడు ఫ్యామిలీ డైనమిక్స్ ఎలా మారుతుందో డార్క్ కామెడీ, హ్యూమర్, ఎమోషనల్ గా హత్తుకునే నెరేటివ్ తో సినిమా ఉండబోతోంది.

కొంత గ్యాప్ తర్వాత బ్రహ్మాజీ లీడ్ రోల్ లో నటించడంతో 'బాపు' పై ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. బ్రహ్మాజీతో పాటు ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, అవసరాల శ్రీనివాస్ వంటి అనుభవజ్ఞులైన నటులను కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ మంచి ఎమోషనల్ ఇంపాక్ట్ తో ఉంటుంది.

ఈ చిత్రానికి వాసు పెండెం డీవోపీగా పని చేస్తున్నారు. ఆర్ఆర్ ధృవన్ మ్యూజిక్ అందిస్తున్నారు. అనిల్ ఆలయం ఎడిటర్. డార్క్ హ్యూమర్, ఎమోషనల్ డెప్త్, ప్రతిభావంతులైన నటీనటులు కలయికలో వస్తున్న ఈ చిత్రం అందరినీ అలరించేలా ఉంటుంది.

నటీనటులు: బ్రహ్మాజీ, ఆమని, అవసరాల శ్రీనివాస్, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఎగుర్ల, రాచ రవి, గంగవ్వ.
నిర్మాతలు: రాజు, సిహెచ్. భాను ప్రసాద్ రెడ్డి,
రచన, దర్శకత్వం: దయా,
సంగీతం: ఆర్ఆర్ ధ్రువన్, సినిమాటోగ్రఫీ: వాసు పెండెం, ఎడిటింగ్: అనిల్ ఆలయం, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీపాల్ మాచర్ల లిరిక్స్: శ్యామ్ కాసర్ల
కాస్ట్యూమ్ డిజైనర్: మైథిలి సీత
పీఆర్వో: వంశీశేఖర్,
పబ్లిసిటీ డిజైన్: వివేక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: భరత్ రెడ్డి.

# అభిమానులకు రాకింగ్ స్టార్ యష్ హృదయపూర్వక లేఖ...

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి




**రాకింగ్ స్టార్ యష్..** కె.జి.యఫ్ ఫ్రాంచైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్ డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు. అభిమానులకు తన హృదయంలో ప్రత్యేకమైన స్థానం ఇచ్చిన ఈయన వారికి ఓ ప్రత్యేకమైన లేఖను రాశారు. ఈ ఏడాది ముగుసున్నందున అందరూ వేడుకలను నిర్వహించుకునే వారు, అలాగే తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకునే అభిమానులు అందరూ ఆరోగ్యం, భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలని యష్ లెటర్‌లో పేర్కొన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనటం కంటే అభిమానులు వారి గొప్ప లక్ష్యాలను చేరుకుంటున్నారని తెలిసి ఎంతో ఆనందపడుతున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. యష్ తన అభిమానులను ఉద్దేశించి రాసిన హృదయపూర్వక లేఖలో ప్రేమను వ్యక్త పరిచే విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను ఆయన గుర్తు చేసుకున్నారు.

ఈ ఏడాది ప్రారంభంలో యష్ పుట్టినరోజు సందర్భంగా.. కర్ణాటకలో గదగ్ జిల్లాలో ముగ్గురు అభిమానులు భారీ కటౌట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో యష్ ప్రమాదంలో చనిపోయిన అభిమానుల కుటుంబాలను ప్రత్యేకంగా వెళ్లి కలిసి నివాళులు అర్పించటమే కాకుండా, ఆ కుటుంబాలకు మద్దతుగా ఉంటామని తెలియజేశారు. ఈ ఘటన తర్వాత తనకు బ్యానర్స్‌ను కట్టటం, ప్రమాదకరమైన బైక్ చేజింగ్‌ల్లో పాల్గొనటం, నిర్లక్ష్యపు సెల్ఫీలు తీసుకోవటం మానుకోవాలని యష్ అభిమానులకు రిక్వెస్ట్ చేశారు. ఇలాంటి చర్యలు చేయటమనేవి.. నిజమైన అభిమానాన్ని చూపినట్లు కాదని ఆయన పేర్కొన్నారు.

మీరు నా నిజమైన అభిమాని అయితే మీ పనిని మీరు శ్రద్ధగా చేయండి, మీ జీవితం మీదే, సంతోషంగా ఉండండి, విజయవంతంగా ముందుకెళ్లండి అని మీడియాలో తన అభిమానులకు యష్ రిక్వెస్ట్ చేశారు. 2019లో ఓ అభిమాని యష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన్ని కలవాలనుకుని, కలవలేకపోయారు. దీంతో సదరు అభిమాని ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. ఆ సందర్భంలోనూ ఇలాంటి చర్యలు సరైనవి కావని అభిమానులకు యష్ విజ్ఞప్తి చేశారు. త్వరలోనే తన పుట్టినరోజు రానున్న సందర్భంగా ఈసారి యష్, తన అభిమానుల భద్రతకోసం ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. వారు సురక్షితంగా ఉండటమే తనకు లభించిన గొప్ప బహుమతి అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. యష్ ప్రస్తుతం టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్ సినిమా చేస్తున్నారు. ఈ భారీ ప్రతిష్టాత్మకమైన ఎంటర్‌టైనర్‌ను కె.వి.ఎన్.ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో వెంకట్ కె.నారాయణ, యష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# 'భైరవం' ఫస్ట్ సింగిల్ 'ఓ వెన్నెల' 3న రిలీజ్



**బెల్లంకొండ సాయి శ్రీనివాస్,** నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి.

ఇప్పుడు మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌నికి స్టార్ట్ చేస్తున్నారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా'భైరవం' ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ జనవరి 3న రిలీజ్ చేస్తున్నారు. సాంగ్ ఎనౌన్స్ మెంట్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్ అండ్ మ్యాసీ అవతార్‌లో కనిపించడం అదిరిపోయింది. అదితి శంకర్ పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకున్నారు. పోస్టర్‌లో ప్రజెంట్ చేసిన మాస్ డ్యాన్స్ మూమెంట్ కట్టిపడేసింది. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు.

# స్టన్నింగ్ లుక్స్‌లో యంగ్ బ్యూటీ..



**నేచురల్ స్టార్ నాని** నటించిన 'కృష్ణగాడి వీర ప్రేమ గాధ' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన మెహ్రీన్ పిర్జాదా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ బ్యూటీ.. తన ఫస్ట్ మూవీతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా 'మహానుభావుడు', 'రాజా ది గ్రేట్', 'జవాన్', 'ఎఫ్2', 'కవచం', 'ఎంత మంచివాడవురా', 'అశ్వత్థామ', 'మంచి రోజులు వచ్చాయి', 'ఎఫ్3' వంటి సినిమాల్లో నటించి అలరించింది. కానీ అనుకున్నంత స్టార్ డమ్ అయితే రాలేదు. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే ఎంగేజ్‌మెంట్ చేసుకుని షాక్ ఇచ్చింది ఈ అమ్మడు. కానీ కొన్ని నెలలకే నిశ్చితార్థం క్యాన్సిల్ అయిందని ప్రకటించింది. ఆ తర్వాత బక్క చిక్కిపోయి కనిపించిన ఈ భామ ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్‌లోకి వస్తోంది. ప్రస్తుతం సినిమా ఆఫర్లు లేక సోషల్ మీడియాకే పరిమితం అయింది. అక్కడ నిత్యం లేటెస్ట్, హాటెస్ట్ ఫొటోలు షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా మెహ్రీన్ తన ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. అందులో రెడ్ కలర్ డ్రెస్‌లో హాట్ లుక్స్‌తో ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక వీటిని చూసిన నెటిజన్లు వావ్ లుకింగ్ లైక్ ఎ హాట్ మిర్చి అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

1-Pg5.qxd:1-1Pg5.qxd 01/01/01 8:33 AM Page 1



# 2025కు ప్రపంచమంతా అపూర్వ స్వాగతం




**పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి దీవుల్లో తొలుత కొత్త సంవత్సర వేడుకలు న్యూజిలాండ్ చాతమ్ దీవుల్లో ఆనందడోలికలు**

**వెల్లింగ్టన్, డిసెంబరు 31:** ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్ర. అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని కొత్త అడుగులు వేయడానికి సిద్ధమవుతున్నాం. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త యేడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే (మ.3.30గం.) నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ (మ. 3.45 గం.) 2025లోకి ప్రవేశించింది.

**కొత్త యేడాదిలోకి న్యూజిలాండ్:** న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆనందోత్సహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.


**ఏయే దేశాల్లో ఎప్పుడు:** ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలయింది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెట్టింది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త యేడాదిలోకి ప్రవేశించాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి.

**ఒకేసారి 43 దేశాల్లో..**
సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తోపాటు శ్రీలంకలోనూ జనవరి 1వ స్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త యేడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ వంటి ఐరోపా దేశాలతోపాటు కాంగో, అంగోలా, కామెరూన్ వంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి.

**చివరగా అక్కడే..** భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త యేడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు.

**ఇవి ప్రత్యేకం..** రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఒకటి జనవరి 1 (గ్రెగెరియన్ క్యాలెండర్ ప్రకారం), రెండోది జనవరి 14 (పాత జూలియన్ క్యాలెండర్ ప్రకారం). ఇక నూతన సంవత్సరాన్ని జనవరి 1న జరుపుకోని దేశాల్లో చైనా, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్, వియత్నాం ఉన్నాయి. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.

## ఇవే 2024 ఆఖరి సూర్యాస్తమయాలు వివిధ ప్రాంతాల్లోని అరుదైన దృశ్యాలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** 2024 యేడాదికి సంబంధించి సూర్యుడు ఆఖరి అస్తమిస్తున్నాడు. న్యూజిలాండ్ సహా తూర్పు దేశాల్లో ఇప్పటికే సూర్యుడు అస్తమించగా మన దేశంలోనూ ఈశాన్య రాష్ట్రాల్లో, అసోం, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో సూర్యుడు అస్తమించాడు. 'పరుగులు పెడుతది కాలమూ.. నీకోసం ఆగదు ఏ క్షణమూ' అన్నట్లుగా సెకన్లు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలు ఇలా కాలం కదిలిపోతూనే ఉంటుంది. సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు ఒకదాని వెంట ఒకటి నిర్విరామంగా జరుగుతూనే ఉంటాయి. మనం ఎక్కడ ఆగినా.. కాలం మాత్రం ఎవరి కోసం ఆగకుండా పరుగులు పెడుతూనే ఉంటుంది. ఓ యేడాది గడిచిపోయింది.మరో సంవత్సరం కొత్తగా వచ్చి చేరుతుంది. ఇలా ఇప్పటివరకు క్రీస్తు శకంలో 2024సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు ప్రపంచ దేశాలు 2025వ యేడాదికి ఘనంగా స్వాగతం పలుకుతున్నాయి.




## 7 నుంచి స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం

### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 31 ప్రభాతవార్త:** జనవరి 7వ తేదీ నుంచి అంతరిక్షంలో స్పేడెక్స్ ఉపగ్రహాలు అనుసంధానం కార్యక్రమం చేపడుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి జరిగిన పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టి ఉన్నారు. ఇందుకు సంబంధించి ఉపగ్రహాలను రాకెట్ విడిచిపెట్టిన దృశ్యాలు ఇస్రో విడుదల చేసింది. ఇప్పుడు వాటి మధ్య కొంతదూరం కనిపిస్తోంది. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఈ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసే విధంగా పరిశోధనలు ప్రారంభిస్తారు. జనవరి 7 తర్వాత ఒక్కసారి గాని మళ్లీ వాటిని విడదీసి మరికొన్నిసార్లు అనుసంధానం అయ్యేలా పరిశోధనలు చేపట్టనున్నారు. ఇదిలావుంటే జనవరిలోనే శ్రీహరికోట నుంచి 100వ రాకెట్ ప్రయోగం చేపడతామని ఇస్రో ఛైర్మన్ స్పష్టం చేశారు. జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ షార్ చరిత్రలో 100వ రాకెట్‌గా గుర్తుండిపోనుంది.



## మన్మోహన్‌కు బంగ్లా తాత్కాలిక ప్రధాని నివాళి

**ఢాకా, డిసెంబరు 31:** భారత మాజీ ప్రధాని ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్ మరణం పట్ల బంగ్లాదేశ్ తాత్కాలికప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ సంతాపం ప్రకటించారు. ఈమేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఢాకాలో భారత హైకమిషన్‌ను సందర్శించినయూనస్ అక్కడ మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాసారు. మన్మోహన్‌సింగ్ ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగాయి. మన్మోహన్ పెద్దకుమార్తె ఉపీందర్‌షింగ్‌తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కూడా కుటుంబసభ్యులు యమునానదిలో కలిపారు. మజ్నుకా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్‌వద్ద సిక్కు సాంప్రదాయాలను అనుసరించి ఆయన అస్తికలు నిమజ్జనం అయ్యాయి. కాగా దేశ విదేశాల్లో కూడా మన్మోహన్ మృతికి ఆయా ప్రభుత్వాలు,అ ధినేతలు సంతాప సందేశాలు ప్రకటించారు.

## ఎన్నికల్లో ప్రజలకు మాత్రమే ప్రమేయం ఉండాలి



**సోషల్ మీడియా యాజమాన్యాలకు ఆ ఛాన్స్ ఇవ్వొద్దు : ఎలాన్ మస్క్‌కు జర్మనీ ఛాన్సలర్ కౌంటర్**

**బెర్లిన్, డిసెంబరు 31:** ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో సోషల్ మీడియా అధినేతలు నిర్ణయించకుండా చూసుకోవాలని జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 23న జరిగే ఎన్నికల్లో పూర్తిగా జర్మన్ ప్రజల ప్రమేయం మాత్రమే ఉండాలని పిలుపునిచ్చారు. అతివాద పార్టీ ఆల్టర్‌నేటివ్ ఫర్ డౌచ్‌లాండ్‌కు టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని షోల్జ్ టెలివిజన్ ప్రసంగం చేశారు. జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్డ్ పార్లమెంటు విశ్వాసం కోల్పోయిన విషయం తెలిసిందే. 733 మంది సభ్యులు ఉన్న సభలో ఇటీవల ఓటింగ్ జరగ్గా.. ఆయనకు అనుకూలంగా కేవలం 207 ఓట్లే వచ్చాయి. వ్యతిరేకంగా 394 మంది ఓటేశారు. మెజారిటీకి 367ఓట్లు అవసరం. దాంతో అక్కడ ముందస్తు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 23న ఈ పోలింగ్ జరగనుంది. ఛాన్సలర్‌గా ఒలాఫ్‌షోల్జ్ తాత్కాలిక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీకి మస్క్ మద్దతు ఇవ్వడంపై ఆయన స్పందించారు. కుబేరుడి పేరు ప్రస్తావించకుండా ఎన్నికల్లో అవకత వకలను నిరోధించాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నకిలీ సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అది దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

## ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మరింత ముమ్మరం



**కీవ్, డిసెంబరు 31:** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ముమ్మరంచేసింది. మరికొద్ది గంటల్లోనే కొత్త సంవత్సరం వస్తుందని భావిస్తున్న తరుణంలో ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో మరోసారి విరుచుకుపడింది. కీవ్‌తోపాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగాచేసుకుని రాష్య భారీగా క్షిపణులు డ్రోణలను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్ట్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాసభవనాలు పాఠశాలలు వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. కాగా రష్యా దాడుల్లో తమదేశంలోని సుమారు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు వివరించారు.పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడటంతోమంటలు చెలరేగాయని అన్నారు. రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలిక సదుపాయాలపై భారీ దాడులుచేస్తోంది. క్రిస్మస్‌రోజున కూడా ఉక్రెయిన్‌లోన ఇపలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగాచేసుకని పుతిన్‌సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు.

## కన్యాకుమారిలో అద్భుత గ్లాస్ వంతెన ప్రారంభం

**పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన వంతెన**



**చెన్నై, డిసెంబరు 31:** ప్రపంచంలోనే అత్యంత అద్భుతంగా నిర్మించిన గ్లాస్ వంతెనను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌ప్రారంభించారు. కన్యాకుమారిలో వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువార్ విగ్రహాన్ని లింక్‌చేస్తూ నిర్మించిన ఈ గ్లాస్ వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించారు. పారదర్శకమైన గ్లాస్ ఉపరితలంతో సందర్శకులు అచ్చెరు వొందేలా ఈ వంతెనను నిర్మించారు. విల్లు ఆకారంలో నిర్మించిన ఈ వంతెనను స్టాలిన్ స్వయంగా తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టు చేసారు. ప్రారంభోత్సవం చేసిన అనంతరం ముఖ్యమంత్రి స్వయంగా ఆ వంతెనపై కొంత దూరం నడిచివెళ్లారు. కన్యాకుమారిలో ఈప్రాజెక్టును 37 కోట్లతో చేపట్టారు. తిరువళ్ల వార్ విగ్రహాన్ని దివంగడత ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి ఆవిష్కరించి 25 ఏళ్ల అయిన సందర్భంగా ఈ ప్రాజెక్టు నిర్మించారు. 77 మీటర్ల పొడవు, 10మీటర్ల వెడల్పుతో వివేకానంద రాక్, 133 అడుగుల తిరువళ్లువార్ విగ్రహ ప్రాంతాన్ని కలుపుతూ ఈ వంతెన నిర్మించారు. సముద్ర తీరంలో అలలు వచ్చిపడుతున్న కొద్దీ వాటి సామర్థ్యాన్ని కూడా తట్టుకునేవిధంగా ఈ వంతెనను నిర్మించినట్లు తమిళనాడు పర్యాటక శాఖ వెల్లడించింది.





## మహాకుంభ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ప్రయాగరాజ్, డిసెంబరు 31:** కొత్తసంవత్సరంలో జనవరి 13నుంచి 45 రోజులపాటు జరిగే మహా కుంభ్‌మేళాకు ప్రయాగరాజ్ సిద్ధం అవుతోంది. భక్తుల అవసరాలు,భద్రతకోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లుచేస్తోంది. కుంభ్‌మేళాలో పాల్గొనేవారి సంఖ్యను ఎప్పటికప్పుడు లెక్కించడంతోపాటు వారికి కావాల్సి న సౌకర్యాలను ఏర్పాటుచేయడంకోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నామని ఆ రాష్ట్రమంత్రి సురేష్‌ఖన్నా తెలిపారు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు 1.6 లక్షల టెంట్లు, 1.5 లక్షల మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కుంభ్‌మేళాకు వచ్చే భక్తులకోసం అన్ని సౌకర్యాలతో ఓ తాత్కాలిక ఆసుపత్రిని ఏర్పాటుచేసారు. కుంభ్‌మేళాకు ముందే ఈ ఆసుపత్రిలో వైద్యులు తొలిప్రసవంచేసారు.

గంగానది ఒడ్డును డేటా పట్టణంలో నివసిస్తున్న సోనమ్ అనే 20 ఏళ్ల మహిళకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులుప్రయాగరాజ్‌లోని తాత్కాలిక ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం ఆమెకు మగబిడ్డ పుట్టాడని వైద్యులు తెలిపారు. కుంభ్‌మేళా జరిగే చోట పుట్టినందున చిన్నారికి మహాకుంభ్‌గా నామకరణంచేసారని చెప్పారు. ఇదిలా ఉంటే ఈసారి మహాకుంభ్‌మేళాకు సుమారు 40 కోటమలందికిపైగా భక్తులు, యాత్రీకులు రావచ్చని అంచనా. గతంలోజరిగిన కుంభ్‌మేళాకు 25 కోట్లమంది రాగా ఈసారి మహాకుంభ్‌కు 40 కోట్లకు తగ్గకుండా యాత్రీకులు రావచ్చని యుపి అధికారులు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది.

## దల్లేవాల్ చికిత్సకు ఇంకెన్నిరోజులు వ్యవధి కావాలి?

### పంజాబ్ ప్రభుత్వంపై మండి పడిన సుప్రీం





**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** రైతుల డిమాండ్ల సాధన కోసం రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ 36 రోజులుగా నిరవధిక నిరసన కొనసాగిస్తున్న సంగతి ఎతలిసిందే. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తగిన వైద్యసాయం అందచేయాలని ఈనెల 20న సుప్రీంకోర్టు పంజాబ్‌ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. దల్లేవాల్‌కు వైద్యసాయం అందించడానపికి తమకు మరింత గడువుకావాలని ప్రభుత్వం కోరడంతో అందుకు అంగీకరించిన న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2కి వాయిదావేసింది దల్లేవాల్‌కు వైద్యసాయం అందించడానికి ప్రభుత్వానికిమరికొంత సమయం ఇచ్చింది. పంటల కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతునేత జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్ హరియానా సరిహద్దుల్లోని ఖనౌరీ శిబిరం వదనద నిరవధిక నిరసన దీక్ష చేపట్టారు. దీంతో రోజురోజుకీ ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో వైద్యసాయం అందించాలని సుప్రీం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించేందుకు వెళితే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని, కనీసం ఐవి ఫ్లుయిడ్స్ అయినా ఇచ్చేందుకు వీలు కలగడంలేదని పంజాబ్‌ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తంచేసింది. బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం తప్పకపోవచ్చని వివరించింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరింది. ప్రభుత్వ వినప్పం మేరకు కోర్టు మరో మూడు రోజుల సమయం ఇచ్చిందని పంజాబ్‌ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్‌సింగ్ అన్నారు. నిరసన తెలుపుతున్న రైతులతో అధికారులు చర్చలు జరుపుతున్నారని, దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తరలించేందుకుప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. డిసెంబరు 28న జరిపిన విచారణలో దల్లేవాల్‌ను ఆసుపత్రికి తరలించనందుకు పంజాబ్ సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 70 ఏళ్లకు పైబడిననేతకు వైద్యచికిత్స అందించడానికి అడ్డుపడుతున్న రైతు నేతల ఉద్దేశ్యం పైనా అనుమానాలు వ్యక్తం చేసింది. నిజంగా ఆయన క్షేమాన్ని కోరుకునే వారైతే అలా వైద్యసాయాన్ని అడ్డుకోబోరని స్పష్టం చేసింది. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవాలని సూచించింది.

# గతేడాది 'షార్' రాకెట్లతో కళకళ

## 2024 సింహావలోకనం



ఫిబ్రవరి 17న ప్రయోగించిన జిఎస్ఎల్‌వి-ఎఫ్14 రాకెట్, డిసెంబర్ 5న ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్, ఆగస్ట్ 16న ప్రయోగించిన ఎస్ఎస్ఎల్‌వి-డి3, జూలై 22న ప్రయోగించిన ఎటిఎల్‌వి రాకెట్

### విభిన్న ప్రయోగాలు..

**గగన్‌యాన్‌కు మరిన్ని పరిశోధనలు**

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 31 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం 2024 మొత్తం రాకెట్ ప్రయోగాలు, పరిశోధనలు, వివిధ ప్రత్యేక కార్యక్రమాలతో కళకళలాడింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ ఏడాది తక్కువ రాకెట్లు ప్రయోగించినప్పటికీ పరిశోధనలు ఎక్కువగా చేపట్టింది. ఒక్క షార్ మాత్రమే కాకుండా బెంగళూరు, చిత్రదుర్గ, త్రివేంద్రం, మహేంద్రగిరి, విశాఖపట్నం, కులశేఖరపట్టణం తదితర ప్రాంతాల్లోను ఇస్రో కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాయి. 2024 జనవరి 1న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి-సి58 రాకెట్ ద్వారా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి పంపించారు. ఫిబ్రవరి 17న ఇన్‌శాట్3డిఎస్ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్‌వి-ఎఫ్14 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించారు. ఫిబ్రవరి 21న గగన్‌యాన్‌కు సంబంధించి క్రయో ఇంజన్ పరీక్ష చేపట్టారు. ఆదిత్య-ఎల్1కు సంబంధించిన పరిశోధనలు నిర్వహించారు. ఫిబ్రవరి 27న శ్రీహరికోటలో మరిన్ని పిఎస్ఎల్‌వి రాకెట్లు తయారు చేసుకోవడానికి పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటి భవనాన్ని ప్రారంభించారు. ప్రధాని నరేంద్రమోడీ ఇస్రో ప్రాజెక్టులపై ఎంతో శ్రద్ధ చూపి 1800 కోట్లతో మూడు నూతన ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో కీలకమైన వ్యోమగాముల ఎంపిక, వారిని లోకానికి పరిచయం చేసే కార్యక్రమం కూడా ఫిబ్రవరిలోనే జరిగింది. దీనికితోడు శ్రీహరికోటతో పాటు మరో అంతరిక్ష ప్రయోగ కేంద్రం తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణానికి శ్రీకారంచుట్టారు. అక్కడ మినీ రాకెట్ ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. ఏప్రిల్ 9న స్కైరూట్ ప్రైవేటు వారి మోటారు పరీక్ష షార్‌లో విజయవంతంగా జరిపి ప్రైవేటు సంస్థల పెట్టుబడులను ఆహ్వానించారు. ఈ క్రమంలోనే పుష్పక్ ప్రయోగాన్ని బెంగళూరు సమీపంలో ఉన్న చిత్రదుర్గలో విజయవంతంగా జరిపి రీయూజబుల్ రాకెట్ల తయారీకి మరింత మార్గం సుగమం చేశారు. మే 30న ప్రైవేటువారి తొలి ప్రైవేటు లాంచ్ ప్యాడ్ ద్వారా శ్రీహరికోట నుంచి అగ్నిబాణ్ ప్రయోగాన్ని ఇస్రో సహకారంతో విజయవంతం చేశారు. దేశంలోని యువతకు స్పేస్ టెక్నాలజీపై ఆసక్తి కలిగించడానికి ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో యువికా కార్యక్రమం జరిపారు. జూన్‌లో రీయూజబుల్ పరిశోధనలతో ఇస్రో హ్యాట్రిక్ సాధించింది. జూలై 22న తక్కువ బరువుతో రాకెట్ల ప్రయోగం చేసే విధానానికి ఎటిఎల్‌వి అనే చిన్న రాకెట్ల ప్రయోగం విజయవంతంగా జరిపారు. ఆగస్టు 13న శ్రీహరికోటకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చి శాస్త్రవేత్తలే అసలైన హీరోలంటూ కొనియాడారు. సాధారణంగా బెంగళూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆగస్టు 15న షార్‌లో జెండా ఎగురవేశారు.

**బుల్లి రాకెట్ ప్రయోగం సక్సెస్**
ఆగస్టు 16న ఎస్ఎస్ఎల్‌వి-డి3 పేరుతో బుల్లి రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించి ఇఓఎస్08 ఉపగ్రహాన్ని కక్ష్యకు పంపించారు. ఇదే నెలలో జాతీయ స్పేస్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సెప్టెంబర్ 18న ఇస్రోకు మళ్లీ కొన్ని వేల కోట్ల ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నామని పార్లమెంటులో ప్రకటించారు. చంద్రునిపైకి వెళ్లడం కాకుండా తిరిగి వచ్చే ప్రయోగాలు చేపడతామని ప్రకటించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. అక్టోబర్‌లో నుంచి శ్రీహరికోటతో పాటు వివిధ చోట్ల అంతరిక్ష వారోత్సవాలు జరిపారు. నవంబర్ 19న భారత్ శాస్త్రవేత్తలు తయారు చేసిన 4,700 కిలోల బరువు ఉన్న జిశాట్20 ఉపగ్రహాన్ని ఎలాన్‌మస్క్ రాకెట్ ద్వారా కక్ష్యలోకి చేర్చారు. డిసెంబర్ 5న పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్‌ను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించి ప్రోబా3 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చారు. అదే నెల 30వ తేదీన షార్ నుంచి 99వ రాకెట్ పిఎస్ఎల్‌వి-సి60 ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలతో పాటు 24 సూక్ష్మ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. ఇక దీనిపై మరిన్ని విస్తృత పరిశోధనలు జరగాల్సి ఉంది. ఈ ఏడాది ఇస్రో టీమ్ ఎన్నో అంతర్జాతీయ అవార్డులను అందుకుంది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వరల్డ్ స్పేస్ అవార్డును తీసుకున్నారు. మొత్తంమీద విభిన్న రాకెట్ల ప్రయోగాలు, విస్తృత పరిశోధనలతో ఇస్రో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.

## ప్రధాని మోడీ కుమార్తె, అల్లుడినంటూ పలువురిని మోసగించిన జంట

### అరెస్టు చేసిన ఒడిశా పోలీసులు



**భువనేశ్వర్, డిసెంబరు 31:** అడ్డదారిలో రూ.కోట్లు సంపాదించేందుకు ఓ జంట ఏకంగా ప్రధాని మోడీ కార్యదర్శి పేరునే ఉపయోగించుకుంది. ప్రధాని వ్యక్తిగత కార్యదర్శి పికె మిశ్రా కుమార్తె, అల్లుడిగా చలామణి అవుతూ పలువురిని మోసం చేసి అడ్డంగా దొరికిపోయారు. తాజాగా వారిని ఒడిశా పోలీసులు అరెస్టు చేసినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఒడిశాలోని ప్రముఖ నేతలు, ఉన్నతాధికారులతో తమకు దగ్గరి సంబంధాలున్నాయంటూ హన్సితా అభిలిప్సా, అనిల్ మహంతి జంట పలువురు బిల్డర్లు, వ్యాపారులను మోసగించారు. భువనేశ్వర్‌లోని ఇన్ఫోసిటీ ప్రాంతంలో ఒక విలాసవంతమైన కార్యాలయాన్ని నిర్వహిస్తూ తమకున్న పరిచయాలతో టెండర్లు ఇప్పిస్తామంటూ మాయ మాటలు చెప్పేవారు. ప్రముఖులతో దిగినట్లుగా ఉన్న ఫొటోలను చూపించి బాధితులను నమ్మించే ప్రయత్నం చేశారు. అలా వారి నుంచి భారీ మొత్తంలో సొమ్ము గుంజేవారు. అయితే వీరి చేతిలో మోసపోయిన ఓ గనుల వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ జంట బండారం బయటపడింది. అభిలిప్సా ప్రధానంగా మైనింగ్, నిర్మాణ, ప్రముఖ సంస్థలకు చెందిన ధనవంతులను టార్గెట్ చేసేదని పోలీసులు వెల్లడించారు. సందర్భాన్ని బట్టి సంపన్నులు, ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల భార్యగా చలామణి అయ్యేది. తాను ప్రభుత్వం తీసుకునే కీలక నిర్ణయాలను ప్రభావితం చేయగలనని నమ్మించేది. మాకున్న విశ్వసనీయ సమాచారం మేరకు హన్సితా, అనిల్ పీకే మిశ్రా సమీప బంధువులుగా పలు వురిని బురిడీ కొట్టించారు. వారిపై డిసెంబర్ 26న కేసు నమోదైంది అని అడిషనల్ డిసిపి స్వరాజ్ వెల్లడించారు. ఈ జంట చేతిలో మోసపోయిన వారు ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.

01-01pg6exHMNWJQEP.qxd:01-01pg6exHMNWJQEP.qxd 01/01/01 10:07 AM Page 1



## కల్లుగీత కులాలకు 10 శాతం మద్యం షాపులు సిఎం చంద్రబాబు



### 340 షాపులకు వారం రోజుల్లో నోటిఫికేషన్ ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష

**విజయవాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, బలిజ, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు. ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సిఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## డిఎస్‌సి 98 లో బిసి, ఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**విజయవాడ, డిసెంబర్ 31, ప్రభాత'వార్త' :** 98 డిఎస్‌సి నియామకాల్లో బిసి, ఎస్సీ అభ్యర్థులకు రూల్ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయని గత వైసిపి ప్రభుత్వం బిసి,ఎస్సీ వికలాంగుల అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేసిందని ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ విమరి్శంచారు. వారికి కనీసం ఇప్పుడైనా న్యాయం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన కోరారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం అసెంబ్లీలో 1998 డిఎస్‌సిలో ఇంకా 594 పోస్టులున్నాయని వెల్లడించడం హర్షణీయమని దీనిపై మంత్రి నారా లోకేష్ మానవతాదృక్పథంతో స్పందించి నా యయం చేయాలని వినతించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు రమణ, చిన్ని కృష్ణ, రాజశేఖర్ లు ప్రసంగించారు.




మీడియాతో మాట్లాడుతున్న అంగిరేకుల వరప్రసాద్

## బార్‌లో గొడవపడ్డ ఇద్దరు తహసీల్దార్లపై వేటు

**చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ఓ లేవుట్ అప్రూవల్ విషయమై చిత్తూరులోని ఓ బార్‌లో ఘర్షణ పడిన ఇద్దరు తహసిల్దార్లపై కలెక్టర్ సుమిత్‌కుమార్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు గంగవరం తహసిల్దారు శివ, పెద్దపంజాణి తహసిల్దారు ప్రసన్నలు సోమవారం చిత్తూరులోని ఓ బార్‌లో మద్యం సేవిస్తుండగా అక్కడికి చిత్తూరుకు చెందిన గంగవరం పరిసరాల్లో రియల్ ఎస్టేట్ చేస్తున్న కృష్ణకుమార్ వచ్చాడు. ఆ బార్‌లో మద్యం సేవించిన తహసిల్దార్లు ఇద్దరు కృష్ణకుమార్ లేవుట్‌కు సంబంధించిన విషయాలు లేవనెత్తడంతో మామూళ్ళ విషయంలో ఘర్షణ పడ్డారు. అప్పటికే మద్యం మత్తులో వున్న ఇద్దరు తహసిల్దార్లు కృష్ణకుమార్‌పై విరుచుకుపడటంతో కృష్ణకుమార్ వారి నుండి తప్పించుకుని బార్ నుండి వెలుపలికి వచ్చేశాడు. కృష్ణకుమార్ బార్ నుండి వెలుపలికి వచ్చిన తహసిల్దార్లు కృష్ణకుమార్ ఫోన్‌కు ఫోన్ చేసి బార్‌కు వచ్చి వెళ్ళిపోతే ఎలా! చెప్పినట్లు విను! ముందు బార్ పైకి రా! అంటూ బూతులు మాట్లాడటం ప్రారంభించారు. తహసిల్దార్లు ఫోన్‌లో మాట్లాడిన బూతు మాటలు సైతం వైరల్ అయ్యాయి. గంగవరం, పెద్దపంజాణి మండలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న తనను ఇద్దరు తహసిల్దార్లు వేధిస్తున్నారని, దేనికి పడితే దానికి డబ్బులు అడుగుతున్నారని, ఎంత ఇచ్చినా మరింత కావాలని బెదిరింపులకు పాల్పడు తున్నారని కృష్ణకుమార్ వాపోయాడు. ఈ విషయంపై వార్తలు రావడంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పందించి తహసిల్దార్లు శివ, ప్రసన్నలపై సస్పెన్షన్ వేటు వేశారు.

## నేటి నుండి వాణిజ్య పన్నుల శాఖలో బయో మెట్రిక్

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ,గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ నెట్ వర్క్(జియస్‌టియస్) సహకారంతో కొత్తగా బయోమెట్రిక్ ముఖ ప్రామాణిక(బయోమెట్రిక్ ఫేస్ అథెంటికేషన్) సదుపాయాన్ని నేటి నుండి అమల్లోకి తీసుకొస్తున్నట్లు వాణిజ్య పన్నుల ఛీఫ్ కమీషనర్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సరికొత్త బయోమెట్రిక్ ముఖ ప్రామాణిక సదుపాయ ప్రధానోద్దేశ్యం ధృవీకరణకు సంబంధించిన పరిశీలన ప్రక్రియను క్రమబద్ధీకరించి, జీఎస్టీ రిజిస్ట్రేషన్ దశలోనే నకిలీ చెల్లింపుదారులను గుర్తించి వారిని నిరోధించడమని తెలిపారు. తద్వారా నకిలీ ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి)తో దుర్వినియోగాలకు పాల్పడకుండా వ్యవస్థను కాపాడటమే ఈ శాఖ లక్ష్యమని తెలిపారు. ఆధార్ వివరాలను దుర్వినియోగం చేయకుండా అలాగే నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించకుండా ఈ ఆధునీకరించిన భద్రతా వ్యవస్థ తోడ్పాటు కల్గిస్తుందని, అదే సమయంలో అమాయకులైన వ్యక్తులకు సంబంధించిన ఆధార్ వివరాలను వేరొకరు దుర్వినియోగం చేయకుండా కాపాడుతూ,చట్టబద్ధమైన పన్ను చెల్లింపుదారులు మాత్రమే ఈ సిస్టంలో నమోదయ్యే భరోసా కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం,ఎపిలో ఉన్న 12 .జియస్‌టి సేవా కేంద్రాల్లో పన్ను చెల్లింపుదారుల వేలిముద్రలు లేదా ఐరిస్ స్కానర్‌నుపయోగించి బయోమెట్రిక్ ప్రామాణికతను పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే, పన్ను ఎల్లింపుదారులకు మరింత సులభంగా అందుబాటులో ఉండేలా,జియస్టఇయస్ ఆండ్రాయిడ్ డివైజ్(మొబైల్ ఫోన్లు లేదా టాబ్)లకు అనుకూలంగా ప్రత్యేకించి ఒక మొబైల్ యాప్ అభివృద్ధి చేసామని తెలిపారు. ఈ కొత్త యాప్ జీయస్కేఎ కేంద్రాల్లోని బయోమెట్రిక్ ప్రామాణికత అధికారులు(బీఎఓ) ఇకపై ఎలాంటి హార్డ్‌వేర్ డివైజ్‌ల అవసరం లేకుండా పరిశీలన ప్రక్రియను పూర్తిచేస్తారని,ఈ కొత్త మొబైల్ యాప్ బీఎఓలకు లాగిన్ అవ్వడానికి అనుమతిస్తుందన్నారు. తద్వారా ఆధార్ వివరాలను నమోదు చేయడంతో పాటు, ముఖ ప్రామాణికత, పరిశీలన కోసం ఫోటో తీసుకోవడం లాంటి ప్రక్రియ ఒకేసారి నిర్వహిస్తారని తెలిపారు. రెండు దశల్లోనే వెరిఫికేషన్: గతంలో బయోమెట్రిక్ పరిశీలన ప్రక్రియ మూడు దశలుగా నిర్వహించేవారని, ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టిన వెరిఫికేషన్ విధానంలో కేవలం రెండు దశల్లోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# గాలిలోకి విసిరిన రాయి ఎక్కడ!

## నిత్యం వేధించే ప్రశ్నతో నూతన సంవత్సరంలోకి

## (2024 రౌండప్)

### - 2024లో ప్రపంచమంతా అనూహ్య పరిణామాలు, రాష్ట్రీయంగా, జాతీయంగా భారీ మార్పులు
### - గతంలోంచి వర్తమానంలోకి ఆశగా అడుగులు

**విజయవాడ.డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** గాలిలోకి వేగంగా విసిరిన ఓ రాయి ఎక్కడ పడిందో ఏమైందో,వెతుకులాడితే దొరకుతుందా ?దొరకదా! ఇది నిత్యం వేదించే ప్రశ్న,మనకు మనం రేపటికి విస్తరించేందుకు చేసే ప్రతి ప్రయత్నంలో ఓ లక్ష్యం అందంగా కన్పించినా,.గమ్యం మాత్రం దృశ్యాదృశ్యం కన్పిస్తోంది.ఇది జీవన గమనంలో సాదృశ్యమైన సత్యం,మనం రోజు చూసే అంశాల్లో మార్పును మనస్సు కోరుకుంటుంది.కాలం పరుగులు తీయడం సహజమనుకున్నా,ఓ కోలమానం పెట్టుకుని వర్తమానం నుంచి భవిష్యత్తులోకి వెళ్తాం.నెరవేరుతుందో లేదో తెలియని ఆకాంక్ష,ఆయినా నిర్భరంగా అడుగులు వేస్తాం.ఇక్కడే మనం ఓ విషయం గమనించాలి."పాతనేను,కొత్త నేను నడుమ అస్సలు నేను' అనే విషయాన్ని మరిచిపోతాం.మన అస్దిత్వాన్ని విస్మరించి, ఉహాజనీత మవుతాం,జీవన సాగరంలో బతుకు నావను అలలను తోసుకుంటూ ముందుకు నడిపేస్తాం.అదిగో ఆ పరిస్దితుల్లోనే వస్తుంది" నూతన సంవత్సర ఆగమన" తలంపు.ఒక 2024లో జరిగిన వన్నింటిని తలుచుకుంటే ఎక్కడో ఏదో కలుక్కుమంటుంది.రాష్ట్రీయం,జాతీయంగా,అంత ర్జాతీయంగా ఎన్నో మార్పులు,అంతర్జాతీయంగా అనేక దేశాల్లో నెత్తుటి నరమేధాలు,పసితనం ఊసు మరువని వారిని సైతం తూటాల బలిచేసిన ఉదాంతాలు.జాతీయంగా అధికారం మళ్ళీ పాత కాపులే దక్కితే,ఉనికి కోసం ఉక్కిరి బిక్కిరి పోరు చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ప్రతిపక్షనాయకుడిగా ఎదిగారు.ఎన్‌డిఎ కూటమి అప్రతిహత విజయాలకు ఇండియా అడ్డకట్ట వేస్తున్నా, బొక్కబోర్లా పడుతుంది.రాష్ట్రీయంగా, జాతీయ,అంతర్జాతీయం ప్రకృతి విపత్తులు. అనారోగ్య సమస్యలు లక్షల్లో ప్రజల ప్రాణాలను బెట్టుకున్నాయి. అంతర్జా తీయంగా ఆలోచిస్తే 2024లో ప్రపంచంలోని చాలా దేశాల రాజకీయ ముఖచిత్రాలు మారిపోయాయి. కొంతమంది నాయకులు మళ్లీ అధికారం చేజిక్కించుకుంటే.. మరికొన్ని దేశాల్లో ఉన్న నాయకులను ప్రజలు గద్దె దించేశారు. రెండుసార్లు గెలిచిన తర్వాత ప్రభుత్వ వ్యతిరేకతను పక్కకు నెట్టి నరేంద్ర మోదీ మూడోసారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎంతోకాలంగా బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా దేశం వదలి పలాయనం చేయాల్సి వచ్చింది. అదే టైంలో సర్వేలన్నీ తప్పని రుజువు చేస్తూ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ ఢంకా మోగిస్తే.. ప్రజాస్వామ్యానికి ఎంతో విలువనిచ్చే దక్షిణ కొరియాలో ఎవరూ ఊహించని విధంగా ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇలా ఈ ఏడాది జరిగిన ఎన్నో రాజకీయ పరిణామాల గురించి ఇప్పుడు మాట్లాడుకుందాం. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశ 47వ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రిపబ్లికన్ పార్టీ తరఫున ఎన్నికల్లో నిలబడిన ఆయన ఏకంగా 312 ఎలక్టోరల్ కాలేజ్ ఓట్లు సాధించగా.. ట్రంప్ ప్రత్యర్థి, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమల హ్యారిస్ దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోదీ నేతృత్వంలోనే బీజేపీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. ప్రత్యర్థి ఇండియా కూటమి నుంచి బలమైన పోటీ ఎదుర్కొన్నప్పటికీ.. బీజేపీ అద్భుతమైన విజయం సాధించింది. దీంతో ప్రపంచంలో బడా దేశాల ఒత్తిళ్లకు తలొగ్గకుండా భారత్‌కు లాభం చేకూర్చే నిర్ణయాలే తీసుకోగలుగుతోంది. ప్రజాస్వామ్యానికి ఎంతో విలువనిచ్చే దక్షిణ కొరియాలో ఆ దేశాధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అనూహ్యంగా 'ఎమర్జెన్సీ మార్షల్ లా విధించారు. విపక్షం పార్లమెంటును కంట్రోల్ చేస్తోందని ఆరోపించిన ఆయన ఈ షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ ఎమర్జెన్సీ విధించిన కొన్ని గంటల్లోనే తొలగించారు. ఇది జరిగిన వెంటనే యూన్ సుక్ యోల్‌పై అభిశంసన తీర్మానం పెట్టిన పార్లమెంట్.. ఆయన్ను గద్దె దించేసింది. జర్మనీ పార్లమెంటులో ఆ దేశ ఛాన్సలర్ ఓలాఫ్ షోలాజ్ విశ్వాస పరీక్షలో ఓటమి పాలయ్యారు. మొత్తం 733 సీట్లున్న పార్లమెంటులో షోలాజ్‌కు మద్దతుగా కేవలం 207 ఓట్లు మాత్రమే లభించాయి. వ్యతిరేకంగా 394 ఓట్లు రాగా, 116 మంది ఓటు వెయ్యలేదు. జర్మనీ ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవితం చేసే విషయంలో ఆ దేశ ఆర్థిక మంత్రితో షోలాజ్‌కు కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలోనే ఆర్థిక మంత్రిని షోలాజ్ తన కేబినెట్ నుంచి తొలగించారు. దీంతో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం కూలిపోయింది. ఈ క్రమంలో జరిగిన విశ్వాస పరీక్షలో షోలాజ్ ఫెయిలయ్యారు. యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్) ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఈ విజయం ఆ దేశ రాజకీయ ముఖచిత్రానికి కొత్త రూపు తెచ్చిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ లీడర్ రిషి సునక్‌ను ఓడించిన కీర్ స్టార్మర్ ఆ దేశ ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యారు. దీంతో 14 ఏళ్ల తర్వాత తొలిసారి కన్జర్వేటివ్ పార్టీ ఆ దేశంలో ప్రతిపక్షం సీట్లో కూర్చోవలసి వచ్చింది. పదిహేనేళ్లపాటు బంగ్లాదేశ్‌ను ముందుండి నడిపించిన షేక్ హసీనాకు ఈ ఏడాది గట్టి షాక్ తగిలింది. స్వాతంత్ర్య సమరవీరుల వారసులకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో మొదలైన నిరసనలు.. పోరాటంగా మారి షేక్ హసీనా గద్దెను కదిలించాయి. చివరకు ఆమె ఆ దేశం నుంచి పారిపోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ఆమె తప్పుకోవడంతో పదిహేనేళ్ల తర్వాత బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మరోసారి రాజకీయ రణక్షేత్రంలో డ్రైవర్ సీటెక్కింది. 2020 గల్వాన్ గొడవ తర్వాత భారత్‌చైనా సరిహద్దు సమస్య పెద్దదవుతూనే వచ్చింది. అయితే ఈ సమస్యకు కూడా 2024లో పరిష్కారం దొరికింది. రెండు దేశాల లీడర్ల సమావేశం తర్వాత.. ఈ ఏడాది డిసెంబరులో చైనాభారత్ ఆరు పాయింట్ల ఒప్పందం చేసుకున్నాయి. భారత భద్రతా సలహాదారు అజిత దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది మరోసారి రష్యా ఎన్నికలు గెలిచిన వ్లాదిమిర్ పుతిన్.. ఆ దేశంపై తన పట్టు ఇంకా బలంగానే ఉందని నిరూపించుకున్నాడు. ఈ ఆరేళ్ల టర్మ్ కూడా పూర్తి చేస్తే.. రష్యా అధ్యక్షుడిగా అత్యధిక సమయం సేవలందించిన నేతగా జోసెఫ్ స్టాలిన్‌ను కూడా పుతిన్ అధిగమిస్తాడు. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లలో పుతిన్‌కు 87 శాతం లభించాయి.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ (ఫ్లై) ఈ ఏడాది జూన్ నెలలో ఉత్తర కొరియాలో పర్యటించారు. పుతిన్ కోసం నార్త్ కొరియా లీడర్ కిమ్ జాంగ్ ఉన్ రెడ్ కార్పెట్ పరిచారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా నుంచి ఉక్రెయిన్‌కు మద్దతు లభిస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో నార్త్ కొరియాలో పుతిన్ పర్యటించడం కీలకంగా మారింది.

## దుర్గమ్మ ఆలయానికి ఇంచార్జి ఇఒగా రామచంద్రమోహన్

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 31, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇన్‌చార్జ్ ఇఒగా రామచంద్ర మోహన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాష్ట్ర దేవదాయ శాఖలో అదనపు కమీషనర్‌గా ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఇప్పటివరకు ఇఒగా పనిచేసిన కెఎస్ రామారావు పదవీ విరమణ చేసి రామచంద్రమోహన్ కు పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గమ్మవారి దర్శనం చేసుకుని వేదపండితులతో వేదాశీర్వచనాలు తీసుకున్న అనంతరం బాధ్యతలు స్వీకరించారు. దుర్గమ్మవారిని మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ కె శ్యామలరావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఒ కెఎస్ రామారావు దర్శన ఏర్పాట్లు చేసి న అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం 2వరోజు లెక్కించగా రు2కోట్ల పది లక్షల 58వేల 165లు లభించినట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. బంగారం 120 గ్రాములు, వెండి 10 కెజిల 535 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్‌ఎ డాలర్లు 98, సౌదీ 535 రియాల్స్, యూరోలు 20, యుఎఇ 60 దిర్హామ్స్, కెనడా 5 డాలర్లు, సింగపూర్ 44 డాలర్లు, మలేషియా 10 రింగేట్లు కూడా కానుకలుగా భక్తులు సమర్పించారు. సోమవారం హుండీలెక్కింపుల్లో వచ్చిన కానుకలతో కలిపి రెండురోజుల లెక్కింపుల్లో మొత్తం రు.4కోట్ల 81లక్షల, 24వేల 327ల నగదు, విదేశీ కరెన్సీ 634 డాలర్లు, ఆస్ట్రేలియా పది డాలర్లు, కువైట్ 1/2 దీనార్లు, ఉగాండ 1000 పీర్లింగ్స్, యూరోలు 30, 5 ఇంగ్లాండ్‌పౌండ్లు, 1కతార్ రియాల్, యుఎఇ 65 దిర్హామ్స్, స్కాట్‌లాండ్ 20 పౌండ్లు, కెనెడా 55 డాలర్లు, సింగపూర్ 59డాలర్లు, లభించాయి. కార్యక్రమాన్ని ఇఒ, డిప్యూటి ఇఒలు పర్యవేక్షించగా ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్, సేవాదారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. గొల్లపుడిలోని కంచికామకోటిపీఠం కు చెందిన నాట్యాచార్యులు వి పద్మావతి నేతృత్వంలో గణేశ పంచరత్నంరి ఇందరికి అభయమ్ము నిచ్చుచేయి, భో శంభో, జగడపు చనవుల జాజర, తందనాన, వేంకట రమణనె బారో, తెలిసితే మోక్షము, ఋుహి ముకుందేతి, చూడరమ్మ సతులార, వేడుకుందామా తదితర కీర్తనలను రాగయుక్తంగా ఆలపించి అలరించారు. ఇక రెండవ కార్యక్రమంగా విశాఖకు చెందిన నాట్యాచార్యులు సాహితీ రుక్మిందర్ నేతృత్వంలో వినాయకకౌతం, రామాయణశబ్దం, మూషిక వాహనం, అష్టలక్ష్మి స్తోత్రం, జతిస్వరం, సత్యదేవుని కీర్తన, బ్రహ్మాంజలి, ఒకపరి ఒకపరి, శ్రీ రాఘవం అప్రమేయం అంటూ సాగిన కీర్తనలకు తమ కూచిపూడి నృత్యశైలితో అద్భుత ప్రదర్శనలిచ్చారు.



టిటిడి ఇఓ శ్యామలరావు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

## డిఆర్‌ఎం పోస్టులు మరో ఇద్దరిని వరించిన వైనం

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 31,ప్రభాతవార్త** గుంటూరు డిఆర్‌ఎంగా నియమితులైన ఆనంద్ మధుకర్,రాయిపూర్ డిఆర్‌ఎంగా నియమితులైన కోగంటి సాంబశివరావులకు డిఆర్‌ఎం పోస్టుల పట్ల ఇష్టం ఉందో లేదో తెలియదు కానీ వారి నియామకాలను రైల్వే బోర్డు మాత్రం రద్దు చేసి వారిద్దరి స్థానంలో మరో ఇద్దరు కొత్త వారికి అవకాశం కల్పించింది. రైల్వేలో ఉద్యోగం వస్తే చాలురా బాబూ అని ఆరాటపడే యువత తమ లక్ష్యాన్ని సాధించేందుకు లక్షలకు లక్షలు వెచ్చించి సుదూర ప్రాంతాలకు వెళ్లి సంవత్సరాల తరబడి కోచింగ్‌లు తీసుకుని రైల్వేలోని గ్రూప్-డి,గ్రూప్-సి ఉద్యోగాలను అతికష్టం మీద సాధిస్తున్న నేటి యువతను మనం కండ్ల ముందు చూస్తున్నాం. అలాంటిది క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి (రైల్వేబోర్డు) మధ్య ప్రధాన సంధానకర్తగా సమన్వయ కర్తగా వ్యవహరించే రైల్వేలోనే అత్యంత కీలకమైన డివిజనల్ రైల్వే మేనేజర్(డిఆర్‌ఎం)పోస్ట్ ఏ నూటికో కోటికో ఒక్కరికి దక్కుతుంది. పుట్టిన తేదీ ప్రాతిపదికన లభించే ఆ అవకాశం నిబంధనలు ప్రకారం ఒక్కరోజు అటుఇటు అయిన డిఆర్‌ఎం పోస్ట్ చేజారిపోతుంది. అర్హులైన ఇద్దరు అధికారులకు అంతటి కీలకమైన పోస్ట్ వరించిన ఆ ఇద్దరు అధికారులకు డిఆర్‌ఎం పోస్ట్ పట్ల ఆసక్తి(ఇష్టం) లేకపోవడంతో సదరు అధికారులు ఆసక్తి లేదని తెలపడంతో వారి స్థానంలో మరో ఇద్దరు అధికారులకు డిఆర్‌ఎం పోస్టులు తలుపుతట్టాయి. దేశవ్యాప్తంగా 23డివిజన్లకు కొత్త డిఆర్‌ఎంలను నియమిస్తూ రైల్వే బోర్డు డిసెంబరు 26న ఆదేశాలు జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ తొలి రోజే 95శాతానికి పైగా పూర్తి

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమాన్ని అత్యంత పక్కాగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అన్ని చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మంగళవారం 12 గంటల సమయాని కల్లా 91 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయ్యింది. సచివాలయ ఉద్యోగులు గంటల వ్యవధిలోనే పెద్ద మొత్తంలో పింఛన్ల పంపిణీ చేశారు. ఏదైనా నెలలో 1వ తేదీ సెలవు వస్తే ముందురోజే పింఛన్ల పంపిణీ చేపడుతోంది. కొత్త సంవత్సరం నేపథ్యంలో జనవరి 1వ తేదీన ఇవాల్సిన పింఛన్లను కూడా ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీనే అందిస్తోంది. జనవరి నెలకు సంబంధించి 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ఒక్క పూటలోనే అత్యధిక శాతం మందికి పింఛను అందించేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ నెలతో కలిపి ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం రూ. 20 వేల కోట్లకు పైగా పింఛన్ల కోసం ఖర్చు చేసింది. కుటుంబంలో పింఛను తీసుకునే భర్త చనిపోతే ఆ పింఛను మొత్తాన్ని అతని భార్యకు వితంతువు కేటగిరీ కింద వెంటనే ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. కొత్తగా ఈనెల 5,402 మందికి వితంతు పింఛన్లు మంజూరు చేశారు. అంతేకాదు 3 నెలలుగా పింఛన్ తీసుకోని 50 వేల మందికి కూడా రెండు, మూడు నెలల పింఛన్ మొత్తాన్ని కలిపి ఈ నెలలో ఒకేసారి అందిస్తున్నారు. దీనికి తోడు ఇంటి వద్దనే పింఛన్లు అందించాలనే నిర్ణయాన్ని పక్కాగా అమలు చేస్తోంది. సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దనే పింఛన్లు అంజేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల మాత్ర ఇంటి వద్దనే అందడం లేదనే ఫిర్యాదులు అప్పుడప్పుడు వస్తున్నాయి. దీన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు అధికారులు సాకేంతికత ద్వారా దీనిపై పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 63,34,732 మంది పింఛను లబ్దిదారుల ఇళ్లను జియో ట్యాగ్ చేశారు. దీని ద్వారా పింఛన్ల పంపిణీ వారి ఇళ్ల వద్ద జరుగుతుందా లేదా అనేది రియల్ టైమ్ లో పరిశీలిస్తున్నారు. జియో కో ఆర్డినేట్స్ అనాలసిస్ ద్వారా ఏ జిల్లాలో, ఏ ప్రాంతం, ఏ గ్రామంలో ఎంత వరకు ఇళ్ల వద్ద పంపిణీ జరుగుతుంది అనేది కూడా తెలుసుకుంటున్నారు. ఇంటినుంచి 300 మీటర్ల లోపు ఎంత మందికి పింఛన్లు ఇచ్చారు....300 మీటర్ల కంటే దూరంలో ఎంతమందికి పింఛన్లు ఇచ్చారు అనేది కూడా రియల్ టైమ్ లో తెలుస్తోంది. దీన్ని విశ్లేషించి అధికారులు సేవలు మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. డిసెంబర్ 31 తేదీ జరుగుతున్న పింఛన్ల పంపిణీలో మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం 91 శాతం పెన్షన్లు పంపిణీ చేయగా, అందులో 93 శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల లోపే పింఛన్లు అందించారు. అంటే అత్యధిక శాతం మందికి ఇంటి వద్దనే పెన్షన్ అందజేశారు.

మిగిలిన కొద్ది శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల దూరంలో పింఛన్ల పంపిణీ జరిగినట్లు నివేదిక వెళ్లడిస్తోంది. అల్లూరి సీతారామరాజు వంటి కొన్ని ఏజెన్సీ జిల్లాల్లో సిగ్నల్స్ సమస్య కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మొత్తంగా చూసుకుంటే... ఇంటివద్దే పింఛన్లు అనే లక్ష్యం క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు అవుతుందని అధికారులు చెబుతున్నారు. లబ్ధిదారుల సంతృప్తే ముఖ్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే చెప్పడంతో అధికార యంత్రాంగం ఆ దిశగా కృషి చేసింది. ప్రజల సంతృప్తి తెలుసుకునేందుకు సిఎం సూచనల మేరకు సాకేంతికతను వినియోగిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు డాష్ బోర్డు ద్వారా సిఎం పింఛన్ల పంపిణీతో పాటు....ఇళ్ల వద్దే పంపిణీ జరిగే విధానాన్ని స్వయంగా పరిశీలిస్తున్నారు. సిగ్నల్ సమస్య ఉన్న చోట మినహా... మిగిలిన అన్ని చోట్లా ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను అందజేయాలనే ఆలోచనను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇప్పటికి లభించిన సమాచారాన్ని అనుసరించి రోజులు 95శాతం పైగా సామాజిక పెన్షన్లు పంపిణీ మంగళవారం సాయంత్రానికి జరిగింది.

## హ్యాపీ న్యూ ఇయర్ 2025 సంబరాలు షురూ!

**అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో** 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2025కు స్వాగతం పలుకుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పట్టణ కేంద్రాలే కాకుండా, పల్లెల్లో కూడా మంగళవారం అర్థరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. పట్టణాలు, మండల కేంద్రాల్లో అయితే ఎటు చూసినా సందడి నెలకొంది. జిల్లా కేంద్రమైన అనంతపురంలో ప్రధాన వీధులు జనంతో కిటకిటలాడాయి. బొకేల షాపుల వద్ద పండ్ల దుకాణాల వద్ద వస్త్ర దుకాణాల వద్ద మంగళవారం ఎక్కడ చూసినా జనం గుంపులు, గుంపులుగా కనిపించారు. కొత్త సంవత్సరంలో కొత్త దుస్తులు తొడగాలన్న ఆశతో కొన్ని ప్రాంతాల్లో వివిధ వస్త్ర అంగళ్లల్లోకి వెళ్లి కొనుగోలు చేశారు. పేద వర్గాలకు చెందిన వారు రోడ్డు సైడ్ ఉన్న వస్త్ర దుకాణాల్లో కొనుగోలు చేసేందుకు యత్నించారు. పాత సంవత్సరంకు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రజల్లో పండుగ వాతావరణం నెలకొంది. దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇటీవలే మరణించడంతో దేశ వ్యాప్తంగా సంతాప దినాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నివాసాల వద్ద న్యూ ఇయర్ వేడుకలు బుధవారం రోజు కొంత తక్కువగా ఉండే అవకాశం ఉంది. సంతాప దినాల్లో కేకులు కట్ చేయరాదని కూడా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొనడం గమనార్హం. న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని ప్రధాన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, నేతల ఇళ్లు బుధవారం రోజు కిటకిటలాడే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాలను, రెండు ఎంపి స్థానాలను తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి చేజిక్కించుకుని సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని కూటమి ప్రజా ప్రతినిధులపై ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎక్కువ భాగం ఉంది. జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సవితలపై ఎక్కువ బాధ్యత ఉంది. వారిపై జిల్లా ప్రజలు ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రగతిబాటలో నడిచేందుకు కొత్త సంవత్సరం 2025లో ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమయంలో ఆయా నియోజకవర్గాల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు ఎమ్మెల్యేలు, ఎంపిలు, గట్టి చర్యలు తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల కొత్త సంవత్సరంలో చర్యలు తీసుకుని జిల్లా ప్రగటికి బాటలు వేస్తామని ఆశిద్దాం. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా ప్రతినిధుల అలసత్వ వైఖరిని ప్రశ్నిస్తూ ఎప్పటికప్పుడు ఆందోళన కార్యక్రమాలను చేసేందుకు ప్రతిపక్ష పార్టీలైన వైసీపీ, సిపిఐ, సిపిఎం పార్టీలు తదితర ప్రజా, కార్మిక సంఘాలు కొత్త సంవత్సరంలో తనదైన శైలిలో ముందుకెళ్లే అవకాశం ఉంది.

ప్రతిపక్షమైన వైఎస్‌ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షులు ఉషాశ్రీ చరణ్ నేతృత్వంలో ఆ పార్టీ నేతలు ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నించాల్సిన అవసరం ఉంది.



నూతన సంవత్సరం సందర్భంగా అంగళ్ల వద్ద కిటకిటలాడుతున్న జనం

1-1Pg7exHMNWJQE.qxd:1-1Pg7exHMNWJQE.qxd 01/01/01 10:06 AM Page 1



# నేటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసం

## విజయవంతం చేయాలని అధికారులకు

### మంత్రి పొన్నం ఆదేశం



**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నేటి(బుధవారం) నుంచి ఈ నెల 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను జయప్రదంగా నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, జేటిసిలు, డీటీసీలు, ఆర్టీవోలు, ఆర్టీసీ ఈడీలు, ఆర్ఎంలు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా వర్క్‌షాప్‌లు, సెమినార్లు నిర్వహించి డ్రైవర్లకు, స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి.. కంటి చెకప్ క్యాంప్ లు నిర్వహించాలన్నారు. రోడ్డు భద్రతా మాసంలో పోలీస్‌లు, విద్యాశాఖ ఇతర విభాగాలు భాగస్వామ్యం కావాలని.. రవాణా శాఖ యూనిఫాం ఉద్యోగులు కొత్త లోగో ను ధరించాలన్నారు. ట్రాఫిక్ అవేర్నెస్‌పై రవాణా శాఖ అధికారులు ప్రతి నెలల్లో నాలుగు స్కూల్స్ సందర్శించి అవగాహన కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆర్టీసీలో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.

**ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

ప్రజా పాలన ప్రభుత్వం 2024 సంవత్సరం పూర్తి చేసుకొని 2025 సంవత్సరం లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా తెలంగాణ ప్రజలకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రవాణా శాఖ మంత్రిగా మీ అందరూ సురక్షిత ప్రయాణం చేయాలని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రాణాపాయం లేకుండా ఇతరులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలని .. మద్యం తాగి వాహనాలు నడపరాదని... మీ జీవితాల్లో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో పంచుకునే విధంగా ఉండాలని.. అందరికీ శుభం జరగాలని కోరుకుంటూ..2025 సంవత్సరం మీ అందరికీ మంచే జరగాలని.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎంపి మల్లు రవి కృతజ్ఞతలు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల అనుమతి సమస్యను పరిష్కరించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంపి మల్లు రవి కృతజ్ఞతలు తెలిపారు. ఎపి సిఎం చంద్రబాబునాయుడుకి లేఖ రాసి సమస్యను పరిష్క రించి నందుకు తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీల తరపున సిఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిఎం చొరవతో శ్రీవారి దర్శనాల సమ స్యతోపాటు తెలుగురాష్ట్రాల మధ్య సత్సంబంధాలు బలపడతాయని అభిప్రా యం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్న కృషిని అభినందించారు.



సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ సుబుకోట, కన్వీనర్ సాగర్ లగిశెట్టి తదితరులు

## 3వ తేదీ నుంచి 5 తేదీ వరకు

# 'తెలుగు ఎన్నారై గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్'

### హాజరుకానున్న తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఏపిటిఏ)ఆధ్వర్యంలో ఈనెల 3నుంచి 5వరకు హైటెక్స్ లో తెలుగు ఎన్నారైల గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్ జరనుంది. దీనికి ఏపీ సిఎం,చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం, రేవంత్‌రెడ్డి, సినీనటుడు చిరంజీవి లు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడలోని ఓహోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ డాక్టర్ సుబు కోట, కన్వీనర్ సాగర్ లగిశెట్టిలు వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈసదస్సుకు నార్త్ అమెరికా,యూరప్, ఇండియా, మిడిల్ ఈస్ట్ , ఈసియా వంటి దేశాల నుంచి వెయ్యింది భారతీయ సంతతికి చెందిన పారిశ్రామిక వేత్తలు ఆవల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో కలవండి -సహకరించండి- సృష్టించండి అవే నినాదంతో నిర్వహిస్తున్నామని మొత్తం 42సెషన్లలో వందమంది స్పీకర్లు, ప్యానలిస్టుల ప్రసంగం ఉంటుందన్నారు. మూడురోజులపాటు జరిగే ఈకార్యక్రమంలో మొదటిరోజు జనవరి 3న ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని 4న జరిగే సదస్సుకు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, 5న జరిగే ముగింపు వేడుకలకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథులుగా హాజరువుతారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాన్ఫరెన్స్ సెక్రటరీ తేజ్‌పాక్యాల, ట్రెజరర్ మధు పుల్లి, రమేష్ తూము, వినయ్ వెలివల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడిన బిజెపి

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు. గడిచిన 2024 తెలంగాణ బిజెపికి మధురస్మృతులను మిగిల్చిందన్నారు. ఈ యేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో బిజెపి 8 పార్లమెంట్ సీట్లు గెలిచింది. ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజెపికి మీరు అందించిన మద్దతు వల్ల మోడీ 3.0 ప్రభుత్వంలో తెలంగాణ మెరుగైన భాగస్వామ్యం పొందిందన్నారు. రాష్ట్రంలో పోలయినటువంటి మొత్తం ఓట్లలో 77,43,947 ఓట్లను సొంతం చేసుకున్న బిజెపి, 36 శాతం ఓట్లతో తెలంగాణవ్యాప్తంగా గణనీయమైన ప్రభావం చూపిందన్నారు.

బిజెపిని తెలంగాణ ప్రజలు ఒక ప్రత్యామ్నాయ శక్తిగా చూస్తున్నారు. బిజెపికి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నరేంద్రమోడీ సుపరిపాలన, అభివృద్ధి లక్ష్యాలకు తోడు రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ, బాధితులకు భరోసానిస్తూ, బిజెపి ప్రజల ఆదరాభిమానాలను సొంతం చేసుకుంది. బిజెపి పట్ల మీరు చూపిస్తున్న ఈ ఆదరాభిమానాలు 2025లోనూ కొనసాగుతాయని ఆశిస్తున్నాను. 2025 లో ప్రజలందరికీ మంచి చేకూరాలని, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.



# కిలో రూ.5కు పడిపోయిన టమాటా

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులను టమాట నిండా ముంచింది. తుఫాన్ వల్ల పడిన వర్షాలతో తెలంగాణలో టమాట పంట దిగుబడి తగ్గినా, అందుకు అనుగుణంగా రేటు పెరగపోగా, ఉన్న ధరలు కూడా పడిపోయాయి. రాష్ట్రంలోని టమాలు సాగు చేసే ప్రాంతాల్లో ప్రధానంగా వరంగల్ జిల్లాలోనూ టమాట ధర పతనమైంది. నెల క్రితం ఇక్కడ కిలో 150 రూపాయలు పలికిన ధర ఇప్పుడు 5 రూపాయలకు పడిపోయింది. దీంతో రైతులు టమాటలను రోడ్లపై పారబోస్తున్నారు. ఆరుగాలం శ్రమించి లక్షలాది రూపాయల మేర ఖర్చు చేస్తే, కనీసం కూలి కూడా గిట్టుబాటు కావడంలేదని పలువురు రైతులు వాపోతున్నారు. రవాణా ఛార్జీలు కూడా రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టమాటా ధరల హెచ్చు తగ్గులతో రైతన్నలలో ఆందోళన నెలకుంది. ఇక హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు దిగుమతి అయ్యే మదనపల్లి, కర్నూలు తదితర ప్రాంతాల్లో సైతం టమాట ధరలు పతనమయ్యాయి. తిరుపతి జిల్లా మదన పల్లి మార్కెట్‌లో టమాట ధర పతనమైంది. మదనపల్లికి బెస్ట్ క్వాలిటీ టమాట రావడం లేదంటూ వ్యాపారులు రావడం లేదు. దీంతో కిలో టమాట ధర పది రూపాయలకు పడిపోయింది.

మదనపల్లి తర్వాత టమోటా అత్యధికంగా పండించేది కర్నూలు జిల్లాలోనే. ఈ జిల్లాలో కిలో టమాట ధర ఐదు రూపాయల నుంచి 10 రూపాయలు పలుకుతుంది. ఈ ధర వల్ల రైతుల రవాణా చార్జీలకు కూడా సరిపోదు. చేసిన కష్టము పెట్టిన పెట్టుబడి వృథాగా పోయిందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# మరో 5 మార్కెట్ యార్డులకు కొత్త కమిటీలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 5 వ్యవసాయ మార్కెట్ యార్డులకు నూతనంగా పాలకవర్గాలను నియమించినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. వీటితో కలిపి ఇప్పటి వరకూ 145 వ్యవసాయ మార్కెట్ యార్డులకు కొత్తగా పాలకవర్గాలను నియమించినట్లు అయిందని వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా ఇందర్‌వల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, మంచిర్యాల జిల్లా జన్నారం వ్యవసాయ మార్కెట్ యార్డు, సూర్యాపేట్ జిల్లా కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్దపల్లి జిల్లా రామగుండం వ్యవసాయ మార్కెట్ యార్డు, జిల్లా కేంద్రంలోని కామారెడ్డి వ్యవసాయ మార్కెట్‌యార్డులకు కొత్త ఛైర్మన్, వైస్ ఛైర్మన్లతో పాటు, డైరక్టర్లను నియమించినట్లు తెలిపారు.

# ఐఎఆర్ఐ డైరెక్టర్ శ్రీనివాసరావు నియామకం సరైనదే

### వ్యవసాయ పరిశోధన మండలి స్పష్టీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐఎఆర్ఐ), హైదరాబాద్ డైరెక్టర్‌గా డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాస రావు నియామకం సరైనదేనని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) స్పష్టం చేసింది. శ్రీనివాసరావు నియామకంపై వచ్చిన ఆరోప ణలు పూర్తిగా నిరాధారమని తేల్చిచెప్పింది. ఈ మేరకు ఒక ప్రకటనలో గతంలో ఐఎఆర్ఐ డైరెక్టర్ పదవి భర్తీ విషయంలో అనుసరించిన నిబంధనల ప్రకారమే శ్రీనివాసరావును నియమించడం జరిగిందని తెలిపింది. అధికారిక విధుల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న సమయంలో సదరు అధికారిని రిలీవ్ చేయడానికి నిబంధనలు అనుమతిస్తున్నాయని పేర్కొంది. శ్రీనివాస రావు జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ అకాడమీ (నార్మ్) డైరెక్టర్ పదవి నుండి అధికారికంగా రిలీవ్ అయిన తర్వాతే భారత్ వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారని వెల్లడించింది. పరిశోధన మండలి పాలకసభ్యుడు ఒకరు ఈ నియామకంపై ప్రధానికి ఫిర్యాదు చేశారని వివరించింది. ఇందులో ఎంతమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది.

# చేపల విక్రయానికి సంచార వాహనాలు సిద్ధం

### కేంద్ర మత్స్య యోజన పథకానికి అనుసంధానం

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మహిళల కోసం ప్రభుత్వం సంచార చేపల విక్రయ వాహనాలను సిద్ధం చేస్తోంది. చేపల విక్రయంతో పాటు, నోరూరించే చేపల వంటకాల తయారీకి అవసరమైన మెళుకువలను కూడా అందిస్తోంది. సంచాల చేపల విక్రయ వాహనంలో ఉదయం చేపలను విక్ర యించేలా ఏర్పాట్లు చేస్తోంది. తదుపరి అదే వాహనంలో సాయంత్రం చేపల వంటకాలను తయారు చేసి విక్రయించే విధంగా వాహనాలను ప్రత్యేకంగా తయారు చేయిస్తున్నారు.కొత్త సంవత్సరంలో 3న ఈ 32 వాహనాలను మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో ప్రారంభిం చేం దుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 32 వాహనాలను మహిళల కోసం ప్రత్యేకంగా తయారు చేస్తున్నా రు. ఒక్కో వాహనం 10 లక్షల రూపాయలు వ్యయం అవుతుండగా, వీటిని కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి మత్స్య యోజన పథకంతో అనుసం ధానం చేయనున్నారు. దీని వల్ల 60 శాతం సబ్సిడీతో రూ 4 లక్షలకే మత్స్య విక్రయ వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయి. కాగా సంచార చేపల విక్రయం కోసం అధికారులు మహిళలకు శిక్షణ కార్యక్రమాలను ఇప్పటికే నిర్వహించారు.

# న్యూ ఇయర్ వేడుకలు రద్దు

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ మన్మోహన్‌సింగ్ స్మృత్యర్థం వారం రోజులు సంతాప దినాలుగా పాటిస్తున్నందున నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నానని అసెంబ్లీ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన మన్మోహన్ సింగ్ గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత తెలంగాణ బిడ్డలదని పేర్కొన్నారు. జనవరి 3వ తేదీ వరకు సంతాప దినాలు ఉన్నందున న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు దూరంగా ఉంటున్నానని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు రద్దు చేసుకున్నామని తెలిపారు. జనవరి 1, 2025న వికారాబాద్ నియోజకవర్గ, జిల్లా ప్రజలు ఎవ్వరు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి నివాసానికి రావద్దని, తాను కూడా అందుబాటులో ఉండడం లేదని పేర్కొన్నారు.



కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించిన మంత్రి సీతక్క

# ప్రభుత్వపరంగా అండగా ఉంటాం

### తల్లి లేనిలోటు పూడ్చలేం: మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 31, ప్రభాతవార్త:** సికిందరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ వేగంగా కోలుకునేందుకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం కిమ్స్ ఆసుపత్రికి చేరుకున్న మంత్రి సీతక్క శ్రీతేజ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా అతనికి అందుతున్న వైద్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని అన్నారు. ఒకవైపు తల్లిని కోల్పోయిన శ్రీతేజ్ ప్రాణాలతో పోరాడుతున్నాడని, ఇది ఎంతో బాధాకరం అన్నారు. బాలుడికి తల్లి లేనిలోటు పూడ్చలేనిదని అన్నారు. వారి కుటుం బానికి ప్రభు త్వం అన్ని వేళలా అండగా ఉంటుందని అన్నారు. కిమ్స్ వైద్యులు శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నారని నూతన సంవత్సరం వేళ బాలుడు త్వరగా కోలు కోవాలని భగవం తుని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.

**డ్రగ్స్‌ను ధ్వంసం చేద్దాం : మంత్రి సీతక్క**

డ్రగ్స్ ను ధ్వంసం చేద్దాం ఆరోగ్య తెలంగాణను నిర్మించుకుందామని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, యువతీ యువకులకు ఉద్యోగులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత వ్యసనాలను విడిచిపెట్టి నూతన ఆశయాలు లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని, అప్పుడే జీవితంలో వెలుగులు పూస్తాయన్నారు.

# ట్రేడింగ్‌లో మోసపోయి యువకుడి ఆత్మహత్య

**వీణవంక, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి రిషివర్ధన్ (23) అనే యువకుడు ఆన్ లైన్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్లో మోసపోయి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ తోట తిరుపతి కథనం మేరకు .. మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి ఉమ, సృజన్ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు రిషివర్ధన్ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. రిషివర్ధన్ ఆన్ లైన్ ట్రేడింగ్ స్టాక్ మార్కెట్లో డబ్బులు పెట్టగా దానిలో లాస్ వచ్చిందని కంపెనీ వారు ఇంకా డబ్బులు పెట్టాలని ఒత్తిడి చేయడంతో మోసపోయానని గ్రహించాడు. దీంతో ఆ యువకుడు తల్లిదండ్రులకు తెలిస్తే కోపం చేస్తారని సూసైడ్ నోట్‌రాసి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# కొత్త సంవత్సరంలో ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలి

## మంత్రి సురేఖ

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:**కొత్త సంవత్సరంలో ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

లక్ష్య సాధనకు ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తూ, అస్తిత్వం ప్రసాదించిన ఈ జీవితాన్ని ఆనందంగా స్వీకరించడమే అర్థవంతమైన జీవితమని మంత్రి అన్నారు. యువత తమ అభిరుచులు, ఇష్టాయిష్టాలు, సామర్థ్యం మేరకు లక్ష్యాలను నిర్ధారించుకుని, ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని, అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని మంత్రి ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఎజెండాగా సంక్షేమంలో స్వర్ణయుగం ఆవిష్కరించేందుకు గొప్ప సంకల్పబలంతో కార్యాచరణను అమలుచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# 2024లో ఆపరేషన్ నన్హే ఫరిష్తే కింద 1,385 మంది పిల్లలను రక్షించిన ఆర్‌పిఎఫ్

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 31, ప్రభాత వార్త:** రైల్వే ఆస్తులను కాపాడడం, ప్రయాణికులకు భద్రత, రక్షణ అందించడంలో 2024లో రైల్వే రక్షణ దళం చేసిన కృషి ఎంతో గొప్పదని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు దక్షిణ మధ్యరైల్వే వారు సాధించిన వివిధ అంశాల గురించి మంగళవారం వెల్లడించారు. మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమీషనర్ అరోమా సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో రైల్వేప్రాంతంలో నేర కార్యకలాపాలు సాగిస్తున్న, రైల్వే ఆస్తులు, ప్రయాణీకుల వస్తువులను దొంగిలించే నేరస్థులకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేయడమనే ప్రధాన లక్ష్యంతో పని చేస్తోందన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ రైల్ సురక్ష' ద్వారా, ఆర్‌పి (యుపి) చట్టంలోని నిబంధనల ప్రకారం ఆర్.పి.ఎఫ్367 కేసుల్లో 674 మంది నేరస్థులను అరెస్టు చేసి రూ. 83,31,184 విలువైన రైల్వే ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆపరేషన్ యాత్రి సురక్ష కింద ఆర్.పి.ఎఫ్ 460 మంది నేరస్థులను అరెస్టు చేసి జి.ఆర్.పి సమన్వయంతో చోరికి గురైన రూ. 317 కోట్ల విలువైన సొత్తును స్వాదీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఘటనలో వారిపై 500 కేసులు నమోదు చేశారు. దొంగతనానికి గురైన రూ.3.17 కోట్ల విలువైన సొత్తును స్వాధీనపర్చుకోవడం, సంబంధించిన వారిపై 500 కేసులు నమోదు చేశామన్నారు. 'ఆపరేషన్ నన్హే ఫరిస్తే' కింద, వివిధ కారణాలతో ఇంటి నుండి తప్పిపోయిన, పారిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లి తండ్రులకు అప్పగించడం అనే ఉన్నతమైన కార్యక్రమం ద్వారా 1385 మంది పిల్లలు (240 మంది బాలికలతో సహా) ఆర్.పి. ఎఫ్ ద్వారా రక్షించడం జరిగిందన్నారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఆపరేషన్ ఆహ్ట్ ద్వారా ఆర్.పి.ఎఫ్ 264 మంది మానవ అక్రమరవాణా దారుల బారి నుండి 476 మంది బాలురలను మరియు 15 మంది బాలికలను రక్షించిందన్నారు. అదేవిదంగా రైల్వేల ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆర్.పి.ఎఫ్ ఆపరేషన్ నార్కోస్ కింద 111 కేసుల్లో మొత్తం 127 మంది గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసి రూ. 5,02,33,060, విలువ చేసే 2,311.31 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** 2024 సంవత్సరం నా రాజకీయ జీవితంలో కీలకమైనది, మరవలేదని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ యేడాది నాయకులు, తోటి రాజకీయ మిత్రులు, స్నేహితులు, మీడియా ప్రోత్సహం నాకు జీవితాంతం గుర్తుంటుందని, యేడాదిలో ఎన్నో విజయాలు, ఎన్నో అనుభవాలు సాధించామన్నారు. 2024 నా జీవితంలో చాలా ముఖ్యమైన సంవత్సరం, ఒక రాజకీయ నాయకుడిగా చట్టసభలో అడుగుపెట్టినా, ఒక కాంగ్రెస్ కార్యకర్తగా గొప్ప పిసిసి పదవిలో రాష్ట్ర అధ్యక్షులుగా అడుగు వేసినా అన్నారు. ఇది నా జీవితంలో అత్యంత గొప్ప సంఘటన అన్నారు. నాకు అన్ని విధాలుగా సహకారాన్ని అందించిన ఏఐసిసి, టిపిసిసి పెద్దలకు, నాకు రాజకీయ తోడ్పాటు అందించిన రాష్ట్ర నాయకుల సహకారాన్ని ఎన్నటికి మరువలేనని అన్నారు. కొత్త సంవత్సరంలో విజయాలు సాధించాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని అన్నారు.

# 'ప్రజావాణి'లో బాధితుడికి వీల్‌చైర్ అందజేత



ప్రజావాణిలో బాధితుడికి వీల్‌చైర్ అందిస్తున్న చిన్నారెడ్డి, దివ్య తదితరులు

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 31, ప్రభాతవార్త:** పక్షవాతంతో కాలు చేయి పనిచేయడం లేదంటూ తనకు సహాయం చేయాలంటూ ప్రజా వాణిలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య వీల్‌చైర్ అందించి అండగా నిలిచారు. దీంతో ఆ వ్యక్తి ఎంతో సంతోషానికి గురయ్యారు. మంగళ వారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా వాణిలో వీల్‌చైర్‌ను అందిం చారు. హైదరాబాద్ కాటేదాన్ టీఎంజీ కాలనీకి చెందిన ఎన్ శేఖర్ ప్రైవేటు కంపెనీలో వాచ్‌మన్‌గా పనిచేస్తూ జీవనం సాగి స్తున్నారు. ఈ క్రమంలో అతనికి అనారోగ్య సమ స్యలు రావడంతో పక్ష వాతంతో కుడికాలు, కుడిచేయి పనిచేయకుండా పోయాయి. అయితే తన సమస్యను వివరించుకునేందుకు మొదటి సారిగా మంగళవారం ప్రజావాణికి వచ్చారు. శేఖర్ నడవలేని స్థితిని గమనించిన చిన్నారెడ్డి ప్రజా వాణి ద్వారా అతనికి వీల్‌చైర్‌ను అందించారు. దీంతో శేఖర్ ఎంతో ఆనందానికి గురయ్యారు. తన సమస్యను గమనించి తనకు వెంటనే వీల్‌చైర్ అందించిన చిన్నారెడ్డి, దివ్యలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాకేష్‌రెడ్డి, జగన్, సాయి, సహదేవ్, శేషు తదితరులు పాల్గొన్నారు.

**'ప్రజావాణి'కి అందిన దరఖాస్తులు 354**

మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళ వారం నిర్వహించిన ప్రజా వాణీ కార్యక్రమంలో 354దరఖాస్తులు అందాయి.ప్రజావాణీ ఇంచార్జి డా.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలు ప్రజల నుంచి అర్జీలను స్వీక రించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మంగళవారం ప్రజావాణిలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి 141 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 71 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 42 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 100 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు.



# కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చి ప్రజలు మోసపోయారు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి మోసపోయామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజలు గంపెడాశలతో రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఇది ప్రభుత్వమేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. 75వ రాజ్యాంగ సవరణలో పార్లమెంటుకు ఎంత అధికారం ఉంటుందో గ్రామపంచాయతీకి కూడా అంతే అధికారం ఉంటదని రాజీవ్ గాంధీ చెప్పారు. కానీ, కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణలో రాజీవ్ గాంధీ మాటకు విలువలేకుండా పోయిందన్నారు. రాజీవ్‌గాంధీ బతికుంటే రేవంత్ రెడ్డి పాలనను చూసి కన్నీరుమున్నీరు అయ్యేవారని, రాష్ట్రాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు. సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిల పదవికాలం ముగిసినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం లేదన్నారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతుందని, కార్యదర్శులు వాళ్ల సొంత డబ్బులతో గ్రామాల్లో చిన్నచిన్న పనులు చేయిస్తున్నారన్నారు. గ్రామాల్లో ఎక్కడా చూసినా కూడా చెట్లు ఎండిపోతున్నాయి. మురికి కాలువల నుండి మురుగు వాసన, దోమలతో ప్రజలు అనారోగ్యానికి గురైతున్నారని, ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో చూస్తే ఏవిధంగా ఉందో కనబడుతలేదా? అంటూ ప్రశ్నించారు.

1-1pg10.qxd:1-1pg10.qxd 01/01/01 9:19 AM Page 1





# ఖేల్ రత్నకు నా పేరు పరిశీలించండి

## -భారత్ అగ్రశ్రేణి ఆర్చర్ జ్యోతి సురేఖ

**ఢిల్లీ:** దేశ అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డుకు తన పేరును పరిశీలించాలని భారత్ అగ్రశ్రేణి ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర క్రీడల మంత్రి మాన్‌సుఖ్ మండవీయకు సురేఖ లేఖ రాసింది. ఆర్చరీ ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ స్వర్ణ పతకాలతో అత్యంత అరుదైన రికార్డును సురేఖ సొంతం చేసుకుంది. ప్రపంచ ఆర్చరీ చరిత్రలో ఈ ఘనత సాధించిన మూడో క్రీడాకారిణిగా రికార్డు సృష్టించింది.గత 14 ఏళ్లుగాఆర్చరీలో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ తాను 62 పతకాలు సాధించినట్లు ఆ లేఖలో పేర్కొంది. ఆసియా క్రీడల్లో 5 బంగారు పతకాలు గెలిచానని, అలాగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 8 పతకాలే కాకుండా, ప్రపంచ క్రీడడలు, ప్రపంచ కప్‌లలో మరెన్నో పతకాలు సాధించినట్లు వెల్లడించింది. ఈ ఏడాది 2024 కాంపౌండ్ విభాగంలో రెండో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిపింది. ఖేల్ రత్న పురష్కారం కోసం కొన్నేళ్లుగా దరఖాస్తు చేసుకుంటున్నానని, నిబంధనల ప్రకారం అత్యధిక పాయింట్లు కలిగి ఉన్నప్పటకీ తుది జాబితాలో తన పేరు ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. గత నాలుగేళ్ల కు సంబంధించి 2020 నుండి 2024లో చేసిన ప్రదర్శనలకు గాను తనకు 132 పాయింట్లు ఉన్నాయని వివరించింది. ఈ పాయింట్ల ప్రకారం ఖేల్ రత్న జాబితాలో కచ్చితంగా అగ్రస్థానంలో ఉంటానని భావిస్తున్నట్లు పేర్కొంది. ఆర్చరీలో మరెవరికీ ఖేల్ రత్న పురస్కారం లభించ లేదన, ఈ అవార్డు లభిస్తే భారత్ ఆర్చరీకి మంచి ప్రోత్సాహం దక్కినట్లవుతుందని జ్యోతి సురేఖ కేంద్ర మంత్రికి పంపిన లేఖలో తెలిపింది.



# ఖేల్ రత్న లిస్టులో మనూభాకర్..

**ఢిల్లీ:**మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు నామినీల జాబితాలో డబుల్ ఒలింపిక్ పతక విజేత, షూటర్ మను భాకర్‌పేరు లేకపోవడం వివాదాస్పదమైన నేపథ్యంలో కేంద్రం తన కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించడం ద్వారా ఆమె పేరును దేశ అత్యున్నత క్రీడా గౌరవానికి నామినేట్ చేయాలని నిర్ణయించింది. ఖేల్‌రత్న నామినేషన్ల పేర్లను కేంద్రం ఇప్పటివరకూ బయటపెట్టకపోయినా మీడియాలో జరుగుతున్న చర్చ మాత్రం క్రీడాశాఖకు తలనొప్పిగా మారింది. దేశ క్రీడారంగంలో అత్యున్నత పురస్కారమైన మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఈ ఏడాది నామినీల నుంచి కేంద్రం పేర్లు ఆహ్వానించింది. అయితే ఇందులో ఈ ఏడాది పారిస్ ఒలింపిక్స్ లో రెండు మెడల్స్ తో సత్తా చాటుకున్న షూటర్ మనూ భాకర్‌ను ఖేల్‌రత్న అవార్డుకు పరిగణనలోకి తీసుకోకపోవడంతో తీవ్రవిమర్శలు వెల్లువెత్తాయి. తన కుమార్తె ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు దరఖాస్తు చేసుకుందని ఆమె తండ్రి ఓవైపు చెప్తుంటే, కేంద్రం మాత్రం తన వద్దకు నామినేషన్ రాలేదని చెప్పడం మొత్తం వివాదానికి కారణమైంది. ఖేల్ రత్న కోసం సిఫార్సు చేసిన అథ్లెట్ల జాబితా నుండి మనూను తొలగించడంతో మొదలైన వివాదం కేంద్రాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. కేంద్రం తీరుపై అన్ని వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ముఖ్యంగా ఒలింపిక్స్‌లో 2మెడల్స్ కొట్టాక కూడా తన కుమార్తెను ఇలా ట్రీట్ చేస్తారా అంటూ మనూభాకర్ తండ్రి వేసిన ప్రశ్న కేంద్రాన్ని ఇరుకునపెట్టింది. దీంతో సుమోటోగా మనూభాకర్ పేరును ఖేల్ రత్న అవార్డుల జాబితాలోకి తీసుకోవాలని కేంద్రం భావిస్తోంది. ఇక పారిస్ ఒలింపిక్స్ 2024లో మహిళల వ్యక్తిగత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి పతకాలు సాధించిన మనూభాకర్ చరిత్ర సృష్టించింది. ఒలింపిక్ క్రీడలలో అత్యుత్తమ భారతీయ అథ్లెట్లలో ఒకరిగా మనూ రికార్డుల్లోకి ఎక్కింది. హర్యానాలోని ఝుజ్జర్ జిల్లాకు చెందిన 22 ఏళ్ల మనూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ఒకే ఒలింపిక్ ఈవెంట్ లో ఇలా రెండు మెడల్స్ సాధించిన ఏకైక క్రీడాకారిణిగా నిలిచింది.

# 2025లో.. టీమిండియా బిజీబిజీ

## ఆసిస్‌తో 3 నుండి తొలి మ్యాచ్

### ఇంగ్లండ్, బంగ్లాదేశ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలతో సిరీస్

**ఢిల్లీ:** నూతన సంవత్సరం 2025లో టీమిండియా బిజీ బిజీ కానుంది. మెల్‌బోర్న్ టెస్టులో ఓటమితో 2024 సంవత్సరాన్ని ముగించిన భారత్ జట్టు, సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగే ఐదో టెస్టుతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించనుంది. కొత్త ఏడాదిలో టీమిండియా ఆడే మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఈ షెడ్యూల్ ప్రకారం టీమిండియా కొత్త ఏడాదిలో టీ20 కోల్‌కతా, 25న రెండో టీ20 చెన్నై, 28న మూడో టీ20 రాజ్‌కోట్, 31న నాలుగో టీ20 పూణే, ఫిబ్రవరి 2న ఐదో టీ20 ముంబైలో ఇంగ్లడ్‌తో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 6న తొలి వన్డే నాగపూర్‌లో, 9న రెండో వన్డే కటక్‌లో, 12న మూడో వన్డే అహ్మదాబాద్‌లో నిర్వహిస్తాయి. ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ అనంతరం భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ (వన్డేలు) ఆడుతుంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 20న దుబాయ్‌లో ఇండియా-బంగ్లాదేశ్, 23న పాకిస్థాన్, మార్చి 2న న్యూజిలాండ్‌తో టీమిండియా తలపడనుంది.. గ్రూప్ దశలో ఫలితాల ఆధారంగా ఛాంపియన్స్ ట్రోఫీలో తదుపరి మ్యాచ్‌లైన సెమీస్, ఫైనల్ ఉంటాయి. కాగా




ఇంటర్నెషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే కీలక మ్యాచ్‌లతో పాటుగా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్; దక్షిణాఫ్రికాలతో కూడా సిరీస్‌లు ఆడాల్సి ఉంది. అయితే ఈ సిరీస్‌లకు సంబంధిన షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. సిడ్నీలో ఆస్ట్రేలియాతో వచ్చే ఏడాది జనవరి 3 నుండి ప్రారంభమవుతున్న కొత్త ఏడాది టెస్టు 7వ తేదీ వరకూ సాగనుంది.. అనంతరం భారత్ జనవరి 22వ తేదీ నుండి ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడుతుంది.. ఐదు టీ20లు, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ఇంగ్లండ్ భారత్‌లో పర్యటించనుంది. జనవరి 22న తొలి మార్చి 14 నుండి మే 25 వరకూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 జరుగుతుంది. తదుపరి ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం భారత్ ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది. ఈ సిరీస్ జూన్ 20న మొదలవుతుంది. ఈ షెడ్యూల్ జూన్ 20 నుండి 24 వరకూ తొలి టెస్టు లీడ్స్‌లో, జూలై 2 నుండి 6 వరకూ రెండో టెస్టు బర్మింగ్హామ్‌లో,10 నుండి 14 వరకూ మూడో టెస్టు లండన్‌లోని లార్ట్స్, 23 నుండి 27 వరకూ నాలుగో టెస్టు మాంచెస్టర్‌లో, 31 నుండి అగస్టు 4 వరకూ ఐదో టెస్టు లండన్, కెన్నింగ్‌స్టన్ ఓవల్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి.



# లోపాలే టీమిండియా వైఫల్యం

## గైడింగ్ లేమి, చెత్త ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో ఫెయిల్యూర్

**ఢిల్లీ:** సరైన గైడెన్స్‌లేకపోవడం, పేలవ బ్యాటింగ్‌తో పాటు చెత్తనిర్ణయాలు, రిషభ్‌పంత్ నిర్లక్ష్యం షాట్ టీమిండియా ఓటమిని శాసించింది. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా పేలవ ప్రదర్శనతో ఈ విషయం స్పష్టమైంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతోపాటు కేఎల్ రాహుల్ వైఫల్యం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఆసీస్ 474 పరుగుల భారీ స్కోర్ చేసిన ఈ పిచ్‌పై భారత బ్యాటర్లు తీవ్రంగా తడబడ్డారు. ఆసీస్ టాప్4 బ్యాటర్లు 50 ప్లస్ రన్స్ చేస్తే.. భారత టాప్4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ మినహా ఎవరూ రాణించలేదు. జైస్వాల్, కోహ్లీ ఆచితూచి ఆడి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ అనసవరం పరుగు కోసం ప్రయత్నించి జైస్వాల్ రనౌటవ్వడం టీమిండియా కొంపముంచింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. లోయరార్డర్‌లో నితీష్ కుమార్ అద్భుత శతకంతో పాటు, వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీతో టీమిండియా ఫాలో ఆన్ గండం గట్టెక్కి మ్యాచ్ రేసులోకి వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ యశస్వి జైస్వాల్ మినహా మరే బ్యాటర్ రాణించలేదు. టాప్4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్‌కు అండగా మరో బ్యాటర్ రాణించినా ఫలితం మరోలా ఉండేది. ఇక తొలి ఇన్నింగ్స్‌లో నిరక్ష్యపు షాట్ ఆడిన రిషభ్ పంత్, రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే తప్పిదం చేశాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి ఓపికగా బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్ మ్యాచ్‌ను డ్రా దిశగా నడిపించాడు. ఈ ఇద్దరి బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్ భారత్ గట్టెక్కినట్లేనని అంతా అనుకున్నారు. 104 బంతులు ఆడిన రిషభ్ పంత్ 103 బంతులు చాలా ఓపికగా బ్యాటింగ్ చేశాడు. ఊరించేలా బంతులేసి సహనం కోల్పోలేదు. అయితే ట్రావిస్ హెడ్ బౌలింగ్‌లో అనవసరపు షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. ఈ తప్పిదం టీమిండియా ఓటమిని శాసించింది. మరో 15-20 ఓవర్ల వరకు రిషభ్ పంత్ ఓపికగా బ్యాటింగ్ చేసుంటే ఓటమి తప్పించుకునేది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో భారత పేసర్ల అద్భుత ప్రదర్శనతో ఆ జట్టు 91 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి 150 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. ఈ పరిస్థితుల్లో యశస్వి జైస్వాల్ చేతుల్లోకి వచ్చిన మూడు క్యాచ్‌లను నేలపాలు చేశాడు. ఈ అవకాశాలతో చెలరేగిన మార్నస్ లబుషేన్, ప్యాట్ కమిన్స్ భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఆసీస్ తక్కువ స్కోర్‌కే పరిమితమయ్యేది. అప్పుడు భారత్ ముందు తక్కువ లక్ష్యం ఉండి గెలవడానికి ఆస్కారం ఉండేది.ఈ మ్యాచ్‌లో రోహిత్ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా విఫలమయ్యాడు. ఫీల్డ్ సెటప్, బౌలింగ్ మార్పుల్లో తడబడ్డాడు. ముఖ్యంగా ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌ను సాధించలేకపోయాడు. దాంతో నాథన్ లయన్ బోలాండ్ ఆఖరి వికెట్‌కు 61 పరుగులు జోడించారు.

# జింబాబ్వే, అఫ్ఘాన్ తొలి టెస్టు డ్రా

## 197 ఓవర్లలో 699 పరుగుల భారీ స్కోరు

**ఢిల్లీ:** జింబాబ్వే-ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య తొలి టెస్టు డ్రా గా ముగిసింది. మ్యాచ్ చివరి రోజు ఓవర్ నైట్ స్కోరు 3 వికెట్లు నష్టానికి 515 పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆఫ్ఘన్ 197 ఓవర్లలో 699 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఇక టెస్టు క్రికెట్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. 2021లో అబుదాబిలో జింబాబ్వేతోనే జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ 4 వికెట్లుకు 545 పరుగులు చేసింది.



కాగా జింబాబ్వేతో తొలి టెస్టు ఆఖరి రోజు ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది 474 బంతుల్లో 246 పరుగులు, 21 ఫోర్లతో డబుల్ సెంచరీ పూర్తి చేసుకోగా, అఫ్సర్ జజాయ్ 169 బంతుల్లో 113 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి శతకం సాధించాడు. అంతకు ముందు మూడో రోజు రహ్మత్ షా 424 బంతుల్లో 234 పరుగులు, 23 ఫోర్లు, 3 సిక్స్‌లతో డబుల్ సెంచరీ చేశాడు. ఓవరాల్‌గా ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌లో రెండు డబుల్ సెంచరీలు, ఒక సెంచరీ నమోదు కావడం విశేషం. 113 పరుగులతో వెనుకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 34 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 142 పరుగులు చేసింది. మ్యాచ్ ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో రెండు జట్ల కెప్టెన్లు డ్రా కు అంగీకరించారు. రిజల్ట్ రాకపోయినా పరుగుల వరద పారించడం గమనార్హం. కాగా మూడు టీ20, మూడు వన్డే, రెండు టెస్టులు ఆడేందుకు ఆఫ్ఘనిస్థాన్ జింబాబ్వే పర్యటనకు వెళ్లింది. టీ20 సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న ఆఫ్ఘన్, వన్డే సిరీస్‌లోనూ 2-1తో నెగ్గింది. ఇక తొలి టెస్టు డ్రా చేసుకుంది.

# వాణిజ్యం

# ఈ యేడాది పసిడి ఇన్వెస్టర్లకు అనుకూలమే!

**ముంబై, డిసెంబరు 31:** వాస్తవానికి 2024లో పసిడిపై పెట్టు బడులు పెట్టిన వ్యక్తులు నిజంగా గోల్డెన్ డేస్ చూశారు. ఈక్విటీ మార్కెట్లకు ఏమాత్రం తగ్గకుండా గోల్డ్ రాబడులను అందించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అస్థిర ఆర్థిక పరిస్థితులతో పాటు పెరిగిన భౌగోళిక రాజకీయ పరిస్థితులతో సేఫ్ హెవెన్ గోల్డ్ రేట్లు భారీగా పెరగటంతో పెట్టుబడిదారులు మంచి రాబడులను అందుకున్న సంగతి తెలి సిందే. 2010 తర్వాత పసిడి మంచి రాబడులను అందించిన ఏడాదిగా 2024 నిలిచింది. వాస్తవానికి రిటైల్ కొనుగోలుదారులు భారీగా ఆందోళనకు గురైనప్పటికీ పసిడి ధరల పెరుగుదల ఇన్వె స్టర్లను మాత్రం సంతోషంలో ముంచిన సంగతి తెలిసిందే. తాజా ప్రకటన ప్రకారం రానున్న 2025లో గోల్డ్ రేట్లు మరింతగా పెరగనున్నాయని తెలుస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా పెద్ద బ్యాంకులు రానున్న ఏడాది గోల్డ్ రేటు ఔన్సుకు 3,000 డాలర్లకు పెరగవచ్చని అంచనా వేస్తున్నాయి. విలువైన మెటల్ పసిడి ధరలు 2024లో 27 పెరిగి ట్రాయ్ ఔన్స్ కి 2,617.20 డాలర్లకి చేరాయి. ఇది ఎస్అండ్‌పి 500 అందిం చిన 25లాభం కంటే మెరు గైన రాబడులను అందిం చింది. ఈ సంవత్స రంలో క్రూడ్ ఆయిల్ ధరలు కూడా పెరుగుతా యని అంచనాలున్నాయి. సెంట్రల్ బ్యాంక్ రేటు తగ్గింపులు, సురక్షి త మెటల్ లో పెరుగుతున్న పెట్టుబడు లు బంగారం, వెండి ధరలకు మద్దతునిచ్చాయి. అయితే యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపడుతూ అమెరికా అనుకూల విధానాలు ఇతర లోహా లపై ఒత్తిడి తెచ్చాయి. ఈ పరిస్థితులు రానున్న సంవత్సరంలో పసిడి ధరలను ప్రభావితం చేస్తాయని నిపుణులు



చెబుతున్నారు. అమెరికా బ్యాంకింగ్ దిగ్గజాలు 2025లో పసిడి ధర ఔన్సుకు గరిష్ఠంగా 3200 డాలర్లకు చేరవచ్చని అంచనా వేసిన నేపథ్యం లో చాలా మంది గోల్డ్ ఇన్వెస్టర్లు పరిస్థితులను నిశితంగా పరిశీలి స్తున్నారు. అందువల్ల పెట్టుబడిదారులు గోల్డ్ రేట్లు తగ్గిన ప్రతి డిప్‌లోనూ కొనుగోలుకు అవకాశంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. పసిడిపై పెట్టుబడి పెట్టాలనుకుంటున్న వారు గోల్డ్ రేట్లు తగ్గినప్పుడల్లా కొత్త పెట్టుబడులను కొనసా గించవచ్చని వారు సూచిస్తున్నారు.

# ఉద్యోగ నియామకాలకు బడా సంస్థల క్యూ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31:** ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి అధిక మంది యువత ఏఐ, డేటా అనలిటిక్స్ వంటి కొత్త సాంకేతికతలపై ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ఇక ఈ విభాగాల్లో నియామకాలపై కంపెనీలు సైతం దృష్టిసారించడంతో ఇండియా ఈ యేడాది కాలంలో వర్క్‌ఫోర్స్‌ను మరింత విస్తరించే అవకాశం కనిపిస్తుంది. ఈ కంపెనీల్లో చాలా వరకు నియామకాలు పుంజుకోనున్నాయి. కంపెనీలు సెక్యూరిటీ, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాలలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలు పెరుగుతాయని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదిత్య మిశ్రా తెలిపారు. డిఎస్ గ్రూప్ కొత్త ఉత్పత్తుల లాంచ్, విస్తరణ ప్రణాళికలకు మద్దతు ఇవ్వడానికి వచ్చే యేడాది తన ఉద్యోగుల సంఖ్యను పెంచుకోవాలని యోచిస్తోంది. అలాగే కోల్‌గేట్ పామోలివ్ కూడా తన శ్రామిక శక్తిని పెంచుకోనుంది. ఇక ఐటీ సేవల సంస్థ టెక్ మహీంద్రా, ఇ-కామర్స్ సంస్థ మీషో క్యాంపస్ రిక్రూట్ మెంట్‌మెంట్ ద్వారా నియామకాలు చేపట్టనుంది. గ్లోబల్ ఆర్గనైజేషన్



కూడా ఇప్పటికే ఉన్న శ్రామిక శక్తి నైపుణ్యాల పెంపుపై దృష్టిసారిస్తున్నాయి. అన్ని రంగాల నియామక విశ్లేషణ ప్రకారం, 2024తో పోలిస్తే 2025లో ఉద్యోగ నియామకాల్లో కనీసం 10 పెరుగుదలను సూచిస్తుంది. సెమీకండక్టర్, స్టార్టప్‌లు, సైబర్ భారత్‌లో తమ వ్యాపారాన్ని విస్తరించాలని చూస్తున్నట్లు కోల్గేట్‌పామోలివ్ (ఇండియా) లిమిటెడ్ ఇవిపి హెచ్ఆర్ బాలాజీ శ్రీనివాసన్ అన్నారు. వేగవంతమైన వృద్ధిని సాధించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి విభిన్నమైన యువ నిపుణులను ఆకర్షించడం ద్వారా సీషో వచ్చే ఏడాది ఇదే వేగాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ ఆశిష్ కుమార్ సింగ్ తెలిపారు. ఉపాధి అవకాశాలపై ఆయన మాట్లా డుతూ, క్యాంపస్ నియామక ప్రయత్నాలు గణనీ యంగా పెరిగాయన్నారు. గతేడాది కంటే దాదా పు మూడురెట్లు అధికంగా కొత్త నియామకాలు తీసు కోవడమనేది భవిష్యత్తు సన్నద్ధమైన టాలెంట్ పైప్‌లైన్‌ను నిర్మించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని అన్నారు.

# యూట్యూబర్ల ఆదాయంపైనా టాక్స్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** యూట్యూబ్ ఇకపై కేవలం వీడియో షేరింగ్ ప్లాట్ ఫారమ్ కాదు. బదులుగా అది గొప్ప ఆదాయ వనరుగా మారింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లో వ్యక్తులు వివిధ రకాల కంటెంట్‌ను పోస్ట్ చేస్తారు. వారు దాని ద్వారా చాలా డబ్బు సంపాదిస్తారు. చాలా మంది యూట్యూబర్‌లు చాలా డబ్బు సంపాదిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఆ ఆదాయానికి పన్ను విధించదని కాదు. ఆదాయ వనరు పెరిగినప్పటికీ, అది ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం పన్ను విధిస్తారు. ఈ నియమం ఏమిటో చూద్దాం..యూట్యూబ్ ద్వారా వచ్చే ఆదాయాలు వాణిజ్య ఆదాయ కేటగిరీ కిందకు వస్తాయి. ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా మొత్తం ఆదాయం కోటి రూపాయలకంటే తక్కువ ఉంటే, డిజిటల్ సృష్టికర్తలు ఆడిట్‌లేకుండా ఐటి రిటర్న్‌లను ఫైల్ చేయవచ్చు. ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే, రూల్ 6ఎ ప్రకారం ఆడిట్ అవసరం. యూట్యూబ్‌లో వీరి సంపాదన కోటి కంటే ఎక్కువ. వాటిని రూల్ 44ఎబి కింద ఆడిట్ చేయడం తప్పనిసరి. ఈ పనిని ఆడిటర్, చార్టర్డ్ అకౌంటెంట్‌చేయాల్సి ఉంటుంది. మొత్తం ఆదాయం నుండి అన్ని మొత్తాలను తీసివేసిన తర్వాత మిగిలి ఉన్న మొత్తాన్ని నికర పన్ను పరిధిలోకి




వచ్చే ఆదాయం అంటారు. ఒకరి పన్ను బాధ్యత రూ. 10,000 కంటే ఎక్కువ ఉంటే, అతను ముందుగా పన్ను చెల్లించాలి. ఈ అడ్వాన్స్ ట్యాక్స్ ఏడాదికి నాలుగు సార్లు వసూలు చేస్తారు. జూన్ 15 వరకు 15 శాతం, సెప్టెంబర్ 15 వరకు 45 శాతం, డిసెంబర్ 15 వరకు 75 శాతం, మార్చి 15 వరకు 100 శాతం. భారతదేశంలో యూట్యూబ్ నుండి వచ్చే ఆదాయం 18 శాతం చొప్పున జిఎస్‌టికి లోబడి ఉంటుంది. యూట్యూబర్స్ జిఎస్‌టి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

# గత యేడాది అధిక లాభాలు పంచిన ఐపిఓలు ఇవే..

**ముంబై, డిసెంబరు 31:** గత యేడాది దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపిఓల హవా కొనసాగిన విష యం విదితమే. 2024లో మెయిన్ బోర్డు నుంచి మొత్తం 91 ఐపిఓకు రాగా, సుమారు 1.59 లక్షల కోట్లు నిధుల్ని సమీకరించాయి. కాగా పబ్లిక్ ఇష్యూకి వచ్చిన కంపెనీల్లో హ్యుండాయ్ మోటార్స్ ఇండియా, స్విగ్గీ, ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ వంటి టాప్ కంపెనీలున్నాయి. కానీ చిన్న కంపెనీ ఐపిఓలే ఈ యేడాది అత్యధిక లాభాలను ఆర్జించడం విశేసం. కాగా 2024లో అత్యంత విజయవంతమైన ఐపిఓగా జ్యోతి సిఎన్సీ ఆటోమేషన్ నిలిచింది. సుమారు 72 కోట్ల నిధుల్ని సమీకరించాలనే లక్ష్యంతో జనవరిలో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ ఐపిఓకు సబ్‌స్క్రైబ్ చేసుకున్న ఇన్వెస్టర్లు దాదాపు 309 శాతం లాభపడ్డారు. ఈ జాబితాలో 224 శాతంతో కెఆర్ఎన్ హీట్ ఎక్స్ఛేంజర్, 192 శాతంతో ప్రీమియర్ ఎనర్జీస్ తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఇక అత్యధిక నష్టాలను చవిచూసిన ఐపిఓగా పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ నిలిచింది. మార్చిలో మార్కెట్లోకి వచ్చినప్పటి నుంచి ఈ కంపెనీ షేర్లు 44శాతం క్షీణించాయి. ఆ తర్వాతి స్థానాల్లో కేపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, వెస్ట్రన్ క్యారియర్స్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.




# పోస్టాఫీసులో బెస్ట్ సేవింగ్స్ స్కీమ్స్..

**ముంబై, డిసెంబరు 31:** పొదుపు అనేది ప్రజల జీవితాల్లో నిత్యావసరంగా మారింది. పొదుపు లేకుంటే భవిష్యత్తులో ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం కష్టంగా మారడంతో పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దీని కారణంగా అనేక బ్యాంకులు పొదుపు, పెట్టుబడి పథకాలను అమలు చేస్తున్నాయి. ఆ విధంగా పోస్టాఫీసుల ద్వారా కూడా ప్రభుత్వం పొదుపు పథకాలను అమలు చేస్తోంది. ఈ పరిస్థితిలో 2024లో పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పొదుపు పథకాలకు ఎంత వడ్డీ చెల్లిస్తున్నారో వివరంగా చూద్దాం. పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ ప్రణాళిక: పోస్టాఫీసులద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పోస్టాఫీసు నెలవారీ ఆదాయ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని ఇస్తుంది. ఇది బెస్ట్ అవాంతరాలు లేని పొదుపు పథకంగా పరిగణించబడుతుంది. పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కిసాన్ వికాస్ పత్ర పథకం సంవత్సరానికి 7.5 శాతం వరకు అందిస్తుంది. ఇది భారతీయులకు అత్యు త్తమ పథకంగా ఉంది. పోస్టాఫీసుల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడ పిల్లల కోసం ప్రత్యేక పథకంగా ఉంది. పది సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద ఈ పథకం పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 8.2 శాతం వడ్డీని అందిస్తుంది. భారత దేశంలోని చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను అమలు చేస్తుంటే, ప్రభుత్వం కూడా పోస్టాఫీసుల ద్వారా ఈ పథ కాన్ని అమలు చేస్తోంది. ఒకటి నుండి ఐదు సంవ త్సరాల కాల వ్యవధితో ఈ పథకం కోసం ప్రభు త్వం సంవత్సరానికి 6.90 శాతం నుండి 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది.



# రెడ్‌టేప్ ఒక్క షేరు కొంటే 3 షేర్లు ఫ్రీ!

**ముంబై, డిసెంబరు 31:** స్మాల్ క్యాప్ స్టాక్ రెడ్‌టేప్ ఇటీవల కీలక ప్రకటన చేసింది. ఇన్వెస్టర్లకు బంపరాఫర్ ఇచ్చింది. బోనస్‌షేర్లతో పాటు డివిడెండ్ కూడా ప్రకటించింది. ఈక్విటీ షేర్ హోల్డర్లకు 3:1 రేషియోలో బోనస్ షేర్లను ఇచ్చింది. ఈ లెక్కన ఇన్వెస్టర్ దగ్గర ఉన్న ప్రతి షేరుకు అదనంగా 3షేర్లు వస్తాయని చెప్పొచ్చు. అంటే ఇన్వెస్టర్ దగ్గర 100 షేర్లు ఉంటే అదనంగా 300 షేర్లు ఫ్రీగా వస్తాయన్న మాట. ఈ లెక్కన రూ.2 ముఖ విలువతో మొత్తం 41,46,05,700 ఈక్విటీషేర్లను బోనస్‌గా ఇవ్వనున్నట్లు ఈ మేరకు కంపెనీ, స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. ఈ మేరకు బోర్డు సభ్యులు ప్రతిపాదించినట్లు వెల్లడించింది. అయితే ఇంకా బోనస్ షేర్లకు సంబంధించి రికార్డు డేట్‌ను ఇంకా ప్రకటించలేదు. దీనిపై త్వరలోనే ప్రకటన వచ్చే అవకాశం ఉంది. రికార్డ్ డేట్ అంటే ఆ తేదీ లోపు కంపెనీ షేర్లను కలిగి ఉన్నట్లయితే వారు బోనస్ షేర్లు పొందేందుకు అర్హత పొందుతారని చెప్పొచ్చు. బోనస్ షేర్లతో పాటు రెడ్‌టేప్ మరో ప్రకటన చేసింది. అర్హులైన ఇన్వెస్టర్లకు రూ. 2 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీనికిమాత్రం రికార్డు తేదీని ప్రకటించింది. ఇంటీరియమ్ డివిడెండ్ పొందేందుకు జనవరి 3ను రికార్డుతేదీగా స్పష్టంచేసింది. ఆలోపు షేర్లు ఉన్న వారికి ప్రతి ఈక్విటీషేరుపై రూ.2 అందుతుంది. ఈ కంపెనీ




విషయానికి వస్తే, ఇదిషూ, క్లాతింగ్ మాన్యు ఫ్యాక్చరర్. 1996లో దీనిని స్థాపించారు. హెడ్‌క్వార్టర్స్ ఇండియాలోనే ఉంది. ట్రెండ్ లైన్ డేటా ప్రకారం, ఈ కంపెనీ బోనస్‌షేర్లను ప్రకటించడం ఇదే తొలిసారి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14